RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :171 శనివారం , అక్టోబర్ 11, 2025, పేజీలు -20 వెల :5/-

### ఆర్ఎస్ఎస్-బీజేపీలది

## ఫ్యూడల్ భావజాలం

-మల్లికార్జున ఖర్గే



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తాజాగా కుల వేధింపుల వల్ల హర్యానా దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనని తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య పాల్పడ్డారు. ఇటీవలి కాలంలో దళితులపై జరిగిన దాడుల ఘటనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ప్రధాని మోడీ హయాంలో దళితులు, ఆదివాసీలపై నేరాలు పెరిగిపోతున్నాయని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. సిజెఐపై చెప్పును విసరబోయిన ఘటన కానీ, రారుబరేలీలో దొంగ అనుకుని దళిత వ్యక్తిని కొట్టి చంపిన ఘటన కానీ, తాజాగా దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ ఆత్మహత్య కానీ పరిశీలిస్తే ఆర్ఎస్ఎస్ బీజేపీల ప్రమాదకరమైన ఫ్యూడల్ మనస్తత్వాన్ని తెలియజేస్తున్నాయి అని శుక్రవారం ఎక్స్ పోస్టులో ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కాగా, నరేంద్ర మోడీ పాలనలో 2013 నుంచి 2023 వరకు ఆదివాసీలు, దళితులపై నేరాల శాతం పెరిగింది. దళితులపై 46 శాతం, ఆదివాసీలపై 91 శాతం నేరాలు పెరిగినట్లు - మిగతా2లో

### హైదరాబాద్ అభివృద్ధికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది..

- ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎలివేటెడ్ కారిడార్..
- ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లు..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల 39 ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.11,927 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రూ.13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజ్ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా సీవరేజ్, తాగునీటి సరఫరా కోసం రూ.25,631 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎలివేటెడ్ కారిడార్.. ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు భట్టి చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి - మిగతా2లో

### కాంగ్రెస్ ప్రభుత్వ

## వైఫల్యాలపై పోరాడుతాం



-బీసీ రిజర్వేషన్ల సాధనపై సమాలోచనలు
- జాగృతిలో చేరడమంటే.. బతుకమ్మ ఆడినట్లు ఉంటుంది

**తెలంగాణపత్రికప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఎల్ బీ నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ కు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు రామ్ కోటి 350 మంది అనుచరులతో కలిసి శుక్రవారం తెలంగాణ జాగృతిలో చేరారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అన్నారు. అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతామని తేల్చిచెప్పారు. జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుంది.. అదే సమయంలో పిడికిలెత్తి పోరాటం చేయాల్సి కూడా కూడా ఉంటుందన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లిన గర్భిణులకు కేసీఆర్ కిట్ తో పాటు ఆర్థిక సాయం అందించేవారని.. కాంగ్రెస్ - మిగతా2లో

## శతాబ్ద కాలం నాటి పట్టుపితాంబర చీరను పునర్‌సృష్టించిన సిరిసిల్ల నేత కళాకారుడు హరిప్రసాద్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ తన అద్భుత ప్రతిభతో శతాబ్ద కాలం నాటి పట్టుపితాంబర చీరను పునర్ సృష్టించి చేనేత రంగంలో మరోసారి సిరిసిల్ల గౌరవాన్ని ఎత్తిపట్టాడు. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన స్వప్న గారి ఆర్డర్ మేరకు హరిప్రసాద్ ఈ చీరను సుమారు 60 రోజుల పాటు శ్రమించి నేశారు. మిగతా2లో



## దేశ చరిత్రలో ఇదే తొలిసారి..

### హైకోర్టు స్టేపై ఆర్.కృష్ణయ్య మండిపాటు..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టే జీర్ణించుకోలేకపోతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎప్పుడూ స్టే ఇవ్వలేదు అని చెప్పారు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టుకు విరుద్ధంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ ప్రజల - మిగతా2లో

## 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాల్సిందే.. హరీష్ డిమాండ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్ఆర్ఐ పాలసీకి అతి



2లో

# హెచ్-1బీ వీసాలో మార్పులు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందని భారత్‌పై ట్రంప్ కక్ష సాధింపు చర్యలకు దిగిన విషయం తెలిసిందే. భారత్ 50శాతం అదనపు సుంకాలు విధించారు. అంతేకాకుండా ఇండియాకు చెందిన అనేక ఎగుమతులపై భారీ స్థాయిలో సుంకాలు విధించారు. ఫార్మా, ఐటీ సెక్టార్, సినీరంగాలపై టారిప్ విధించారు. ఈ తర్వాత హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచి పెద్ద షాకించారు. తాజాగా మరోమారుఇలాంటి సమయంలో హెచ్-1బీ వీసాలో మరిన్ని మార్పులు చేసేందుకు ట్రంప్ కార్యవర్గం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 'రిఫార్మింగ్ ది హెచ్-1బీ నాన్‌ఇమిగ్రెంట్స్ వీసా క్లాసిఫికేషన్ ప్రోగ్రామ్' కింద ఈ కొత్త ప్రతిపాదనలు ఫెడరల్ రిజిస్టర్‌లో నమోదు అయ్యాయి.దీంతో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రతిపాదనల మేరకు.. వీసా పరిమితి మినహాయింపుల అర్హతను మరింత కఠినతరం చేయడంతో పాటు వీసా ప్రోగ్రామ్ నిబంధనలను ఉల్లంఘించిన యాజమాన్యాలపై, థర్డ్ పార్టీ నియామకాల - మిగతా2లో

# దగ్గు సిరప్ మరణాలపై పిల్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మధ్యప్రదేశ్‌లో నాణ్యతలేని కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌తో 22మంది మరణించిన సంగతి తెలిసిందే. దగ్గు సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీతో స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ తన కెరీర్‌లో ఎన్నిసార్లు పిల్‌లు దాఖలు చేశారని -మిగతా2లో



## ప్రధాని మోడీని కలిసిన కేరళ సీఎం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ప్రధాని మోడీని కేరళ సీఎం పినరయి విజయన్ కలిశారు. ఈ భేటీలో భాగంగా ఇటీవల వైయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విపత్తుపై మాట్లాడారు. కొండచరియలు విరిగిపడి వైయనాడ్‌లో అనేక ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఆ ప్రాంత పునర్ నిర్మాణం కోసం తక్షణమే గ్రాంటు విడుదల చేయాలని కోరారు. అదే విధంగా ఆ రాష్ట్రంలోని కినలూర్, కోజికోడ్ నిర్మించనున్న కు కేంద్రం వెంటనే ఆమోదం తెలిపాలని కోరారు. అలాగే కేరళ రుణ పరిమితులపై విధించిన పరిధిని ఎత్తివేయాలన్నారు. అందుకు సంబంధించిన మెమోరాండంను సమర్పి ంచినట్లు ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రకటించారు.అదే విధంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో కూడా కేరళ సీఎం-2లో

## కాంగ్రెస్ చెంపలేసుకుని క్షమాపణ చెప్పాల్సిందే



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర?ంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఈటల అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని -2లో

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. బీజేపీ అభ్యర్థి బీఆర్ఎస్సే

హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఎన్నికల నగారా మోగింది. అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీల నేతలు, అధినేతలు కసరత్తు చేస్తున్నారు. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఆ పార్టీ అధిష్టానం ఇప్పటికే ఖరారు చేసింది. ఇక బీఆర్ఎస్ పార్టీ మాత్రం దివంగత 2

# సీఎం కీలక నిర్ణయం.. రూ. 60 కోట్లు విడుదల



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన -మిగతా2లో

# ఆఫ్ఘనిస్థాన్‌కు బహుమతిగా అంబులెన్స్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆఫ్ఘనిస్థాన్‌కు ఐదు అంబులెన్స్‌లను భారత్ బహుమతిగా ఇచ్చింది. భారత్‌లో పర్యటిస్తున్న ఆ దేశ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకికి, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శుక్రవారం వీటిని అందజేశారు. సద్భావన సంజ్ఞగా ఆఫ్ఘనిస్థాన్‌కు 20 అంబులెన్స్‌ల బహుమతిలో భాగం ఆ దేశ విదేశాంగ మంత్రి సమక్షంలో ఐదింటిని అందజేసినట్లు ఆయన తెలిపారు.మరోవైపు ఆఫ్ఘనిస్థాన్‌కు మరింత సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఎస్ జైశంకర్ తెలిపారు. -మిగతా2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతాం

-మొదటి పేజీతరువాయి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అది బంద్ అయ్యిందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదని.. ఏడాదిక 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారికి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని మనం కొట్లాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీసీ నాయకులు, యూపీఎఫ్ నాయకులతో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, జీవో 9 పై హైకోర్టు స్టే, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గెజిట్ జారీ చేయడం సహా పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో బీసీ నాయకులు లేవనెత్తిన వివిధ అంశాలపైనా సమావేశంలో చర్చించారు. అందరి అభిప్రాయాల మేరకు ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని నిర్ణయానికి వచ్చారు.

## దేశ చరిత్రలో ఇదే తొలిసారి..

-మొదటి పేజీతరువాయి: సుప్రీంకోర్టుకు విరుద్ధంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ ప్రజల నోరు కొట్టడమేనని.. నోటికాడ అన్నం ముద్ద లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంటే ఇంత చిన్నచూపు, నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేసుకుంటూ వస్తుందని చెప్పారు. దీని వెనుక ఏదో కథ నడిచినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.

## హెచ్-1బీ వీసాలో మార్పులు

-మొదటి పేజీతరువాయి: నిబంధనలను ఉల్లంఘించిన యాజమాన్యాలపై, థర్డ్ పార్టీ నియామకాలపై మరింత దృష్టి పెట్టింది. ఈ మార్పులు హెచ్-1బీ వీసాతో యూఎస్ కార్మికుల వేతనాలు, పని ప్రదేశాల్లో పరిస్థితులకు రక్షణ కల్పించడం కోసం తీసుకొచ్చిందని ఆ ప్రతిపాదనల్లో తెలిపారు. ఈ కొత్త నిబంధనలు డిసెంబర్ 2025లో వెలువడే ఛాన్స్ ఉంది. ట్రంప్ తీసుకువచ్చిన లక్ష డాలర్ల ఫీజు గత నెల నుంచే అమల్లోకి వచ్చింది. దీనికోసం అధ్యక్షుడు జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఒక ఏడాది పాటు అమల్లో ఉండనుంది. ఈలోపు యూఎస్ చట్టసభ కాంగ్రెస్‌లో చట్టం చేస్తే, ఆ తర్వాత పూర్తిస్థాయిలో అమలు కానుంది. భారత్ నుంచి హెచ్-1బీ వీసాపై అమెరికాకు వెళ్లే ఒక ఉద్యోగి సగటు వార్షిక వేతనం 60 వేల నుంచి 1.40 వేల డాలర్ల మధ్యలో ఉండాల్సిందే. ఈ పరిస్థితుల్లో హెచ్-1బీ వీసా కోసం ఒక ఉద్యోగిపై లక్ష డాలర్ల ఫీజు చెల్లించడానికి కంపెనీలు ముందుకురావడం కష్టంగా మారనుంది.

## దగ్గు సిరప్ మరణాలపై పిల్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

-మొదటి పేజీతరువాయి: న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ తన కెరీర్‌లో ఎన్నిసార్లు పిల్‌లు దాఖలు చేశారని ప్రశ్నించింది.ప్రస్తుతం నిషేధించబడిన కోల్డ్రిఫ్ సిరప్ తయారీ సంస్థ ఉన్న మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పరస్పరం నిందించుకుంటూ, విమర్శలకు దిగుతున్నాయని, రాష్ట్రాల దర్యాప్తులో ఎటువంటి గణనీయమైన చర్యలు తీసుకోకుండానే సమయం వృధా అవుతోందని తివారీ అన్నారు. తివారీ కేంద్రీకృత దర్యాప్తును కోరారు.

## ప్రధాని మోడీని కలిసిన కేరళ సీఎం

-మొదటి పేజీతరువాయి: అదే విధంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా కేరళ సీఎం భేటీ అయ్యారు. తీరప్రాంత భద్రత, మహిళల భద్రత, ఫోరెన్సిక్ మౌలిక సదుపాయాలు, అత్యవసర సేవల ఆధునీకరణను పెంచాల్సిన అవసరాన్ని షా దృష్టికి తీసుకెళ్లారు. కన్నూర్, వయనాడ్‌లను ప్రభావిత జిల్లాల జాబితా నుండి తొలగించాలనే నిర్ణయాన్ని సమీక్షించాలని కూడా కోరారు. అందుకు సంబంధించిన మెమోరాండంను సమర్పించినట్లు తెలియజేశారు.

## కాంగ్రెస్ చెంపలేసుకుని క్షమాపణ చెప్పాల్సిందే

-మొదటి పేజీతరువాయి: కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

## ఆఫ్ఘనిస్థాన్‌కు బహుమతిగా అంబులెన్స్

-మొదటి పేజీతరువాయి: మరోవైపు ఆఫ్ఘనిస్థాన్‌కు మరింత సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఎస్ జైశంకర్ తెలిపారు. ఆరు కొత్త ప్రాజెక్టులను ఆ దేశంలో చేపడతామని చెప్పారు. ముఖ్యమైన దౌత్య చర్యలో భాగంగా కాబూల్‌లోని సాంకేతిక మిషన్‌ను భారత రాయబార కార్యాలయ హోదాకు శుక్రవారం అప్‌గ్రేడ్ చేసినట్లు ప్రకటించారు. ఆఫ్ఘన్ ప్రజల పొరుగు దేశంగా, శ్రేయోభిలాషిగా ఆ దేశ అభివృద్ధి, పురోగతిపై భారత్ చాలా ఆసక్తిగా ఉన్నదని వెల్లడించారు.

## భారత్ వేదికగా పాక్‌కు అఫ్గాన్ కౌంటర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: భారత్ వేదికగా అఫ్గాన్ విదేశాంగ మంత్రి ముత్తాఖీ పాకిస్థాన్‌కు గట్టి కౌంటర్ ఇచ్చారు. భారత్‌పై ఉగ్రవాద దాడులు లేదా భారత వ్యతిరేక దాడులకు తమ భూభాగాన్ని ఎప్పటికీ అనుమతించబోమని స్పష్టం చేశారు. భారత్‌ను మిత్రదేశంగా భావిస్తామని.. పరస్పర గౌరవం, వాణిజ్యం, ప్రజా సంబంధాలను కొనసాగించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అఫ్గానిస్థాన్, భారత్ రెండూ సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాయని, వీటిపై సంయుక్త పోరు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ )ను పరోక్షంగా ప్రస్తావిస్తూ భారత విదేశాంగ ఈ వ్యాఖ్యలు చేసింది.

## హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

-మొదటిపేజీ తరువాయి: సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించారని గుర్తు చేశారు. శామీర్‌పేటలో రూ.3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నామని తెలిపారు. దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలో సరఫరా జరుగుతుందని భట్టి తెలిపారు. ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లు..ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం నిర్మిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకుగాను రూ.11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే బిల్డర్లు పరిమితం కావొద్దని సూచించారు. మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయాలని పేర్కొన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీలది ఫ్యూడల్ భావజాలం: మల్లికార్జున ఖర్గే

-మొదటిపేజీ తరువాయి: 91 శాతం నేరాలు పెరిగినట్లు ఎన్‌సిఆర్‌బి (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) నివేదిక తెలియజేసింది అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాజాగా కులవివక్ష వల్ల ఐపిఎస్ అధికారి, వేధింపులతో రారుబరేలీలో హరిఓం వాల్మీకి, సిజెఐపై చెప్పుతో చేయబోయిన దాడి, గురువారం బీజేపీ అధికారంలో ఉన్న రాజస్థాన్ సవాయి మాధోపూర్ జిల్లాలో వృద్ధ దళిత మహిళ కమలాదేవి రారుగర్ తన కాళ్లకు ఉన్న వెండి చీలమండల్ని తీసుకోవడానికి ఆమెను దారుణంగా కొట్టినది గానీ ఇటీవల జరిగిన ఈ వరుస సంఘటనలన్నీ పరిశీలిస్తే కేవలం వేర్వేరు సంఘటనలు కాదు.. అవి ఆర్‌ఎస్‌ఎస్- బీజేపీ ఫ్యూడల్ మనస్తత్వం యొక్క ప్రమాదాన్ని తెలియజేస్తున్నాయి. ఈ సంఘటనలు భారత రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం అనే ప్రాథమిక సూత్రాలపై దాడిని ప్రతిబింబిస్తాయి. దళితులు, వెనుకబడిన తరగతులు, ఆదివాసీలు, అణగారిన వర్గాలను బెదిరించడం, అణచివేయడం వంటి రాజకీయాలు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయి. రాజ్యాంగం ద్వారానే భారతదేశం పరిపాలించబడుతుంది. తీవ్రవాద భావాజాలం యొక్క ఆదేశాల ద్వారా కాదు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, బలహీన వర్గాలు ఆర్‌ఎస్‌ఎస్ బిజెపిల భావజాలంతో దాడులకు గురవుతున్నారు. వారెంతో నలిగిపోతున్నారు. మీరు (బిజెపి నేతలు) మీ సొంత కళ్లజోడు పెట్టుకుని.. అసలు సమస్యల్ని చూడలేకపోతున్నారు అని ఖర్గే ఎక్స్ పోస్టులో ఆర్‌ఎస్‌ఎస్ బిజెపిలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## సీఎం కీలక నిర్ణయం.. రూ. 60 కోట్లు విడుదల

-మొదటిపేజీ తరువాయి: ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఆయన ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

## శతాబ్ద కాలం నాటి పట్టుపితాంబర చీరను పునర్‌సృష్టించిన సిరిసిల్ల నేత కళాకారుడు హరిప్రసాద్

-మొదటిపేజీ తరువాయి: మొత్తం 660 గ్రాముల బరువున్న ఈ చీరలో 362 గ్రాముల వెండి తంతువులను ఉపయోగించడం విశేషం. సాధారణంగా చీర రెండు పక్కల అంచులు రన్నింగ్ లో వస్తాయి కానీ ఈ చీరలో బార్డర్, బుటా, మీనా వర్క్ అన్నీ పూర్తిగా చేతితో వేసినవి కావడం ప్రత్యేకత. ఈరోజు చీరను ఆర్డర్ చేసిన స్వప్న గారికి అందజేయడం జరిగింది. హరిప్రసాద్ సృజనాత్మకత, చేనేతపై ఆయనకున్న అభిమానం చేనేత ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచింది.

## 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాల్సిందే.. హరీష్ డిమాండ్

-మొదటిపేజీ తరువాయి: జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులను వెంటనే స్వదేశానికి తీసుకురావాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 22 నెలలు గడిచినా కాంగ్రెస్ గల్ఫ్ పాలసీ, ఎన్‌ఆర్‌ఐ పాలసీకి అతి గతి లేదని విమర్శించారు. కనీసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు దిక్కులేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో వలసలు వాపస్ అయితే.. కాంగ్రెస్ పాలనలో వలసలు మొదలయ్యాని వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది గల్ఫ్ కార్మికులను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది వలస కార్మికుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా గల్ఫ్ బాధితులకు భరోసా ఇవ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తుండటం సిగ్గుచేటన్నారు. నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ మంత్రి అన్నారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక.. కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఉపాధి, ఉద్యోగాలు కరువై ఎడారి ప్రాంతాలకు వలస పట్టే దుస్థితి వచ్చిందంటూ మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే.. కాంగ్రెస్ పార్టీ వలస కార్మికుల కుటుంబాలను కూడా దారుణంగా వంచించిందని అన్నారు. అభయ హస్తం మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం అంటూ అనేక హామీలు ఇచ్చింది తప్ప, ఇప్పటి వరకు ఒక్కటీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఏడాదిన్నర పాలన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన అడ్వైజరీ కమిటీ ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. గల్ఫ్ కార్మికులు సంక్షోభంలో ఉంటే ఆ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గౌరవ సభ్యులు, సభ్యులు ఏం చేస్తున్నట్లని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పిన ఎన్నారైల సంక్షేమ బోర్డు, గల్ఫ్ సంక్షేమ బోర్డులకు అతీ గతి లేదన్నారు. విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తానన్న టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఇప్పటికీ దిక్కులేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపి జోర్డాన్‌లో ఉన్న గల్ఫ్ కార్మికులను వెంటనే తెలంగాణకు రప్పించేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. బీజేపీ అభ్యర్థి బీఆర్ఎస్సే

-మొదటి పేజీతరువాయి: హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఎన్నికల నగారా మోగింది. అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీల నేతలు, అధినేతలు కసరత్తు చేస్తున్నారు. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఆ పార్టీ అధిష్టానం ఇప్పటికే ఖరారు చేసింది. ఇక బీఆర్ఎస్ పార్టీ మాత్రం దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతను బరిలో నిలిపింది. బీజేపీ సైతం అభ్యర్థిని ప్రకటించేందుకు సిద్దమవుతుంది. అలాంటి వేళ.. బీజేపీలో చోటు చేసుకుంటున్న వరుస పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. బీజేపీ అభ్యర్థి బీఆర్ఎస్సే అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. కారు గుర్తుకు ఓటు కమల పార్టీ బలోపేతానికే అంటూ హింట్ సైతం ఇచ్చారు. దిక్కుతోచని స్థితిలో బీజేపీ కార్యకర్తలు, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు అంటూ ఆయన ఎద్దేవా చేశారు. చివరగా బీజేపీ ఈక్వల్ టూ బీఆర్ఎస్ అంటూ ఇంగ్లీష్ అక్షరాలతో రాసుకొచ్చారు. చివరగా జూబ్లీహిల్స్ బై ఎలెక్షన్స్ అంటూ ట్యాగ్ చేశారు. కారు, కమలం గుర్తులు ఉన్న ఫోటోలను ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. 2023 ఏడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టినా.. హైదరాబాద్ మహానగరంలోని ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ జంట నగరాల్లో తన ప్రభావాన్ని నిలుపుకొంది. ఆ క్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ వరుసగా మరోసారి గెలిచారు. అయితే ఆయన తీవ్ర అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ సతీమణి సునీత పేరును ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖారారు చేసింది. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం గత ఎన్నికల్లో బరిలో నిలిచి ఓడిన నవీన్ యాదవ్‌కు అవకాశం ఇచ్చింది. అదీకాక గతంలో ఇదే అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా గెలిచి పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. బీజేపీ మాత్రం అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు పలువురి పేర్లను పరిశీలిస్తుంది. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరును నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తాజాగా తెరపైకి తీసుకు వచ్చారు. ఆయనకు గతంలో ఏబీవీపీతో అనుబంధం ఉందంటూ ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ అర్వింద్ వ్యాఖ్యానించారు. దీనిపై బొంతు రామ్మోహన్ వెంటనే స్పందించారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని.. బీజేపీ నుంచి బరిలో దిగే ప్రసక్తే లేదంటూ కుండ బద్దలు కొట్టారు. కానీ బీజేపీ నుంచి ఎవరు బరిలో దిగనున్నారనే అంశంపై ప్రస్తుతం సందిగ్ధత నెలకొంది. బీఆర్ఎస్ పార్టీతో గతంలో అనుబంధం కొనసాగించిన వారే.. బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగనున్నారనే ఒక ప్రచారం మాత్రం స్థానికంగా కొనసాగుతోంది. దీంతో కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారని తెలుస్తుంది.

## గాజా నుంచి ఇజ్రాయిల్ బలగాలు వెనక్కి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన తొలి దశ శాంతి ఒప్పందంపై ఇజ్రాయెల్-పాలస్తీనా తీవ్రవాద గ్రూపు హమాస్ గురువారం సంతకాలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ దళాలు శుక్రవారం ప్రకటించాయి. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినట్లు తెలిపాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో గాజాలో యుద్ధం ముగిసిందంటూ వెల్లడించాయి. గాజా నుంచి ఇజ్రాయెల్ తన బలగాలను పాక్షికంగా ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది. ఇరు పక్షాలు బందీలను విడుదల చేసేందుకు సన్నాహకాలు ప్రారంభించాయి. రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్‌పై హమాస్ అనూహ్య దాడితో యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడికి దిగింది. దాదాపు 1,200 మందిని హతమార్చి, 250 మందికిపైగా బందీలుగా చేసుకుంది. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో 67,000 మందికిపైగా పాలస్తీనా పౌరులు మరణించారు. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది ఇళ్లు నేలమట్టం కాగా లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులై టెంట్లలో తలదాచుకుని జీవిస్తున్నారు. వేలాదిమంది ఆకలిదప్పులతో అలమటిస్తున్నారు. ఈ నేపథ్యంలో యుద్ధం ముగింపుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకొచ్చారు. ఈ మేరకు గాజాలో శాంతికి 20 సూత్రాల శాంతి ప్రణాళికను సూచించారు. ఇందుకు ఇజ్రాయెల్-హమాస్ అంగీకరించడంతో యుద్ధం ముగింపుకు తొలి అడుగు పడింది.

# మహిళా కిలాడీ 18 కోట్ల మోసం - డబ్బులు అడిగిన వారిపై దాడి

**-మాజీ ఎమ్మెల్యే, ఆయన పీఏ పేర్లు చెప్పి చీటింగ్**
**-పటాన్‌చెరులో సంచలనం**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఓ మహిళ 18 కోట్ల రూపాయల మోసానికి పాల్పడి, డబ్బులు అడిగిన మహిళలపై దాడి చేసిన ఘటన కలకలం రేపుతోంది. మాజీ ఎమ్మెల్యే పేరు చెప్పి మోసం చేయడమే కాకుండా, తన అనుచరులతో దాడికి పాల్పడటం స్థానికంగా చర్చనీయాంశమైంది. పటాన్‌చెరు పరిధిలోని ఏపీఆర్ గ్రాండియా విల్లాలో నివసిస్తున్న విద్య అనే మహిళ, ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన పీఏ పేర్లను ప్రస్తావిస్తూ పలువురిని నమ్మించింది. “మా వద్దకు 2 వేల కోట్ల ఫండ్ రాబోతోంది, కంటైనర్లు కొనాలి” అంటూ పెట్టుబడి పేరుతో మహిళల వద్ద నుంచి కోట్లు వసూలు చేసింది. ఇంతటితో ఆగకుండా తక్కువ



ధరల్లో బంగారం ఇప్పిస్తానని, ఇన్వెస్ట్ చేస్తే రెట్టింపు లాభం వస్తుందని చెప్పి డబ్బు, బంగారం రూపంలో సొమ్ములు దోచుకుందని ఆరోపణలు ఉన్నాయి. మొదట సికింద్రాబాద్ వారాసిగూడలో కార్యకలాపాలు సాగించిన విద్య, తరువాత పటాన్‌చెరుకు వలస వెళ్లి అక్కడే విల్లా అద్దెకు తీసుకుని కార్యకలాపాలు కొనసాగించింది. కొంతకాలం పాటు బాధితులను “రేపు ఇస్తా, ఎల్లుండి ఇస్తా” అంటూ నమ్మించుకుంటూ డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటోంది. చివరికి మహిళలు తమ డబ్బులు ఇవ్వాలని పట్టుబట్టగా, గురువారం వారిని ఏపీఆర్ గ్రాండియాలోని తన ఇంటికి పిలిపించింది. మాటామాట పెరిగి గొడవకు దారితీయడంతో విద్య తన భర్త దిద్ది రాజశేఖర్‌రెడ్డి, ఆయన తమ్ముళ్లు రంజిత్, మనిశివ, పనిమనిషి స్వప్న, నిఖిల్, అభితో కలిసి బాధితులపై రాడ్లు, కర్రలు, సుత్తెలతో దాడి చేయించినట్లు సమాచారం. ఈ దాడిలో కలమ్మ అనే మహిళ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. “డబ్బులు అడిగితే చంపేస్తాం” అంటూ బెదిరించారని మరో బాధితురాలు పగిడిపాటి వెన్నెల ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేయగా, సీఐ వినాయకరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గతంలోనూ పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రామచంద్రాపురంలో గ్యాస్ సిలిండర్ పేలి యువకుడు మృతి

**-విషాదం మిగిల్చిన ప్రమాదం**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందిన విషాదకర సంఘటన చోటు చేసుకుంది. భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ కాలనీ, ఇంటి నంబర్ 169లో గురువారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఇది రెండు అంతస్తుల భవనం. ఆ ఇంట్లో నివసిస్తున్న భాస్కర్ కుటుంబం రాత్రి గ్యాస్ సిలిండర్ లీక్ అవుతుండటాన్ని గమనించి జాగ్రత్తతో బయటకు వెళ్లారు. అయితే, భాస్కర్ కుమారుడు ఆనంద్ స్వరూప్ (22) గ్యాస్ సిలిండర్‌ను మార్చే ప్రయత్నంలో ఉన్నప్పుడు ఒక్కసారిగా పేలుడు సంభవించింది. సిలిండర్ పేలడంతో మంటలు



చెలరేగి, ఆనంద్ స్వరూప్ తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆనంద్ స్వరూప్ బీటెక్ విద్యార్థి అని కుటుంబసభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న



మియాపూర్ ఏసీపీ శ్రీనివాసరావు, రామచంద్రాపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మంటలను ఫైర్ ఇంజన్ సిబ్బంది సమయానికి చేరుకుని ఆర్పివేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బోధన్ లో విద్యార్థి సంఘాల జేఏసీ కమిటీ చైర్మన్ గా డి నాగరాజు (ఏ.ఐ.ఎస్.బి ) ఎన్నుకోబడ్డారు

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 10.

బోధన్ డివిజన్ పరిధిలోని విద్యారంగ సమస్యలపై పోరాటాల నిర్వహించాలని భావించి అన్ని విద్యార్థి సంఘాల ముఖ్య నాయకుల సమావేశము బోధన్ పట్టణంలోని వి.ఆర్.టి.యు భవన్లో ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా సభ్యులందరికీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని భావించి ఏకగ్రీవంగా కమిటీని అనుకోవడం జరిగింది జేఏసీ కమిటీచైర్మన్ గా డి నాగరాజు (ఏ.ఐ.ఎస్.బి )కన్వీనర్ గా ఆర్ గౌతమ్ కుమార్ (పి.డి.ఎస్.యు) కో కన్వీనర్ గా సంజయ్ తల్లారే (బి.డి.ఎస్.ఎఫ్ ) మౌనిక( పి.డి.ఎస్.యు ) ప్రశాంత్ యు.ఎస్.ఎఫ్.ఐ ప్రచార కార్యదర్శి మోసిన్ ఏ.ఐ. ఎఫ్.డి.ఎస్. కమిటీ సభ్యులుగా నజీర్ ఎస్.ఎఫ్.ఐ, వినోద్



పి.డి.ఎస్.యు , శ్రీకాంత్ టి.ఎస్.పి,సంతోష్ .బి.ఎస్.ఎస్.ఎఫ్,బాలరాజు.పి.డి.ఎస్.యు( ఎస్.) ,ప్రతాప్ బి.సి.వి.సర్ ఎస్, రాజు, యు.ఎస్.ఎఫ్. ఐ I, రాజేందర్ టీ.ఎన్.ఎస్.ఎఫ్, కిరణ్ ఏ.ఎస్. ఎఫ్, సతీష్ వీ.డి.ఆర్,జీవన్ జి.వి.ఎస్, మోహన్ ఎం. ఎస్. ఎఫ్. ప్రచార కార్యదర్శి మోసిన్, రాజన్న, సాయినాథ్, మంగేష్,. నాగేంద్ర జెసి కమిటీ సభ్యులుగా ఉన్నారు.బోధన్ డివిజన్ విద్యార్థి సంఘాల జేఏసీ కమిటీ విద్యార్థులకు సంబంధించిన పలు తీర్మానాలు చేయడం జరిగింది 1.బోధన్ మదమ లాంచ జూనియర్ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలి 2.సంక్షేమ హాస్టల్ భవనాల అద్దె బిల్లులు చెల్లించాలి పక్కా భవనాలు నిర్మించాలి 3. బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులకు వెంటనే పెండింగ్లో ఉన్న బకాలని విడుదల చేయాలి 4. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి5. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం , అనేక రకాల తీర్మానాలు విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి. నాగరాజు ( ఏ.ఐ.ఎస్.బి ) ఆధ్వర్యంలో ప్రవేశపెట్టారు.

# వివాహితలు ఆధార్ కార్డులో ఇంటిపేరు ఎలా మార్చుకోవాలి?

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 10.

వివాహం తర్వాత భారతదేశంలోని మహిళలు సాధారణంగా తమ ఇంటిపేరును భర్త ఇంటిపేరుతో మార్చుకుంటారు. అయితే, ఆధార్ కార్డులో పాత ఇంటిపేరు అలాగే ఉంటే అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. ఇదంతా ఇప్పుడు సులభమైన ప్రక్రియగా మారింది. ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి అవసరమైన పత్రాలను సమర్పిస్తే మీ పేరు సరిదిద్దుకోవచ్చు. దీనికి కొన్ని ఫీజులు కట్టాల్సి ఉంటుంది. ఆధార్ కార్డులో పేరును సరిగ్గా ఉంచడం ఎందుకు ముఖ్యమంటే, ప్రభుత్వ పథకాలు మరియు సేవలు సులభంగా పొందేందుకు ఇది బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి ఆలస్యం చేయకుండా మీ పేరు మార్చుకోండి. ఈ ప్రక్రియ వివరాలను క్రింది కథనంలో తెలుసుకోండి.

వివరణ

వివాహం తర్వాత ఇంటిపేరు మార్చుకునే వారికి ఈ ప్రక్రియ చాలా సులభతరం చేశారు. అయితే, ఈ ప్రక్రియను కనీసం ఒకసారి పూర్తి చేయడానికి ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లడం తప్పనిసరి. ఆన్‌లైన్‌లో ప్రస్తుతం ఈ సదుపాయం అందుబాటులో లేకపోవడం గమనించాలి.

ప్రతిపాదించిన సూచనలు:

1.ఆధార్ సేవా కేంద్ర సందర్శన: ముందుగా, మీకు నికటవున్న ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి, అక్కడ పొందే లిఎన్‌రోల్‌మెంట్ అండ్




అప్‌డేట్ ఫారమ్‌లిను తీసుకోండి.

2.ఫారమ్ పూరణ: ఫారమ్‌లోని “పేరు” విభాగంలో మీ కొత్త ఇంటిపేరును నమోదు చేయండి. (ఉదా: పెళ్లి తర్వాత భర్త ఇంటిపేరు). 3. అవసరం ఉన్న పత్రాలు సమర్పణ: పేరు మార్పు కోసం ఈ క్రింది పత్రాలన నుంచి ఏదో ఒకటిని అందజేయవచ్చు. – మ్యారేజ్ సర్టిఫికేట్:లి వివాహాన్ని అధికారికంగా ధృవీకరించే పత్రం.

– గెజిట్ నోటిఫికేషన్:లి గెజిట్‌లో మీ పేరు ప్రచురితమైతే అది కూడా చెల్లుబాటు అవుతుంది. – కోర్ట్ ఆర్డర్ లేదా అఫిడవిట్:లి కోర్ట్ ద్వారా లేదా నోటరీ అనుమతితో కూడిన అఫిడవిట్ కూడా సమర్పించవచ్చు. – గుర్తింపు పత్రాలు:లి పాస్‌పోర్ట్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఓటర్ ఐడీ వంటి గుర్తింపు పత్రాలు.

4. బయోమెట్రిక్ వెరిఫికేషన్ – ఫీజు: పత్రాల పరిశీలన పూర్తయ్యాక, బయోమెట్రిక్ వెరిఫికేషన్ చేయబడుతుంది. ఈ ప్రక్రియకు కేవలం రూ. 50 ఫీజు మాత్రమే.

5. రిక్వెస్ట్ నంబర్ (URN): మీ అప్లికేషన్ తమవైపు నుండి ఆమోదం పొందిన తర్వాత, మీకు ఒక లిఅప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్ (URN) ఇస్తారు. దీని ద్వారా ప్రక్రియ యొక్క స్థితిని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయవచ్చు. 6. తరువాతి అంశం: వివరాలు అప్డేట్ అయిన తర్వాత, మీ కొత్త ఆధార్ కార్డును UIDAI అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేయవచ్చు. ఆధార్ కార్డులో పేరును మార్చుకోవడం ఎందుకు ముఖ్యమంటే? భారతదేశంలో ఆధార్ కార్డ్ ఒక ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిపోయింది. దాదాపు 90 శాతం మంది ఈ సేవను వినియోగిస్తున్నారు. స్కూల్ లేదా కాలేజీ అడ్మిషన్ నుండీ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడం వరకూ ఆధార్ తప్పనిసరిగా అవసరం. అందువల్ల, వివాహం తర్వాత మహిళలు తమ ఇంటిపేరు మార్చుకోవడం ద్వారా అన్ని పత్రాలలో ఒకే పేరు ఉండేలా చూసుకోవచ్చు. పేరు మార్చలేకపోతే, ముఖ్యంగా ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసే సమయంలో సమస్యలు రావచ్చు.సూచన: అందుకే, వీలైనంత త్వరగా ఆధార్ కార్డులో వివరాలను సరిచేసుకోండి. ముఖ్యమైన ఆంక్షలు మరియు సూచనలు– ఆలస్యం చేయకుండా ఆధార్ వివరాలను సరిచేసుకోవడం మీకు భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చేస్తుంది.– అప్డేట్ పత్రము పూర్తయ్యాక, అన్ని పత్రాలలో ఒకే పేరున్నట్లు మీ పరిశీలన కోసం గుర్తించుకోండి.

## జాతీయ న్యాయ శివాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం



సంగారెడ్డి అక్టోబర్10(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవాని చంద్ర ఆదేశాల ప్రకారం ఈరోజు బాల సదన్ సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి పి సౌజన్య తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టాల పైన అవగాహన ఉండాలి అన్నారు. అందరూ క్రమశిక్షణంగా ఉండాలి అన్నారు పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అని సూచించారు చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయపరమైన విషయంలో ఉచిత న్యాయ సాయం అందిస్తామని ఏదైనా న్యాయ సాయం కోరినచో న్యాయ సేవధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డి సంపాదించగలరని తెలిపారు.

## పిండిప్రోలు గ్రామంలో విషాదం ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి



( తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో విషాద ఘటన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కంపాటి ఆషా కుమారి భర్త నాగేశ్వరరావు వయసు 42 బుధవారం పశువుల గడ్డి కోస్తూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంపాటి నాగేశ్వరరావు భార్య ఆశా కుమారి మధ్యాహ్నం సమయం లో తన వ్యవసాయ చేను లో బావి పక్కన పశువుల మేత గడ్డి కోస్తూ బావిలో జారిపడిందని గ్రామస్తులు గమనించి బయటికి తీసేలోపే ఆమె మృతి చెందింది ఈ ఘటనపై తిరుమలాయపాలెం పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు మృతురాలికి 14 సంవత్సరాల కుమారుడు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపినారు ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు వివిధ రాజకీయ పార్టీల నేతలు నేతలు కుటుంబ సభ్యుల ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు గ్రామం మొత్తం విషాద ఛాయలు అలుముకున్నాయి మృతురాలి భర్త కాంపాటి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల చిన్నారుల కోసం రెండు వాటర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేశారు. వీటిని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు లవణ్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్, సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూర్పు శ్రీనివాస్ మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందిన రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ఎం. సురేష్, అరుణ్ గౌడ్, బి. మురళి, రవీందర్ రెడ్డి, హరీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ: ఆన్ లైన్ పోలీస్ శిక్షణ





తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 10

వరంగల్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఎంపిక చేసిన పోలీస్ అధికారులు (ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు) కోసం ఒకరోజు ఆన్ లైన్ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. భారతీయ న్యాయ సంహిత-2023 వంటి కొత్త చట్టాలలో అదనంగా చేర్చిన సెక్షన్లపై అధికారులకు ఈ శిక్షణలో అవగాహన కల్పించారు. శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఏసీపీ రమణబాబు ఈ తరగతులను ప్రారంభించారు. సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు.

## హనుమకొండ: అంబేడ్కర్ విగ్రహానికి మాజీ సర్పంచుల వినతిపత్రం



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 10

తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 2019 -20 కాలంలో పనిచేసిన సర్పంచ్ల బిల్లు రాకపోవడంతో ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ם

## ఆర్టీసీ ఛార్జీల పెంపు వెంటనే రద్దు చేయాలి : సిపిఐ




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 :

పెంచిన ఆర్టీసీ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ "ప్రభుత్వం ఒకవైపు కొంతమంది పెట్టుబడిదారులకు కోట్ల రూపాయల సబ్సిడీలు ఇస్తూ, మరోవైపు కోట్లాది మంది పేద ప్రజలకు ఉపయోగపడే ఆర్టీసీ సేవలపై ఛార్జీలను పెంచడం అన్యాయమని" అన్నారు. ప్రజల డబ్బుతో పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. పార్టీల నిజస్వరూపాన్ని తెలుసుకునే వరకు కమ్యూనిస్టు పార్టీ ప్రజల తరపున పోరాటాలు కొనసాగిస్తుందని ఉమా మహేష్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలపై భారం మోపే నిర్ణయాలు తీసుకోవద్దని కోరుతూ, పెంచిన ఛార్జీలను వెంటనే తగ్గించి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్, సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, వెంకటేష్, ఇమామ్, చంద్రయ్య, శ్రీనివాస్ చారి, రాజు, సామెల్, యాదగిరి, నర్సింహ, చంద్రకాంత్, గురప్ప, ఆశప్ప, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు పోషక ఆహార పదార్థాలు అవగాహన

గొల్లపల్లి అక్టోబర్ 10తెలంగాణ పత్రిక




గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టార్ రాపల్లె లో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు గర్భవతులు బాలింతలు అన్ని రకాల పోషకాలు ఉన్నటువంటి ఆహారం తీసుకోవాలని , ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు పల్లీలు నువ్వులు బెల్లము చిరుధాన్యాలుతీసుకోవడం వలన రక్తహీనతను తగ్గించవచ్చని తెలియజేశారు అదేవిధంగా చక్కెర ఉప్పు నూనె వాడకాన్ని తగ్గించడం వల్ల చాలా రకాల అనారోగ్యాల బారిన పడకుండా కాపాడవచ్చు అని తల్లులకు వివరించారు ఆరు నెలలు నిండిన తర్వాత పిల్లలకు బాలామృతం ఏరకంగా పెట్టాలో డెమో చేసి చూపించారు పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి ,సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు వనిత, విజయ, ప్రణీత రాణి ఆయాలు ఆశ వర్కర్లు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## బాలుర హాస్టల్ లో ఫ్రైడే..డ్రై డే కార్యక్రమం

వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ10



చిన్నంబావి మండలం కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శక్రవారం ఉదయం ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి హాస్టల్ లోపల,బైట పరిసరాలలో ఎక్కడ నీళ్లు నిలువకుండా వర్కర్స్ చేత శుభ్రం చేయించారు.అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్,ఫినాయిల్ చల్లించారు.విద్యార్థులు నివసించే గదులు,వంటగది ఊడ్పించి ఫినాయిల్ కలిపిన నీళ్లతో కడిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - వనపర్తి కలెక్టర్ గారి సలహామేరకు ప్రతి శుక్రవారం ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడి గుర్తించుకొని క్రమం తప్పకుండ పాటిస్తూ,విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.ప్రతి రెండు నెలలకు ఒకసారి వీపనగండ్ల ప్రభుత్వ ప్రాథమిక కేంద్ర డాక్టర్,వైద్య సిబ్బందిని పిలిపించి చూయించి,అవసరమైన విద్యార్థులకు తగిన మందులు ఉచితంగా ఇప్పిస్తున్నామన్నారు.అందరి ఆశీర్వాదం వలన ఇంతవరకు విద్యార్థులందరు మేజర్ ఆరోగ్య సమస్యలు ఏమి లేకుండా ఆరోగ్యంగా ఉన్నారు.చక్కటి క్రమశిక్షణ పాటిస్తూ, పరీక్షలలో కూడా మంచి రిజల్ట్ సాధిస్తున్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకరిస్తున్న విద్యార్థులకు,వారి తల్లితండ్రులకు,గ్రామ ప్రజలకు,వర్కర్స్ కు,మరీ ముఖ్యంగా పత్రికా విలేకరులు,మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటు,వర్కర్స్ నరేష్,ఆంజనేయులు,చుట్టుపక్కల నివసించే ఆసక్తి గల ప్రజలు పాల్గొన్నారు.

## మెటా ఫండ్ క్రిప్టో కరెన్సీ కేసులో కీలక మలుపు

-పోలీసుల అదుపులో కింగ్ పిన్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 10



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సంచలనం రేపిన మెటాఫండ్ క్రిప్టో మోసం కేసు కొత్త మలుపు తిరిగింది.జగిత్యాల జిల్లాలో పోలీసులు చిన్నస్థాయి ఏజెంట్లను మాత్రమే పట్టుకోవడం,కానీ అసలు మాస్టర్ బ్రెయిన్ మాత్రం ఇంకా బయటే తిరుగుతున్నాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతుండగా గురువారం రాత్రి కీలక వ్యక్తిని అదుపులోకి తీసుకొన్నట్లు సమాచారం.గత సంవత్సరం ఏప్రిల్లో కరీంనగర్ కు చెందిన భాస్కర్ అనే వ్యక్తి ద్వారా మెటా ఫండ్ కంపెనీ జగిత్యాలకు ప్రవేశించింది.జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ ఫోటోగ్రాఫర్ ఈ కంపెనీకి స్థానిక లింక్గా మారాడు.తన పరిచయాల ద్వారా ప్రముఖులు,వైద్యులు, వ్యాపారవేత్తలు,ప్రభుత్వ ఉద్యోగులు వంటి పలువురిని ఈ స్కీమ్లోకి లాగాడు.కేవలం 90 వేల పెట్టుబడి పెడితే గోవా ట్రిప్,4.50 లక్షలు కడితే సింగపూర్ టూర్ అని ఆకర్షణీయమైన ఆఫర్లతో నమ్మబలికారు.తరువాత పెట్టిన డబ్బు మూడు రెట్లు వస్తుంది అని చెప్పి,చాలామంది అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు.అయితే చివరికి మూడు రెట్లు కాదు ఒక్క రూపాయి కూడా తిరిగి రాలేదు. కంపెనీ నష్టాల్లో ఉందని చెప్పి పెట్టుబడిదారులకు యం ఎఫ్ పి కాయిన్స్ ఇస్తామని ప్రకటించింది. ఈ కాయిన్స్ను కాయిన్స్టోర్ ఎక్స్ఛేంజ్లో అమ్ముకోవచ్చు అని చెప్పి మరొకసారి నమ్మించారు. కానీ ఆ కాయిన్స్కు విలువ లేకపోవడంతో బాధితులు మరోసారి మోసపోయామని గ్రహించారు.ప్రముఖులు బాధితులే కానీ మౌనం వహించారు.ఈ మోసం లో పెట్టుబడులు పెట్టిన వారిలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, వైద్యులు, వ్యాపారవేత్తలు ఉండటంతో,వారిలో చాలా మంది బహిరంగంగా ఫిర్యాదు చేయకుండా మౌనం వహించారు.అయితే,కొడిమ్యాల గ్రామానికి చెందిన వసంత అనే మహిళ ధైర్యంగా ఫిర్యాదు చేయడంతో పోలీసులు తిరుపతి రెడ్డి,రాజులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.కాగా జగిత్యాల కు చెందిన ఓ ఫోటో గ్రాఫర్ ను కూడా అదుపులోకి తీసుకొన్నట్లు తెలిసింది. అతని నుండి పలు కీలక డాక్యుమెంట్లు స్వాదీనం చేసుకొన్నట్లు సమాచారం.మెటా ఫండ్ మోసం కేసు విచారణ కొనసాగుతోంది.అసలు తిమింగలం ఎవరో బయటపడతాడ లేదా ఈ కేసు కూడా ఇతర క్రిప్టో మోసాల్ల మాయమవుతుంద అన్న ప్రశ్నలు ఇప్పుడు జగిత్యాల జిల్లా అంతా చర్చనీయాంశంగా మారాయి. ఉమ్మడి జిల్లాలో పోలీస్ శాఖ కు చెందిన ఓ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి కూడా ఈ వ్యాపారం లో కొన్ని లక్షలు పెట్టుబడి పెట్టడమే కాకుండా కొంతమంది డిపాజిటర్ల నుండి డిపాజిట్లు సేకరించగా డిపాజిట్ల విషయంలో నిలదీయగా స్పందించక పోవడంతో పోలీస్ అధికారులను ఆశ్రయించగా ఉన్నత స్థాయిలో ఈ వ్యవహారం పై విచారిస్తున్నట్లు తెలిసింది.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై దాడిని గద్వాల డిపో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ సంఘం తీవ్రంగా ఖండించింది

-చీఫ్ జస్టిస్ పై దాడి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం

-ఎస్సీ ఎస్టీ గద్వాల డిపో వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు సురేష్ వీర

తెలంగాణ పత్రిక గద్వాల జిల్లా అక్టోబర్ 10:



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై ఇటీవల సుప్రీంకోర్టు ప్రాంగణంలో జరిగిన దాడిని గద్వాల ఆర్టీసీ డిపో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఎస్సీ ఎస్టీ గద్వాల డిపో వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు సురేష్ వీర ఈ ఘటనను భారత రాజ్యాంగ వ్యవస్థను అవమానపరిచే అఘాయిత్యంగా అభివర్ణించారు. ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు అనేది దేశానికి అత్యున్నత న్యాయస్థానం. అటువంటి పవిత్ర ప్రాంగణంలో చీఫ్ జస్టిస్ పై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఇది కేవలం వ్యక్తి పై కాదు, న్యాయవ్యవస్థపై దాడి అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థను అవమానపరిచే ఈ ఘటన ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చగా నిలుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ పట్ల గౌరవం ప్రతి పౌరుడికి ఉండాలి. చీఫ్ జస్టిస్పై దాడి చేయడం అనేది దేశ చట్టాన్ని, రాజ్యాంగాన్ని సవాలు చేయడమే. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. సామాజిక వర్గాలనూ న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాలని, ఇటువంటి సంఘటనలను భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరింది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడడం ప్రతి భారత పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన ఘటన దేశ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసిందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వము తక్షణమే చర్యలు తీసుకోవాలి, న్యాయమూర్తుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. న్యాయ వ్యవస్థపై దాడి అంటే ప్రజల న్యాయహక్కులపై దాడి చేసినట్లే అని అన్నారు. ఈ ఘటనలో దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని సురేష్ వీర డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులు దేశవ్యాప్తంగా న్యాయ సంస్థలపై నమ్మకం ఉంచారని, అలాంటి దాడులు ఆ విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి సమాజానికి గౌరవప్రదమైన స్థానం తెచ్చారు. ఆయన పై జరిగిన ఈ దాడి మాకు తీవ్రంగా కలచివేసింది అన్ని అన్నారు.

## రసాయన శాస్త్రంలో కె.వి. గిరిజకు పీహెచ్.డి.

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక



హైదరాబాద్లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కె.వి. గిరిజ డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించారు. ఆమె "ఫోటోల్యూమినిసెన్స్ అధ్యయనాలు మరియు జీవసంబంధ కార్యకలాపాల కోసం అరుదైన భూమి డోప్డ్ నానోఫాస్ఫర్ పదార్థాల హైడ్రోథర్మల్ సంశ్లేషణ, లక్షణాలపై అధ్యయనం" అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహించిన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.వీ. నాగేంద్ర కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రకాశించే నానోమెటీరియల్స్ రంగానికి ఈ అధ్యయనం గణనీయమైన తోడ్పాటు అందించిందని, వీటి ఆప్టికల్, బయోమెడికల్, చికిత్సా పద్ధతులలో వినియోగానికి కొత్త మార్గాలను సూచించిందని తెలిపారు. డాక్టర్ గిరిజ హైడ్రోథర్మల్, సాల్వోథర్మల్ పద్ధతుల ద్వారా $Ho^3$, $Nd^3$, $Yb^3$, $Ce^3$ doped $GdPO_4$, $LaPO_4$, $GdVO_4$ వంటి పదార్థాలను సంశ్లేషించారు. వాటి స్ఫటిక నిర్మాణం, కాంతి ప్రవర్తనతో పాటు క్యాన్సర్ నిరోధక, బాక్టీరియా నిరోధక, శిలీంద్ర నిరోధక కార్యకలాపాలను పరిశీలించినట్టు తెలిపారు. ఈ అధ్యయనంలో స్టెఫిలోకాకస్, ఈ.కోలి, కాండిడా వంటి వ్యాధికారకాలకు వ్యతిరేకంగా బలమైన కాంతి ప్రతిస్పందన, నిరోధక ప్రభావాలను నమోదు చేసినట్టు పేర్కొన్నారు. బయో-ఇమేజింగ్, వైద్య వినియోగాలకు ఈ పదార్థాల సామర్థ్యం ప్రాముఖ్యతనందుకుంటోందని వివరించారు. ఆమె పరిశోధన పత్రాలు స్కోపస్-ఇండెక్స్ అంతర్జాతీయ జర్నల్స్లో ప్రచురించబడినట్లు, ఇది గీతం విశ్వవిద్యాలయం వినూత్న పరిశోధనల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. డాక్టర్ గిరిజ పీహెచ్.డి. పట్టా సాధించిన సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి.ఎస్.ఆర్. వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగంతో పాటు పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేస్తోన్న కాంగ్రెస్

**-ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచన లేకపోవడంతోనే రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారు**

**-అంశంపై పలువురు కోర్టును ఆశ్రయిస్తారని ప్రభుత్వానికి తెలియదా..?**

**-22 నెలల నుంచి బీసీ రిజర్వేషన్ కొరకు ఢిల్లీలో ఎందుకు కొట్లాడలేదు..?**

**-బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 10 :-

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన లేకపోవడంతోనే రిజర్వేషన్ల పేరిట డ్రామాలు అడుతోందని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ అన్నారు. రిజర్వేషన్ల స్టే పై ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రిజర్వేషన్ల పేరిట బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తోంది అన్నారు. 22 నెలల కిందటే బిసి రిజర్వేషన్ గురించి ప్రస్తావించిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాకుండా గల్లీలో ఎందుకు కొట్లాడుతున్నారని ప్రశ్నించారు. 22 నెలల సమయంతో



ఢిల్లీలో ఫలితం కనిపించేది కాదా..?? అని ప్రశ్నించారు. స్థానిక ప్రజలు కాంగ్రెస్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పసిగట్టిన రేవంత్,ఎన్నికలు ఆపాలనే ఇలాంటి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ లకు నిజంగా రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వనికి ఉండి ఉంటే గత 22 నెలల కాలం నుంచి ఢిల్లీలో ఎందుకు కొట్లాడలేదు..రిజర్వేషన్లపై పలువురు కోర్టుకు వెళ్తారని ప్రభుత్వం ఆ మాత్రం పసిగట్టకుండానే నిర్ణయం తీసుకుంటుందా..?? ఇంతటి కన్ఫ్యూజన్ లో ఏ ప్రభుత్వమైనా ఎన్నికలు నిర్వహిస్తుందా, ఇది కేవలం 6 గ్యారంటీల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఆడిన ఎన్నికల డ్రామా అని మండిపడ్డారు. బిసి బిల్లుకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపిన బిల్లుకు చట్టబద్దత సాధించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం మానేసి 6 గ్యారంటీలు అమలు చేస్తూ,బీసీ లకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు..కాంగ్రెస్ పని ఖతమైందనిప్రజలు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు.

# పలు గ్రామాల్లో కూరగాయ పంటలతో అధిక లాభాలు

**-బి.రాము ఉద్యాన విస్తరణ అధికారి**

పెద్దపల్లి,నియోజవర్గం అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కూరగాయలు సాగుచేస్తున్న తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బి.రాము పరిశీలించారు. ముఖ్యంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి, పత్తి,మొక్క జొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు,ఆయిల్ పామ్ తోటల సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి అన్నారు.ఈ మేరకు పంట మార్పిడి విధానం, ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు చేశారు.పంట మార్పిడితో రైతులకు ఆదాయ



మార్గాలు ఏర్పడతాయని,మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు.బోర్లకింద,బావుల కింద డ్రిప్ తో ఉద్యాన పంటలైన కూరగాయలు,పండ్లు,ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలన్నారు.ప్రతీ రైతు మల్చింగ్ తో లేదా తీగజాతి పందిళ్లతో లేదా అయిల్ పామ్, పండ్ల తోటల్లో అంతర పంటలుగా,ఇంటి ముంగిట్లో రోజు వారీ అవసరాల కోసం అన్నీ రకాల కూరగాయలను లేదా ఆకుకూరలను సాగు చేసుకోవాలన్నా రు.కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఈ.ఓ.వినయ్ కుమార్ కూరగాయలు సాగు చేసే రైతులు జంగిలి రాములు, కొయ్యడ కుమార్ ,ఆనంద్, తాడేంగుల లింగయ్య రైతులు ఉన్నారు.

## కోటి మంది మహిళలను కోటేశ్వర్లను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నా - ఆత్రం సుశీల

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 10 :-

మహిళలకు పెద్ద పీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం, ఇందిరా మహిళా శక్తి సంబురాలు చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు, మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు - ఆడే గజేందర్ సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు ఇందిరా శక్తి క్యాంటీన్ లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి చాలా కార్యక్రమాలు చేస్తున్నాం అధికారంలో ఉన్నపుడే ఏమి చేయని బిఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్షంలో ఏం చేస్తారని మాయమాటలు చెప్పడం తప్ప వారు చేసేదేమీ లేదు వారిని ప్రజలు నమ్మే పరిస్థితి కూడా లేదు - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గురువారం రోజునా నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్



కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారి సమక్షంలో బోథ్ ఆదివాసీ ముద్దుబిడ్డ ఆత్రం సుశీల కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆమెతో పాటు మరి కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటేశ్వర్లను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు ఒందని, మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇందిరా శక్తి క్యాంటీన్ లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలు చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డు లో ఓరుగల్లు ప్రతిభ



**-గురువుతో పాటు విద్యార్థుల ప్రదర్శన**

**-గిన్నీస్ వరల్డ్ రికార్డులో గురువుతో పాటు చోటు దక్కించుకున్న విద్యార్థులులి**

తెలంగాణ పత్రిక, హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 10

హనుమకొండ జిల్లా వికాస్ నగర్ కి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ తాటికొండ విశ్వనాథ్ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలకి





చెందిన పలు విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డులో పాల్గొని ప్రభంజనం సృష్టించారు. చెన్నైలోని క్యాంప్ రోడ్డులో గల ఎస్.ఐ.బి.ఈ.టి. కాలేజీ లో ఆదివారం వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ను అఫీషియల్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లండన్ నుంచి వచ్చిన విశ్వక్ ప్రతినిధి హాజరయ్యారు. ఈ గిన్నీస్ వరల్డ్ రికార్డ్ లో పాల్గొన్న వారు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల పాటు ఎటువంటి విశ్రాంతి లేకుండా గిన్నీస్ లో రికార్డు కోసం కష్టపడ్డారు. అనుకున్నట్టుగానే వారి కష్టానికి ఫలితంగా గిన్నిస్ రికార్డులో వరంగల్ కి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ విశ్వనాథ్ తో పాటు అతని విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్, లండన్ లో చోటు సంపాదించుకోవడంతో అత్యుత్తమమైన గిన్నిస్ వరల్డ్ రికార్డు బుక్ లో చోటు సంపాదించుకున్న వారిలో సీనియర్ కరాటే మాస్టర్లు తాటికొండ విశ్వనాథ్, ఎన్. భరత్, విద్యార్థులు మహమ్మద్ ఆసియా, మహమ్మద్ ఇర్ఫాన్, రాజనాల మనస్వి, దండ్రే శ్రావ్యశ్రీ. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎంపీ కడియం కావ్య కడియం శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు

## పారుపల్లి విమల కి నివాళులర్పించిన మల్లు నందిని విక్రమార్క

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ మాతృమూర్తి పారుపల్లి విమల ఇటీవలే దివంగతులయ్యారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పారుపల్లి విజయ్ నివాస గృహానికి వెళ్లి పారుపల్లి విమల చిత్రపటానికి నివాళులు అర్పించారు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొని నివాళులర్పించారు.



## ప్రయోగాలు, ప్రాజెక్టులు మరియు క్షేత్ర పరిశీలన ద్వారా మాత్రమే జ్ఞాన నిర్మాణం జరుగుతుంది

**- సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి**



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రయోగశాలలో ప్రయోగాలు చేస్తూ, చేయడం ద్వారా అభ్యసనం అనే కృత్యానికి తగిన విధంగా సైన్సును అభ్యసిస్తున్నారని సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు తమ తమ తరగతుల వారీగా ఉన్నటువంటి అన్ని రకాల ప్రయోగాలను చేస్తూ ఆయా అంశాలను నేర్చుకోవడం ద్వారా వారు, ఆయా అంశాల పట్ల నిజజీవితంలో కూడా ఆయా అంశాలను అన్వయించుకొంటారని చెప్పారు. ఉదాహరణకు నిల్వ నీటిలో దోమలు పెరిగడం ద్వారా అనేకమైన వ్యాధులు వస్తాయి- అనే అంశాన్ని ప్రత్యక్షంగా చూడడం ద్వారా నేర్చుకోవడం వల్ల, వారు నిజజీవితంలో కూడా అన్వయించుకొని తమ ఇంటి పరిసరాలలో నిల్వ నీరు ఉండకుండా చూసుకుంటారని తద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకుంటారని చెప్పారు అదేవిధంగా పంట పొలాల పరిశీలన, నాట్లు వేయడం, కలుపులు తీయడం ఈ పనుల ప్రత్యక్ష పరిశీలన ద్వారా డిగ్నిటి ఆఫ్ లేబర్ ను తెలుసుకోవడం మరియు తాము రోజు తినే అన్నం రైతులు ఎంత కష్టపడితే వస్తుందో తెలుసుకోవడం ద్వారా ఎప్పుడు ఆహారాన్ని వృధా చేయరని, మరియు అన్ని పోషకాలతో కూడిన ఆహారాన్ని స్వీకరిస్తూ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని చెప్పారు. విద్యార్థులు కూడా ప్రయోగాలు ప్రాజెక్టు పనుల వలన మేము బడికి ఆకర్షితమై క్రమం తప్పకుండా రోజు పాఠశాలకు వస్తున్నామని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వెలువరించిన తాజా తీర్పుపై స్పందించిన

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు రట్టైందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి మళ్లీ బహిర్గతమైంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీ వర్గాలను మోసం చేస్తూ నాటకాలు ఆడింది. తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, కావాలనే హైకోర్టు విచారణను వాయిదా వేయించి స్టే తెచ్చుకోవడం ద్వారా బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకుంది. ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైంది.” అని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైంది. ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుంది.

## సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు

**-ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి**

**-ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ కదారి సునీల్ డిమాండ్**

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)



సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో అత్యంత దారుణంగా కిరాతకంగా న్యాయమూర్తి పై జరిపిన దాడి రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే అని ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కదారి సునీల్ తీవ్రంగా ఖండించారు.న్యాయమూర్తులపై రోజు రోజుకు రక్షణ లేకుండా పోతుందని భారత రాజ్యాంగాన్ని న్యాయ వ్యవస్థకు భంగం కలిగించే ఇటువంటి దుశ్చర్య లను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని ఎంతటి వారైనా ఉపేక్షించకుండా తీవ్రంగా కఠిన చర్యలు తీసుకోవాలని కదారి సునీల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే న్యాయమూర్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

## కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజల్లోకి బిఆర్ఎస్

-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలి
-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి



ఆత్మకూరు అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక):
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు లేతకుల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఈరోజు ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ బాకీ కార్డుఇంటింటికి అందజేసే కార్యక్రమం నిర్వహించారు .అందులో భాగంగా పెద్దాపూర్,అక్కంపేట, గ్రామాల్లో జరిగే కార్యక్రమానికి ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ మేము మీకు ఇచ్చే కాంగ్రెస్ బాకీ కార్డులో ఉన్న ప్రతీ నయాపైసాతో సహా మీకు రావాలని, హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగాలనిపిలుపునిచ్చారు.మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో హామీ ఇచ్చి మన రాష్ట్ర పరిధిలో కాదని తెలిసి కూడా జీవో.నెంబర్ 9 ను తీసి బీసీలను మోసం చేసారని, 56 సార్లు డిల్లీ పోయిన రేవంత్ రెడ్డి 57వ సారి పోయి రాహుల్ గాంధీ తో పార్లమెంట్ లో బిల్లు పెట్టించే విదంగా ఒత్తిడిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొళ్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావు మండల యూత్ అధ్యక్షుడు బత్తిని వంశీ గౌడ్ ఆయా గ్రామాల అధ్యక్ష,కార్యదర్శిలు,మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తికి మద్దతు ధర,10000, రూపాయలు చెల్లించాలి

-సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,10)
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో పత్రికా సమావేశం సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం పత్తి రైతులకు క్వింటల్ కు మద్దతు ధర 10 వేల రూపాయలు నిర్ణయించి చెల్లించాలి. అలాగే వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి. గ్రామాలలో పత్తి వ్యాపారస్తులు తక్కువ ధరకే తీసుకొని రైతులకు తీవ్రంగా నష్టం చేస్తున్నారు. ఈ వానాకాలం సీజన్లో అత్యధిక వర్షపాతం నేపథ్యంలో పత్తి పంట ఎర్రబొమ్మడి రోగం రావడం వల్ల ఈ సీజన్లో రైతులకు దిగుబడి తీవ్రంగా నష్టపోవడం జరిగింది.. కావున కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా స్పందించి మద్దతు ధర 10000 రూపాయలు చెల్లించాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు రైతులు నరసయ్య, ఆంజనేయులు, లచ్చయ్య, బొడిగెఅంజయ్య, తదితరులు పాల్గొన్నారు..

## కేజీబీవీ అటెండర్ ఉద్యోగానికి మెరిట్ లిస్ట్ విడుదల చేయాలి

వాంకిడి,అక్టోబర్ 8 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మి నగర్కు చెందిన థాపా మని కుమారి వాంకిడి కేజీబీవీ అటెండర్ పోస్టుకు (పొరుగు సేవల) పద్ధతిలో గత ఏడాది దరఖాస్తు చేశారు.మెరిట్ ఆధారంగా తాను లిస్టులో మొదటి వరుసలో ఉన్నా, ఉద్యోగం వచ్చిన సంబంధిత అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హైదరాబాద్లో చదువుతోందని నాకు ఉద్యోగం నిరాకరించారు. అయితే ఆ సమయంలో తాను ఇంట్లోనే ఉన్నట్లు ఆమె చెబుతున్నారు. ఇటీవల తాజా గా మరోసారి అటెండర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసినా, రెండు నెలలు గడిచినా ఫలితాలు రాలేదని, వాపోతున్నారు. శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో అయోమయంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంకా ఎన్నిరోజులు ఉద్యోగం కోసం వేచి చూడాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మెరిట్ లిస్ట్ విడుదల చేయాలని ఆమె కోరుతున్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన పాఠశాల యజమాన్యాలు

సంగారెడ్డి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డిలో శుక్రవారం పాఠశాలల యజమాన్యాలు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అండ్ సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిశారు. బెస్ట్ అవైలబుల్ బకాయిలు చెల్లించండి సార్ గారు అని ఆయనకు వినతిపత్రం సమర్పించారు. గత మూడు సంవత్సరాలుగా తమకు రావలసిన ఆరు కోట్ల రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ద్వారా ఈ బకాయిలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలు మంత్రిగారికి కోరారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

-బాలసాని సన్యాసయ్య మెమోరియల్ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీ ప్రారంభోత్సవంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)






నిర్వాహకులైన మాజీ ఎమ్మెల్సీ బాలసానికి అభినందన కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి.. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన రామసహాయం ఖమ్మం: నేటి విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంపొందించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో బాలసాని సన్యాసయ్య మెమోరియల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి.. వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..పాఠశాల స్థాయి నుంచే నచ్చిన క్రీడలో సాధన చేస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఎల్లప్పుడూ లభిస్తుందని, ప్రపంచంతో పోటీపడేలా నూతన క్రీడా విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గెలుపోటములను పట్టించుకోవద్దని.. ఆత్మవిశ్వాసంతో, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఇంత చక్కటి టోర్నీని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ను ఎంపీ అభినందించారు. అసోసియేషన్ బాధ్యులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో..డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి, డాక్టర్ రవి మారుతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, టీఏసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి

- ఇందిరమ్మ ఇల్లు బిల్లు క్లియరెన్స్ కొరకు లంచం డిమాండ్

గంగాధర అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) :
గంగాధర మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు అడ్డంగా దొరికాడు. ఇందిరమ్మ ఇల్లు పథకం కింద బిల్లు చెల్లింపుకు సంబంధించి రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో, ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, మధురానగర్ గ్రామానికి చెందిన వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు బిల్లు విడుదల చేయాలంటే రూ.10,000 ఇవ్వాలంటూ కార్యదర్శి అనిల్ వత్తిడి చేశాడు. ఈ విషయాన్ని బాధితుడు ఏసీబీకి తెలియజేయడంతో, కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్



నేతృత్వంలో అధికారులు గురువారం మధురానగర్కు వచ్చి లంచం తీసుకునే సమయంలో అనిల్ను పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు కార్యదర్శి వద్ద నుంచి లంచం మొత్తం, సంబంధిత పత్రాలు, ప్రభుత్వ రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అనిల్ను అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించినట్లు డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ, దీపావళి పర్వదినం నేపథ్యంలో టపాసుల దుకాణాల అనుమతులు, ఇతర ప్రభుత్వ అనుమతుల సందర్భంలో ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అవినీతిపై జీరో టోలరెన్స్ విధానంలో భాగంగా ప్రతి పౌరుడు తమ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# మోసాల ఒడిలో కాంగ్రెస్ పార్టీ

-బీసీలకు మరో మారు మొండి చెయ్యి.....
-బీసీ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి......
-బీసీ బిజెపి మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ డిమాండ్....

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





తిరుమలాయపాలెం:. కాంగ్రెస్ పార్టీ మరోమారు తెలంగాణ ప్రజలను మోసం చేసింది అని అర్థాంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో వెనుకంజ వేసిందని తిరుమలాయపాలెం మండల బిజెపి మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్, నల్ల గట్టు శ్రీనివాస్ అన్నారు. బీసీలకు న్యాయం అర్థమైన 42 శాతం రిజర్వేషన్ను అమలు చేసే ప్రక్రియలో జీవో నెంబర్ కోర్టులో నిలబడదు అని తెలిసినప్పటికీ బీసీ సమాజం ముందు మోసం చేయడమే లక్ష్యంగా జీవా నెంబర్ 9 జారీ చేసి స్థానిక సంస్థల ఎలక్షన్లకు వెళ్ళుట ఆ పార్టీ బీసీల పట్ల ఎంత ప్రేమ ఉన్నదో తెలియజేస్తుంది. పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షిస్తుందామనుకున్న అభ్యర్థులను కూడా కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బీసీ సమాజమునకు మోసం చేయకుండా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చిత్తశుద్ధిగా సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు నిరాశను మిగిల్చింది. స్థానిక సంస్థలకు ఒక్క రూపాయ కూడా నిధులు ఇవ్వకపోవడం వలన గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. కనీసం వీధులలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లే పరిస్థితి లేదు గ్రామపంచాయతీ పరిధిలో వివిధ పనులు పాటు పనులతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు వీధిలైట్లు వేయించే పరిస్థితిలో లేదు గ్రామ పంచాయతీల పరిస్థితి. ఇప్పటికే గ్రామ కార్యదర్శులపై ఆర్థిక భారం పడటం వలన మరియు పారిశుద్ధ కార్మికుల కనీస జీతాలు కూడా చెల్లించాలని స్థితిలో ప్రభుత్వ ఉండడమే కాక కనీసం వారు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టుటకు వెనకడుగు వేస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా రిజర్వేషన్ కల్పించి త్వరగా ఎలక్షన్లు నిర్వహించవలసిందిగా కోరుచున్నాము అని బొడ్డుపల్లి ప్రసాద్, నల్లగట్టు శ్రీనివాస్ అన్నారు కామారెడ్డి తరహాలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిసి డిక్లరేషన్ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీపైనే ఉన్నదని మరొకమారు బిజెపి మండల నాయకులు బొడ్డుపల్లి ప్రసాదు, నల్ల గట్టు శ్రీనివాసు గుర్తు చేశారు.

## జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం










సంగారెడ్డి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.
సంగారెడ్డిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడంలో భాగంగా, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, సంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి, సంగారెడ్డిలోని డీ-అడిక్షన్ / రెహాబిలిటేషన్ సెంటర్ వద్ద లీగల్ ఎయిడ్ క్లినిక్ Legal Aid Clinic ను స్థాపించడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ గారు (సీనియర్ సివిల్ జడ్జి ) శ్రీమతి బి. సౌజన్య గారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇలాంటి లీగల్ ఎయిడ్ క్లినిక్స్ ద్వారా సమాజంలోని ప్రతి వ్యక్తికి న్యాయసేవలను అందించడం మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు మరియు పునరావాసం పొందుతున్న రోగులకు న్యాయసంబంధ సలహాలు, మార్గదర్శకత్వం మరియు అవసరమైతే ఉచిత న్యాయ సహాయం అందించబడుతుంది. వ్యసనగ్రస్తులు తమ హక్కులను తెలుసుకోవడం, కుటుంబ, ఆస్తి, ఉద్యోగం, గృహహింస మరియు పునరావాసానికి సంబంధించిన చట్టపరమైన సమస్యల పరిష్కారం కోసం ఈ క్లినిక్ ద్వారా సహాయం పొందవచ్చు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్లో ప్రతి శనివారం ఒక ప్యానల్ లాయర్ మరియు ఒక పారా లీగల్ వాలంటీర్ (PLV) ను డ్యూటీకి నియమించి సేవలను అందించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయి. ఆసుపత్రిలోని రోగులు మరియు వారి బంధువులు ఈ క్లినిక్ ద్వారా లభించే న్యాయసలహాలను ఉపయోగించుకోవచ్చు. ఈ కార్యక్రమము లో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య గారు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయ అధికారి నాగనిర్మల గారు, డా.శశాంక్ గారు,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ.మురళీకృష్ణ గారు RMO బాల స్వామి గారు, అడ్వకేట్ .ఖాలేద్ గారు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి లో పొలం బాట చేపట్టిన విద్యుత్ అధికారులు

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు శుక్రవారం ఉదయం పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టారు. పొలం బాటలో భాగంగా విద్యుత్ అధికారులు రెడ్డిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బావుల వద్ద డి టి ఆర్ ల పర్యవేక్షణ, ఓవర్ లోడ్లను గుర్తించుట, లో వోల్టేజ్ ట్రాన్స్ఫార్మర్లను గుర్తించుట, వంగి ఉన్న కరెంట్ ఫోల్ గుర్తించుట, లూస్ విద్యుత్తు లైను సరి చేయుట, రైతు సోదరులకు వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన విద్యుత్ సరఫరాలో అంతరాయాలను గుర్తించుట, డి టి ఆర్ ల వద్ద ఎర్త్ పైపులను సరి చేయుట, ఏబీ స్విచ్ లను సరి చేయుట, రైతులకు వర్షాకాలంలో ఎదురయ్యే విద్యుత్ సమస్యలు సమస్యలను తెలియపరస్తూ, పొలం బాట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణవంక సబ్ ఇంజనీర్ రమ్య శ్రీ, లైన్ ఇన్స్పెక్టర్ ఆనందం, లైన్మెన్లు సంపత్ రెడ్డి, ఎండి యాకుబ్ పాషా, ఎన్ రాజేష్, కాంతాల



సమ్మిరెడ్డి, రైతులు చింతల సమ్మయ్య, చింతల మల్లయ్య,కొమిరె రాజు, చింతల మహేష్, చింతల విజయ్, పైడిమల్ల సమ్మయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐ పై దాడి అమానుషం

**– యువజన సంఘం జిల్లా నాయకులు అంబాల కుమార్**

ఓదెల అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి అమానుషమని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు అంబాల.కుమార్ అన్నారు శుక్రవారం ఓదెల మండలంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ. భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే విధంగా సీజేఐ గవాయి పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితుడైన న్యాయవాది రాకేష్ కిషోర్ ను చట్ట ప్రకారం శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాల న్నారు. సనాతన హిందూ ధర్మం పేరుతో మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్పై పాదరక్ష విసరడం అత్యంత దారుణ మని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదుల పై జరిగిన దాడి అని తెలిపారు. ఈ ఘటన వెనుక మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని సంఘ్ పరివార్ ఆశ్రయంతో వీరిని పెంచిపోషిస్తోందని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయ వాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడి నాడని, ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అన్నారు. ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ పైన మాత్రమే కాదు, భారతదేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే అని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు. జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారని, ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా తాము భావిస్తున్నామన్నారు. తక్షణమే సుప్రీం కోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడి దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ ఎస్ ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు.



# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన శిబిరం

సంగారెడ్డి అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, గౌరవనీయ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి చైర్మన్ శ్రీమతి జి. భవానీ చంద్ర గారి ఆదేశాల మేరకు, గౌరవనీయ జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు సబిత విబిన్న ప్రతిభావంతుల పాఠశాల, సంగారెడ్డి లో న్యాయ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయ న్యాయమూర్తి గారు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, మానసిక ఒత్తిడి నియంత్రణ పద్ధతులు, సానుకూల దృక్పథం, మరియు చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. మానసిక ఆరోగ్యం ప్రతి మనిషి సమగ్ర అభివృద్ధికి







పునాది అని, ముఖ్యంగా విద్యార్థులలో ఒత్తిడి నిర్వహణ, ఆత్మవిశ్వాసం పెంపుదల, మరియు సహనం వంటి అంశాలు అత్యంత అవసరమని సూచించారు. అలాగే "మానసిక ఆరోగ్యం శరీర ఆరోగ్యం తో సమానంగా ముఖ్యమైనది" అని హితవు పలికారు. ఆత్మహత్య నిరోధక చట్టాలు, మానసిక సమస్యల పై ప్రభుత్వ సహాయక హెల్ప్లైన్లు, మరియు అవగాహన కేంద్రాల గురించి కూడా వివరించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మానసిక ఆరోగ్యంపై చైతన్యం పెంచడంలో మరియు సమాజంలో సానుకూల ఆలోచనల పునరుద్ధరణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ - బీజేపీ కుటిల యత్నాల వలనే బీసీల రిజర్వేషన్‌లకు ఆటంకం కలిగింది

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలోని, జగన్నాథపురంలో కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం పాల్గొని మాట్లాడుతూ, కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని బి ఆర్ ఎస్, పార్టీ చేసిన కుట్రలు కుతంత్రాల వలనే బీసీల రిజర్వేషన్, తాత్కాలికంగా నిలిపివయబడిందని, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు,అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం,కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా



పాల్గొన్న, కొత్వాల, మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి రాష్ట్ర గవర్నర్ ఆమోదానికి పంపిందని కానీ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం దానిని పెండింగ్ లో పెట్టడం వలనే స్థానిక సంస్థల ఎన్నికలకు కోర్టు స్టే విధించిందన్నారు. బీసీల రిజర్వేషన్‌ల కోసం, ముఖ్యమంత్రి, భగీరథ ప్రయత్నాలు చేశారన్నారు. కేంద్రం, గవర్నర్, ప్రతిపక్షాలు, కలసి రాకున్నా ప్రభుత్వం ఒంటరిగా పోరాడిందన్నారు. ఎవరు ఎన్ని కుటిలయత్నాలు చేసిన, బీసీలకు 42% రిజర్వేషన్, కల్పించే వరకు, కాంగ్రెస్ ప్రభుత్వం, చిత్తశుద్ధితో పనిచేస్తుందని, కొత్వాల అన్నారు, ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, వై వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య,బాదర్ల బాబూజీ, సమ్మెట అప్పారావు, బానోతు బాలాజీ నాయక్, కామాచారి, తవడోజు బ్రహ్మాచారి, నునావత్ దేవా తదితరులు పాల్గొన్నారు.

# కందిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సంగారెడ్డి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్

సంగారెడ్డి జిల్లా కంది మండలంలో బిసి రిజర్వేషన్లను అడ్డుకున్నారని ఆరోపిస్తూ కంది చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు పోచారం రాములు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీసీలను మభ్య పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. ఎలక్షన్ల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను కూడా సరిగా చేయలేని కాంగ్రెస్ గవర్నమెంట్ను గద్దె దించాలని ఆయన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలని చెప్పి అందరిని మోసం చేస్తూ, బీసీ రిజర్వేషన్లని బీసీల అందరిని మోసం చేస్తూ, అలాగే హైదరాబాదులో పేదవారి ఇండ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి మొదటి స్థానం అని, ప్రతి దాంట్లో రేవంత్ రెడ్డి చేసింది అబద్ధాలు ఆరోపణలు తప్ప ఆయన చేసిన పని ఏమీ లేదని రాములు ఆరోపించారు. ఆయనను తొందరగా దించేసి మంచి సీఎం ఎన్నుకోవడం మంచిదని లేదంటే రేవంత్ రెడ్డి తెలంగాణను అమ్ముకునే పరిస్థితి ఉందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# సైన్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక



కోదాడ : అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 17,18 తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సదరన్ సైన్స్ డ్రామా జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా, మెమెంటోతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవజాతి ప్రయోజనం కోసం శాస్త్ర, సాంకేతిక రంగాల ఆవశ్యకత, యువత పై మాదక ద్రవ్యాల ప్రభావం వంటి అంశాలపై చేసిన డ్రామా పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, గైడ్ టీచర్లు అశోక్ గౌడ్, లామ్ దేవరాజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు

మానకొండూర్, అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసం తేటతెల్లమైందని కేటీఆర్ సేన మానకొండూర్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఓర్పుల రాములు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు విధానాలతో బీసీలకు ఇచ్చిన 42 శాతం హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు.





న్యాయస్థానంలో నిలబడలేని జీఓతో ప్రజల ను మభ్యపెట్టడం దారుణమని అన్నారు. ఎన్నికల ముంగిట బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుని ఎన్నికల వాయిదా వేయాలనే కుట్ర పన్నిందని. బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు 1,11,111 రూపాయల విరాళం



వేములవాడ, అక్టోబర్,10, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని అన్నదాన ట్రస్టుకు హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన నీలగిరి శంకరరావు కుటుంబ సభ్యులు రూ.1,11,111 విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ డీ.ఈ. రఘునందన్, ఏ.ఈ.ఓ. శ్రావణ్ కుమార్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.

# హెచ్ఐవి అంటూ వ్యాధి కాదు అవగాహన సదస్సు



అక్టోబర్ 10 కొనిజర్ల తెలంగాణ పత్రిక

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం కొనిజర్ల గ్రామంలో గ్రామ లెవెల్ మీటింగ్ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్పి శివయ్య పాల్గొని మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల యువతి యువకులు జాగ్రత్తగా ఉండాలని ఈ యొక్క వ్యాధి రక్త మార్పిడి వల్ల ఏర్పడే వ్యాధి హెచ్ఐవి అంటూ వ్యాధి కాదు ఈ వ్యాధి ఉన్న వారితో కలిసి అన్నం తినడం కలిసి తాగడం కలిసి భోజనం చేయడం వలన ఎలాంటి హాని రాదు కలిసి తాగడం వల్ల ఈ వ్యాధి రాదు వీటి వలన దూరం పెట్టడం భావ్యం కాదు అలాంటి వారిని ఆదరించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఆర్జి కేర్ లింకు వర్కర్స్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

– తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



శివంపేట/తెలంగాణ పత్రిక 10

శివంపేట మండలం పోతుల బొగుడ గ్రామంలో పోసాని మైసయ్య మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5000.వేల రూపాయలు గ్రామస్తుల ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పత్రాల పెంటా గౌడ్ పత్రాల ప్రశాంత్ గౌడ్ పత్రాల శ్రీకాంత్ గౌడ్ పత్రాల స్వామి గౌడ్ పందుల వెంకటేష్ చాకలి రవి పందుల వెంకటేష్ పోసాని శ్రీకాంత్ మెట్టు బాబు మంద మైసయ్య మంద నర్సింలు దాసరం కిష్టయ్య మెట్టు బాలేషా కూచం లక్ష్మణ్ గడ్డం రవి చింతకింది పోచయ్య చాపల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తపాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి



పెద్దపల్లి, నియోజవర్గం అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ బి.నంద కోరారు.పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లలో అందించే అన్ని రకాల సేవలను బ్రాంచ్ ఆఫీసులో సైతం అందిస్తున్నట్లు తెలిపారు. స్పీడ్ పోస్ట్, పార్సెల్, సేవింగ్ బ్యాంక్,భీమాకు సంబంధించిన సేవల కోసం తమ గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు.

## వీణవంక ఎస్సై కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు..




వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల ఎస్సై ఆవుల తిరుపతి జన్మదిన సందర్భంగా, శుక్రవారం హిమ్మత్ నగర్ గ్రామం చెందిన కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లి, ఎస్సై ఆవుల తిరుపతికి పూల గుచ్చుములు అందజేస్తూ, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలు రాజకీయ పార్టీ నాయకులు, మండల ప్రజలు, మేధావులు, అధికారులు, పాత్రికేయులు, సన్నిహితులు, మిత్రులు, తోటి సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలను చరవాణి ద్వారా తెలియ జేశారు. జన్మదిన శుభాకాంక్షలు చేసిన వారిలో గెల్లు కొమురయ్య, మ్యాక రమేష్, నల్ల కొండల్ రెడ్డి, గట్టయ్య, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలు.

మణుగూరు అక్టోబర్ 10, తెలంగాణ పత్రిక.




ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు పట్టణంలో శ్రీవిద్య కాలేజీ విద్యార్థులచే భారీగా ప్రదర్శన నిర్వహించారు. అలాగే మానసిక ప్రశాంతత తోనే ఆరోగ్యం బాగుంటుందని ఈ సందర్భంగా న్యాయవాదులు నినాదాలు చేశారు. మణుగూరు ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మానసిక ప్రశాంతతతో అనుకున్న లక్ష్యాలను సేవించ్ వచ్చని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ పేర్కొన్నారు. ర్యాలీలో మణుగూరు ఎస్సై నగేష్, మండల లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, న్యాయ వాదులు విజయ రావు, చిత్రా రవికుమార్, పోషం భాస్కర్, కవిత, చిత్ర సరస్వతి, బొంతు సునీత, రమేష్, శ్రీవిద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే అభివృద్ధి సాధిస్తాం

– మున్నూరు కాపు మండల అధ్యక్షులు మాదాసు రవి.

నర్సంపేట అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం సమావేశం ఐక్యతతోనే మున్నూరు కాపులు అభివృద్ధి సాధిస్తారని నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాదాసు రవి అన్నారు. శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలోని సంఘం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెక్కొండ నడిబొడ్డులో దాతల సహకారంతో పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎంపీ నిధుల నుండి భవనం నిర్మించు కోవడం సంతోష దాయకం అన్నారు ఇందుకు సహకరించిన ప్రతి మున్నూరు కాపు సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గంతో పాటు గ్రామ అధ్యక్షులు పాల్గొని పాత సభ్యులు రూ 500 లు కొత్త సభ్యులు రూ 4000 వేలు గ్రామాలకు సంబంధించిన



చిట్టి డబ్బులను చెల్లించారు ప్రతినెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు మండల కమిటీ కార్యవర్గం తో పాటు చిట్టి సమావేశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు కోల జనార్దన్ ప్రధాన కార్యదర్శి పడాల రవికుమార్ ఉపాధ్యక్షులు యాసం కుమారస్వామి కోశాధికారి బొల్లం రాములు సహాయ కార్యదర్శి ఎడ్ల సురేందర్ సలహాదారులు సుంకరి ప్రసాద్ మద్దికుంట్ల నాగేందర్ వివిధ గ్రామాల అధ్యక్షులు మాదాసు సదానందం పడాల శ్రీనివాస్ చింతల పురుషోత్తం గాజుల ఏకాంబరం పత్తిపాక



రఘుపతి జల్లి బుచ్చయ్య మండల సంఘం సభ్యులు పసునూటి వీరస్వామి ఎడ్ల లక్ష్మీనారాయణ పడాల సురేందర్ మీ అల్లుడు సురేష్ మాదాసు వెంకటేశ్వర్లు మాదాసు రమేష్ గాజుల నరేష్ మహిళా సురేష్ మాదాసు సంతోష్ మాదాసు రాజు యాసం చిన్న కొమురయ్య అశోక్ పెద్ద కొమురయ్య గాజుల కుమార్ పడాల సుధాకర్ పడాల శ్రీనివాస్ గై సతీష్ పడాల వేణు బండారి శ్రీనివాస్ ఠాగూర్ కిషన్ వసంత అభిషేక్ బైరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మైన్ డైమండ్ షో నీ ప్రదర్శించిన చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక)

ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ చందానగర్ షోరూంలో "మైన్ డైమండ్స్"షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ చందానగర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు,పురుషుల ఆభరణాల



సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్, డైమండ్స్ చందానగర్ షోరూంలో 10 అక్టోబర్ నుండి 19 అక్టోబర్, 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది.ఈ "డైమండ్స్ షో"సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి. భరణాల తరుగు చార్జీల పై 30% వరకు తగ్గింపు పొందండి. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు



తగ్గింపు. వినియోగదారులు కొనుగోలు చేయా లనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొంద వచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది.

# మానసిక ప్రశాంతతో సంపూర్ణ ఆరోగ్యం

– కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

అనవసర ఆలోచనలకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్, చుంచు పల్లిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవన




శైలి, ఒత్తిడి, మరియు ఆందోళనల కారణంగా చాలా మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. పనివత్తిడి, నిద్రలేమి, ఆరోగ్య అలవాట్లు మార్పులు, విచారణ, మానసిక స్థితి మార్పులతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని సుజాత నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్



ఆఫీసర్ డాక్టర్ బి .రమేష్ అన్నారు. చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పురుషోత్తం రావు, పి.నిరంజన్ రావు, సాహితీ పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం

– అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు. అన్ని శాఖల




అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరిం చాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై



అవగాహన కల్పించాలని దానికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు మరియు సిబ్బంది తో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖాధికారి రమేష్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు సముచిత న్యాయం కల్పించాలి

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రావుల శ్రీనివాస్**

ముధోల్,10 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు సముచిత న్యాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించేందుకు సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రావుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించిన జీవో 9 పై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టేను విధించిందన్నా రు. దీంతో బిసి సమాజం తీవ్ర ఆందోళనకు గురైందని, స్థానిక జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల కోసం అభ్యర్థులు ఒక్కసారిగా నిరాశకు గురయ్యారు. హైకోర్టు స్టే విధించడంతో బిసి సమాజ ఆశలపైన నీళ్లు చెల్లిందన్నారు. గవర్నర్, రాష్ట్రపతి బిసి రిజర్వేషన్ పై ఆమోదం ఇవ్వకపోవడం బీసీల ఆత్మ అభిమానం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే బీసీ వర్గాలే ప్రజాస్వామ్యానికి బలమైన ఆధారమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి లు బీసీల కు జీవో 9 షెడ్యూల్ బిల్లును వెంటనే ఆమోదించి రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. బిసి రిజర్వేషన్ పై బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు, బీసీ వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఈ అంశం పై గళం విప్పాలని బిసి వర్గాలకున్యాయం చేయాలని కేంద్రానికి బలంగా డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యం చర్య దుర్మార్గమని గురుమూర్తి వేణు వాపోయారు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యం పేరెంట్స్‌కి లేఖరాయడం దుర్మార్గమైన చర్య అని చింతమల్ల గురుమూర్తి, కరాటే వేణు తీవ్రం గా ఖండించారు. అతను మాట్లాడుతూ ఈ పాఠశాల ల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద కుటుంబాల పిల్లలని గుర్తు చేశారు. ఈ పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడే పరిస్థితి తలెత్తిందని, యాజమాన్యం తీసుకున్న నిర్ణయం కారణంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేక పోతే వారి విద్యకు తీవ్ర ఆటంకం కలుగుతుందని తెలిపారు. కరాటే వేణు యాజమాన్యాన్ని మరోసారి పునరాలోచించమని విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వం తో చర్చలు జరిపి విద్యార్థులను తిరిగి స్కూల్ లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఆయన సూచించారు. “పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కలలను చిదిమే ప్రయత్నం ఎవ్వరూ చేయకూడదు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి.” చింతమల్ల గురుమూర్తి, కరాటేవేణు తెలియజేశారు



## బీజేపీ సీనియర్ నాయకుడు రాజు శెట్టి కురుమా జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకున్నాడు

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 10,(తెలంగాణ పత్రిక)

బీజేపీ సీనియర్ నాయకుడు రాజు శెట్టి కురుమా, తన జన్మదినాన్ని సామాజిక సేవతో విశిష్టంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సురభి కాలనీ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, విద్యా ప్రాధాన్యతను వివరించారు. తరువాత ఆయన జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందితో భోజనం చేసి, సమాజ శుభ్రత కోసం వారు చేస్తున్న కష్టసాధ్యమైన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక పరిసరాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని రాజు శెట్టి కురుమా, పేర్కొన్నారు. వారి సేవలను గౌరవిస్తూ వారికి పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు రమేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు భిమాని కిశోర్, ఉపాధ్యక్షురాలు కౌసల్య, కార్యదర్శి సిద్ధు, బాలరాజు, శ్రీకాంత్, మీన, లక్ష్మి, భరగవ్, కల్యాణ్, రాణి, మల్లేశ్, సతీశ్ మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొని రాజు శెట్టి కురుమాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





## మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేత విజయలక్ష్మి ఈఈ,మిషన్ భగీరథ

సంగారెడ్డి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పరిధిలోని మునిపల్లి, కోహీర్, ఝరాసంఘం, జహీరాబాద్, మొగుడంపల్లి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీ, పటాన్‌చెరు మండలాల ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే రక్షిత మంచి నీటిని మరమ్మత్తుల కారణంగా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈ ఈ విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100ఎంఎల్డీ నీటిశుద్ధి కర్మాగారం లో అత్యవసర మరమ్మత్తు పనులు జరుగుతున్నందున, శనివారం (11 అక్టోబర్) మధ్యాహ్నం 12 గంటల నుండి ఆదివారం (12అక్టోబర్) సాయంత్రం 8 గంటల వరకు రెండు రోజులపాటు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. అందువల్లన సంబంధిత మండలాల ప్రజలందరూ వారి అవసరాలకు సరిపడా నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలన్నారు. ఆయా మండలాల ప్రజలు మిషన్ భగీరథ సిబ్బందికి సహకరించవలసిందిగా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈ.ఈ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

# పోషణ మాసం సందర్భంగా అవగాహన

రాయికల్ అక్టోబర్ 10(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వడ్డేలింగాపూర్ గ్రామంలో 1వ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో అనుబంధాహార ప్రదర్శన పోషన్ వాటిక గర్భిణీ స్త్రీల వాటిపైన తల్లులకు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి స్థానికంగా దొరికే చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు రోజు ఆహారం లో తీసుకోవాలని, అనుబంధాహారం ప్రాముఖ్యత గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు. గర్భిణీ స్త్రీలు వారు తీసుకునే జాగ్రత్తలు ఆహారము ఆరోగ్యము బరువు రక్తహీనత రోజు ఆహారంలో తీసుకునే ఆహార పదార్థాల పైన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే ఆరపదార్థాలు రోజు ఆహారం లో తీసుకునవలసినని మరియు రాగులు, సజ్జలు ఆర్కలు అండ్ కొర్రలు, జొన్నలు ఆహారంలో తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాలకుర్తి గంగజల, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి,దేవలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.





# హైకోర్టు “స్టే” తో “స్టే”అయిన స్థానిక సంస్థల ఆశావాహులు

వాంకిడి, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):-

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడంతో రెడ్డి జాగృతి సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. ఈ అంశం పై విచారించిన హైకోర్టు, ఆరు వారాల స్టే విధించింది. రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు వారాల్లో, పిటీషనర్‌కు రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. వాంకిడి మండలంలోని జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌కు పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు. గణేష్, దుర్గాదేవి మండపాలు, బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటూ ప్రచారం సాగించారు. అభ్యర్థులు భారీగా ఖర్చులు చేస్తూ హామీలతో ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నంలో ఉన్నారు.నిన్న హైకోర్టు స్టే వల్ల వారు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో అనే అనిశ్చితి నెలకొంది. కొత్త రిజర్వేషన్లు అమలవుతాయా? లేక పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరుగుతాయా? అనే సందిగ్ధత ఉంది. ప్రచారంలో ఉన్న అభ్యర్థులు ఇక ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారు. ఈ నిర్ణయంతో గ్రామీణ రాజకీయ వేడిని తాత్కాలికంగా తగ్గించింది.




## కుడా చైర్మన్‌ని సన్మానించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



హుజురాబాద్ అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)

కాకతీయ అర్బన్ డెవల్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డిని వారి కుడా ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్, ఉప్పుల అమరేందర్ రెడ్డి, వేణు చారి తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన ఎల్కుర్తి జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు.

**- అభినందించిన ప్రధానోపాధ్యాయులు**




పరకాల నియోజకవర్గం అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

వరంగల్ ఓసిటీలో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ ఐ వరంగల్ జిల్లా స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ అండర్ 17 వాలీబాల్ పోటీలలో జడ్పీహెచ్ఎస్ ఎలుకుర్తి హవేలీ విద్యార్థులు బాలుర విభాగంలో బండారి సన్నీ గీసుగొండ జోన్‌లో ప్రథమ స్థానం సాధించాడు అలాగే బాలికల విభాగంలో ముత్యాల సాత్విక వరంగల్‌జిల్లా పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్పి రంగనాథ్, పి.డి. కిషన్, కిరణ్మయి, శ్రీనివాస్, విజయలక్ష్మి, సాంబయ్య, కిషోర్, సురేష్, ప్రవళిక, అలిసమ్మ, సూర్య, శంకర్, మాధవి లు గ్రామ పెద్దలు అందరూ శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు.

## అథ్లెటిక్స్ పోటీలలో బంగారు పతకాలు సాధించిన ఐపిఎస్ విద్యార్థులు




పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బంగారు పథకాలు సాధించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి. ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఏం.సంప్రిత్ 100, 200 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, జి.హర్షవర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని, శారీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ, సతీష్, మమత పాల్గొన్నారు.

## రైతులు దళారుల నమ్మి మోసపోవద్దు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక )

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వివిధ పార్టీ నాయకులు రైతులతో కలిసి శుక్రవారం రోజు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యం దళారులకు విక్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు కేంద్రం వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను ప్రకారం ధాన్యము కొనుగోలు చేస్తామని సెంటర్ నిర్వాహకులు చెప్పారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లింగం గౌడ్. కురుమ మల్లేశం. మరియు స్థానిక నాయకులు ఆర్పిఎం రాములు. తిగుళ్ల బిక్షపతి (గుడ్డు). ప్రభాకర్ చారి. తిగుల్ల స్వామి. వాసు. శ్రీనివాస్.రాములు. రాజు. లేఖత్. నర్సింలు భూమయ్య. శివ రైతులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశా కార్యక్రమంలో పాల్గొని చిరు కానుక అందజేసిన బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



నర్సంపేట అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణానికి చెందిన సోదరులు అంకాల నవీన్,ప్రవీణ్ ఏర్పాటు చేసిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్, జూలూరి మనీష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 2లక్షల 50వేల రూపాయల ఎల్ ఓ సీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్ అక్టోబర్ 10(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన తోగిటి లత కిడ్నీ సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా ఆమెకు నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తము 2 లక్షల 50వేల రూపాయల ఎల్ ఓ సీ చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజమౌళి, నాయకులు రమేష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ మాడల్ పాఠశాలలో 29వ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలు.




సదాశివపేట,అక్టోబర్ 10,(తెలంగాణ పత్రిక )

సదాశివపేట విజ్ఞాన్ మోడల్ పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 విభాగంలో కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పోటీలకు నిర్వాహకులుగా పిడి సతీష్ గౌడ్ నిర్వహించగా, ఈ పోటీలకు అబ్జర్వలుగా పీడీలు రాజశేఖర్ అమృత్ చందర్ ప్రశాంత్ గౌడ్ నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి సుమారు 250 మంది బాలబాలికలు కరాటే పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలకు రిఫరల్‌గా ఇంటర్నేషనల్ రిఫర్ సి చందర్ మోహార్ సంగారెడ్డి మరియు కె శంకర్ గౌడ్ మాస్టర్ సదా శివపేట, మెదక్ కు చెందిన నాగేష్ ఈ పోటీలకు జడ్జిగా మహేష్ దత్తాత్రేయ చారి దినకర్ మల్లేశం రంజిత్ సిద్దు స్వామి సమీర్ భాగ్యరాజ్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి 24 మంది పాల్గొనడం జరుగుతుంది.

## పి ఆర్ టి యు నూతన మండల శాఖ ఎన్నిక

దేవరుప్పుల, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక):



ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పి ఆర్ టి యు) దేవరుప్పుల మండల శాఖ ఎన్నిక శుక్రవారం జరిగింది. నూతన అధ్యక్షులుగా గోలి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఓడపల్లి ప్రవీణ్ కుమార్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సింగరాజు పల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. టిఆర్టియు మండల శాఖ అధ్యక్షులుగా పనిచేస్తున్న అంబటి ఆంజయ్య పదోన్నతి పై నిడి గొండ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోవాల్సి వచ్చింది. సమావేశానికి జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కేవలం పిఆర్టియు తోనే సాధ్యమన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ, పెండింగ్ డి. ఏ. లు, పి ఆర్ సిసాధన తో పాటు, ఆరోగ్య కార్డులను అందించుటకు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు హక్కులతో పాటు విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాల లను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, రాష్ట్ర బాధ్యులు లక్ష్మణ్ రావు, సోమరాజు, శ్రీనివాస్, శోభారాణి, మెతుకు రాజు, జ్యోతి, సుహాసిని, కిరణ్ కుమార్, దిలీప్ రెడ్డి, ఖాజా, చంద్రశేఖర్, పాండ్య ఆంజనేయులు,శివ కుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పదోన్నతి పై వెళ్లిన అంబటి ఆంజయ్య, ఖీమాను ఘనంగా సన్మానించారు.

## రైతుల బోనస్ సొమ్ము కాజేశారని అసత్య ప్రచారాలు చేయడం సరికాదు

- మా కుటుంబ సభ్యులపై అందరి పేరిట పంట పొలాలు ఉన్నాయి.
- బిఆర్ఎస్ నాయకుల రాజకీయ లబ్ధి కోసమే నాపై అసత్య ప్రచారాలు?
- మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్...

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 10.



కోటగిరి మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా శంకర్ పటేల్ మాట్లాడు తూ బిఆర్ఎస్ నాయకులు గురువారం నాడు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి రైతుల బోనస్ సొమ్మును కాజేశారని నాపై లేనిపోని అసత్య ప్రచారాలు చేయడం సరికాదని, ఆగ్రహం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలపై ఆయన తీవ్రంగా ఖండించారు. నా కుటుంబ సభ్యుల పంట పొలాలు ఎవరికైనా కౌలు ఇచ్చాన నేను పంటలు పండించలేన నిజా నిజాలు తెలుసుకొని బోనస్ సొమ్మును కాజేశారని పాత్రికేయుల సమావేశంలో మాట్లాడటం సరైనది కాదని ఆయన అన్నారు. ఉమ్మడి కుటుంబంలో నలుగురు పేరు మీద పోలాలు ఉండడంతో వరి పంట పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్మడంతో బోనస్ సొమ్మును తీసుకోవడం జరిగిందని తెలిపారు. తెల్ల రవికుమార్ కుటుంబంలో ఒక వ్యక్తి పేరిట 3లక్షల 63 వేల 600 రూపాయలు బోనస్ సొమ్ము ఏవిధంగా తీసుకు న్నారని వివరాలు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన నడిపించే పాఠశాలలో సరియైన సౌకర్యాలు వసతులు లేకుండా పాఠశాల నడపడంపై అగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులకు క్రీడా ప్రాంగణం, టాయిలెట్స్, బాత్రూంలు విద్యార్థులకు సరిపడా లేకుండా పాఠశాల నడపడం పై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇరిగేషన్ బౌండరీలో ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల నిర్మాణం చేపట్టడం పై మండిపడ్డారు. మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు రాంపూర్ శివారులోని 43 సర్వే నంబర్‌లో గల దళితుల అసైన్డ్ భూములను పట్టా చేసుకున్నాడని ఆరోపించారు. ఆ పట్టాలను వెంటనే రద్దుచేసి దళితులకు భూమిని అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా రాస్తారోకో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వర్ని శంకర్ ఎజాజ్ ఖాన్ కృష్ణ మాజీ ఏఎంసీ చైర్మన్ గంగాధర్ ఏఎంసి ఉపాధ్యక్షులు అనిల్ కులకర్ణి మాజీ మండల కోప్షన్ మెంబర్ ఇస్మాయిల్ ఎఎంసి మాజీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ సీనియర్ నాయకులు హావగిర్ రావు పటేల్ రఫీ రమేష్ సంతోష్ సూర్యకాంత్ గోవింద్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ రుణాలు భౌతికంగా డబ్బు పరంగా లక్ష్యాన్ని నెరవేర్చాలి. బ్యాంకు లింకేజీ మొండి బకాయిలు వసూలు

- ఎస్వీఈపి సిఐఎఫ్ డీసీబీ వసు వులపై సీసీలు వివో ఏలు ప్రత్యేక దృష్టి సారించాలి.
- డి ఆర్ డి ఏ సెర్ప్ డిపిఎంలు శేష రావు జ్ఞాను.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 10 :-





గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాలకు 225 26 సంవత్సరానికి ఉట్నూరు మండలానికి ఉన్న బ్యాంకు లింకేజ్ రుణాలు ను భౌతికంగా డబ్బు పరంగా లక్ష్య. బ్యాంకు లింకేజీలో పేరుకుపోయిన మొండి బకాయిలు. ఎస్ వి ఈ పి సి ఐ ఎఫ్ డి సి పి వస్తువుల పై సీసీలు వివో ఏలు ప్రత్యేక దృష్టి సారించి బ్యాంకు లింకేజీ రుణాలను భౌతికంగా డబ్బు పరంగా లక్ష్యాన్ని నెరవేరుస్తూ. బ్యాంకు లింకేజీ మొండి బకాయిలను తో పాటు ఎస్వీవిపీ సిఐఎఫ్ వసులపై సీసీలు వివో ఏలు ప్రత్యేకంగా దృష్టి సారించాలని డిఆర్డిఏ సెల్ఫ్ డిపిఎంలు శేష రావు జ్ఞాను సీసీలను కోరారు. గురువారం ఉట్నూరు మండల సమాఖ్య ఇంద్రవెల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సీసీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ డిపిఎం జ్ఞాను మాట్లాడుతూ ప్రతి సీసీ వివోఏకు 2025 26 ఆర్థిక సంవత్సరానికి భౌతికంగా డబ్బు పరంగా ఉన్న లక్ష్యాన్ని. బ్యాంకు లింకేజీ లో ఉండి బకాయిలు ఉన్న సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి బ్యాంకు లింకేజీ కోసం అర్హత ఉన్న ప్రతి సంఘానికి బ్యాంకు నుంచి రుణాలు అందించి. పాత బకాయిలు కట్టని సంఘాల నుంచి మొండి బకాయిలు వసూలు చేస్తూ ఎస్వీఈపి సి రుణాల కూడా ప్రతి నెల వసూలు అయ్యేవిధంగా సీసీలు వివో ఏలు ఇష్టపడి కష్టపడి పని చేస్తేనే మనం అనుకున్న లక్ష్యాన్ని నెరవేరుస్తామని అన్నారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి ఒక్క మహిళల లబ్ధిదారులను ఇండ్ల నిర్మాణం కోసం బ్యాంకు నుంచి రుణాలు అందించాలని అన్నారు. డిపిఎం శేష రావు మాట్లాడు తూ ఎస్ వి ఈ పి సిఐ డబ్బులు ప్రతి మండలానికి 40 నుంచి 60 లక్షలు ఇవ్వడం జరిగిందని. ఇచ్చిన ఎస్ వి ఈ పి సి ఐ ఎఫ్ డబ్బులు వసూలు కోసం సీసీలు వివో ఏలు క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాల గ్రామ సంఘాల సమావేశాలలో హాజరై ఏ సంఘ మీద ఎంత అప్పు ఉందో సంఘం సమావేశంలోనే బైగతం చేసి ఆ రుణాలు వసూలు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలము 5 నెలల 20 రోజులు మాత్రమే మిగిలి ఉందని. ఇంకా చాలా సంఘాలు ఫిజికల్ గా ఫైనాన్షియల్ గా బ్యాంకు లింకేజ్ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేది సోయా పత్తి సీజన్ కాబట్టి ప్రతి ఒక్క సీసీ వివో ఏ లను నాయకులను అడగాలని అన్నారు. ఎంత బాకీ ఇచ్చిన ఇంకా తమకు ఏమిచ్చినట్టు అందిస్తారని అన్నారు. ఈ సమావేశాల్లో సర్ఫ్ డిపిఎంలు ఏపీఎం బ్యాంక్ లింక్‌లో ఉంది బకాయిలు ఉన్న సంగాల నుంచి ప్రతి నెల తప్పకుండా డబ్బులు వసూలు అయ్యే విధంగా సీసీలు కృషి చేయాలని. మీ రివ్యూ సమావేశంలో ఉట్నూర్ ఏపీఎం రామారావు రాథోడ్ ఇంద్రవెల్లి ఏపిఎం మంజుల ఎస్వీఈపీ ఉట్నూరు క్లస్టర్ ఏపీఎం మాధవ్ సీసీలు సంతోష్ కాంబ్లీ సంతోష్ రాథోడ్ రాజరత్నం పద్మారావు. ఇంద్రవెల్లి మండల సీసీలు శ్రీరామ్ జ్యోతి రామ్ మోతి రామ్ కవిత భీమవ్వ విట్టల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తుంది

- గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి పునరుద్ఘాటన

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికాసమావేశంలో, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాట్లాడుతూ... గురువారం రోజున రోజున రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో, రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీ మేరకు, ఎన్ని ఆటంకాలు ఎదురయినా బీసీ లకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలనే నిబద్ధతతో, దృఢసంకల్పంతో తీసుకువచ్చిన జిఓ 9ని సవాల్ చేస్తూ.. రెడ్డి జాగృతి బుట్టంగారి మాధవ రెడ్డి పేరిట దొంగ చాటుగా బి ఆర్ ఎస్ పార్టీ హైకోర్ట్ నందు పిటిషన్ దాఖలు చేసి, కుళ్ళు, కుట్రలు, కుతంత్రాల తో రిసర్వేషన్ లు బీసీలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని, అదే జరిగితే, రాష్టంలో బి ఆర్ ఎస్ పార్టీకి పుట్టగతులు ఉండవని భావించి హైకోర్టులో స్టే వచ్చేలా అడ్డుకున్నారని, బి ఆర్ ఎస్ పార్టీ ని పూర్తిగా రాష్టంలో బొంద పెడితే తప్ప వారికి బుద్ధిరాదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని ఓడించి, కర్రుకాల్చి వాతపెట్టాలని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంఎల్ఏలు, ఎంపీలు ప్రధాన మంత్రితో చర్చించి, రాష్ట్రపతి ఆమోదం తెల్పి, 9వ షెడ్యూల్‌లో చేర్పించాల్సిందిపోయి, దొంగ నాటకాలు ఆడుతూ బీసీలకు తీవ్ర అన్యాయం చేయడంలో భాగస్వామ్యులు అయ్యారని ఆరోపిస్తూ, బీసీ ప్రజలెవరు ఆందోళనకు గురికావొద్దని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరునూరయినా, నూరు ఆరైనా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక ఎన్నికలు నిర్వహించి తీరుతారని, ఇచ్చినమాట నిల బెట్టుకుంటారని, మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రూపులుగా విడిపోకుండా, కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, మండల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంకటి ఉప్పలయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ యాకుబ్ పాషా, నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తండ యాకాంబ్రం, మండల సీనియర్ నాయకులు కోరే కుమారస్వామి, కన్నెబోయిన వెంకన్న, వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, భూపతిపేట మాజీ సర్పంచ్ ఆవుల కవిత అశోక్, చిన్నాఎల్లపురం మాజీ సర్పంచ్ ధర్మసోత్ బాలునాయక్, మాజీ వార్డు సభ్యులు, గోపగాని యాదగిరి గౌడ్,యువ నాయకులు మండల మల్లేష్, మూడు మహేష్, దారవతు రమేష్, దోమ సతీష్, గొడుగు మహేష్, బండారి యుగంధర్, భానోతు హరి, వాంకుడొంతు చందు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం10000/ రూపాయలు, అందించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి దుగ్గొండి మండలం వెంకటా పురం గ్రామానికి చెందిన గొర్కటి చంద్రిక అనారోగ్యంతో మరణించారు వారి పార్థివదేహానికి పూలమాలేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్ రెడ్డి ఓలిగే నర్సింగరావు ఇంగోలి రాజేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షులు పొగాకు వెంకటేశ్వర్లు మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ మండల యూత్ నాయకులు గొరకటి నవీన్ ఎర్రల కమలాకర్ కొలుగూరి సుమంత్ మంద అనిల్ యుగేందర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

**– డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య**

ఆత్మకూర్ అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక):

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చదువు పట్ల ఏకాగ్రత వహించాలని హనుమకొండ డిఎం హెచ్వో డాక్టర్ అప్పయ్య అన్నారు. శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ సెయింట్ థెరిసా పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఒక లక్ష్యం వైపు పయనించాలని, చదువు మీద శ్రద్ధ పెట్టడంతో పాటు మానసిక ఉల్లాసమైన ఆటలపై, పాటలపై, కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. ఈ



కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ గారు మాట్లాడుతూ సమస్యల పట్ల ఓపెన్ మైండ్ సెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిద్రలేమి,చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతరము విచారం వంటి వాటివల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. పిల్లలు ఎక్కువగా ఒంటరిగా చదవకుండా గ్రూప్ డిస్కషన్ చేసుకుంటూ చదవాలని సూచించారు, పరీక్షలు అనగానే భయపడకుండా ఒక ప్రణాళిక ప్రకారంగా పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని, అలాగే పరీక్షలలో పాస్ అవుతామా, ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యార్థులు ఎక్కువగా ఒత్తిడికి లోన్ కాకుండా ఉండాలని, అలాగే ఒక లక్ష్యంతో ముందు కెళ్లాలని సూచించారు. ఎవరికైనా భయం ఆందోళన కలిగిన ఏమీ అయినా ఆత్మహత్య ఆలోచన అనిపించిన 14416 టెలి మానస్ కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తాధర్ అహ్మద్, ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ స్పందన, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ జాయిస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జునేది, హెల్త్ సూపర్వైజర్స్ కె. సంపత్, శ్రీనివాస్, సోషల్ వర్కర్ నరేష్, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలో జరిగే సిఐటియు సంగారెడ్డి జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

**– సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్..**

సదాశివపేట, అక్టోబర్ 10,(తెలంగాణ పత్రిక )

కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, పాలకవర్గాల అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు సంఘం సంగారెడ్డి జిల్లా నాలుగవ మహాసభలు ఈ నెల 18, 19 తేదీలలో సదాశివపేట పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు సదాశివపేట సిఐటియు ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి



ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిఐటియు దేశవ్యాప్త నిర్మాణం కలిగి 28 రాష్ట్రాలలో కార్మిక హక్కుల కోసం పోరాడుతుంది అన్నారు 1970లో ఆవిర్భజనటి నుండి ఐక్యత పోరాటం విధానంతో సంఘటిత అసంఘటిత శ్రామిక జన ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నికరమైన పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు. 1991లో సరళీకృత ఆర్థిక విధానాలు ప్రారంభమైతనాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ధరల పెరుగుదల కార్మికులు ఉద్యోగుల అక్రమ తొలగింపుల నుండి నేటి పాలకులు తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు లాంటి తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత స్థాయిలో సమ్మెలు నిర్వహించింది అన్నారు. నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాడే సిఐటియు సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు ఈ నెల 18, 19 తేదీల్లో సదాశివపేట పట్టణంలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింలు కృష్ణమూర్తి జి శ్రీనివాస్ రమేష్ గౌడ్ వెంకటేశంకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

**– 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని సవాలు చేస్తూ నిరసన తెలిపిన బీసీ సంఘాలు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

గూడూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ సమాజంలో 56% ఉన్న బీసీలను అన్ని రంగాల్లో అణచివేతకు గురి చేస్తూ.. విద్యా, వైద్య, ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు, రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా, రాజకీయ అధికారం లేకుండా అగ్రవర్ణాలు కుట్రలు చేస్తున్నారని, దీని ఫలితంగానే నిన్న హైకోర్టులో బీసీ రిజర్వేషన్ లపై స్టే విధించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది బహుజన సమాజం యొక్క ఆత్మగౌరవం పై సాగుతున్న దాడి అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో,



న్యాయం జరుగుతుందని ఆదిశగా జీవో 9 ని తీసుకురావడం జరిగిందని, రాజకీయంగా బీసీలు ముందు భాగంలో ఉంటారని ప్రగల్బాలు పలుకుతూనే కాలయాపన చేస్తూ హైకోర్టులో స్టే రావడానికి కారణభూతం అయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చితేనే రక్షణగా ఉంటుందని, పాలకులు గమనించి బీసీలకు తమాషా ప్రకారం అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ డబ్ల్యూ ఎస్ జీవో అలాగే రాష్ట్ర ప్రభుత్వం 69 జీవో తీసుకురావడం వలన, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రభుత్వ నియామకాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీల విద్యార్థులకు వచ్చిన మార్కుల కంటే తక్కువగా వచ్చిన ఓసి విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం వలన, చాలామంది బిసి నిరుద్యోగులు నష్టపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తూ... వాడుకుంటున్నారని, ఇప్పటికైనా బీసీ సమాజం మేల్కొని తమ హక్కులను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నూకల సురేందర్ యాదవ్, ఆరే వీరన్న, మేరెడ్డి సురేందర్, నూకల ఉపేందర్ యాదవ్, ఎండి. రహీం పాషా, తండ శ్రీహరి గౌడ్, ఎదునూరి వెంకన్న, మేరుగు మల్లయ్య గౌడ్, బత్తుల లక్ష్మణ్, పాపని శ్రీనివాస్, నామని సదానందం, వల్లెపు నాగరాజు, బత్తుల వెంకన్న బత్తుల వెంకన్న యాదవ్, బొంత రాములు, మండల కుమార్, కాయతోజు దేవేంద్ర చారి, పోతరాజు రవి, నూకల అశోక్, బండారి వెంకన్న, ముదురు బిక్షపతి, ఎలమందల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏ డి ఈ మోహన్ బాబు

మెదక్ జిల్లా.చిన్న శంకరం పేట. అక్టోబర్ 10. (తెలంగాణ పత్రిక)

నేడు, రేపు. మెదక్ హవేళీ ఘనపూర్, చిన్నశంకరం పేట, పాపన్నపేట మండలాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం సబ్స్టేషన్లో మరమ్మతులు,ట్రీ కటింగ్, కరెంట్ తీగల మార్పులు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరా యం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్స్టేషన్లలో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్, కరెంట్ తీగల మార్పులతో పాటు ట్రీ కటింగ్ తదితర పనులు చేపట్టనున్న



దృష్ట్యా జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంతో పాటు మెదక్, హవేళీ ఘనపూర్, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో శనివారం, ఆదివారం. రెండు రోజుల పాటు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ పట్టణ, హవేళీ ఘనపూర్ మండల ఏఈ నవీన్, మెదక్, చిన్నశంకరం పేట, పాపన్నపేట మండలాల ఏఈలు రాజ్‌కుమార్, దినకర్, నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆయా మండలాల్లోని సబ్‌స్టేషన్లలో మరమ్మతుల దృష్ట్యా.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు, రైతులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈలు నవీన్, రాజ్‌కుమార్, దినకర్, నర్సింలు కోరారు.

# సోషల్ మీడియాలో ప్రచురితమైన వీడియోనే నా ఆత్మహత్యకు కారణం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 10( తెలంగాణ పత్రిక )



సీనియర్ బిజెవై యం నాయకులు రేవెల్లి రాజు కుటుంబంలో జరిగే కలహాలే నా ఆత్మహత్యకు కారణం అని వీడియో పెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు రాజకీయ వ్యక్తిగత లాభం కోసం ఒక ప్రైవేటు వీడియోను ప్రసారం చేయడం స్వేచ్ఛ కాదు ఇది నేరం నైతిక వైఫల్యం ప్రతి ఫార్వర్డ్ ప్రతి షేర్ ఒక జీవితాన్ని ఒక కుటుంబాన్ని నాశనం చేస్తుంది భారతీయ జనతా పార్టీ ఒక యువ చైతన్యవంతమైన ప్రజలను ప్రేమించే నాయకుడిని కోల్పోయింది ఇది ఉప్పల్ బిజెపి కుటుంబానికి భారీ నష్టం గోప్యంగా గౌరవించండి మానవత్వాన్ని నిలబెట్టండి పరువు నష్టం కోసం సోషల్ మీడియాను దుర్వినియోగం చేసి వారిని జవాబుదారీగా చేసి శిక్షించాలి అని సోషల్ మీడియా ద్వారా ప్రచురితమైన వీడియో నా పరువు ప్రతిష్ట కోసం బతికే నాకు జీవించే హక్కు లేదని తనంతట తాను ఫీలై ఆత్మహత్య చేసుకోవడానికి కారణం, బీబీనగర్ పెద్ద చెరువులో మృతదేహం లభ్యం బీబీనగర్ మండలంలోని పెద్ద చెరువులో శుక్రవారం తెల్లవారుజామున ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు చెరువు వద్దకు చేరుకున్నారు. మృతదేహాన్ని వెలికి తీసి, భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నాణ్యత కోల్పోయిన రాజన్న లడ్డూ

**– దీట్టం పై పట్టింపు లేదు**

**– విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం**

వేములవాడ, అక్టోబర్, 10, తెలంగాణ పత్రిక.

వేములవాడ రాజన్న ఆలయ లడ్డూను భక్తులు మహాప్రసాదంగా భావిస్తారు. ఒకప్పుడు రంగు, రుచి, వాసనలతో శుచి శుభ్రతలతో లడ్డూలు తయారయ్యేవి. రాజన్న లడ్డు పేరు వింటేనే జిహ్వాచాపల్యం కలిగేది. ప్రసాదంగా ఓ చిన్న లడ్డు ముక్కను నోట్లో వేసుకోగానే మహదానందం కలిగేది. కానీ నేడు లడ్డు తయారీ పూర్తిగా మొక్కుబడి తంతుగా మారింది. బరువు తప్ప నాణ్యత కోల్పోయింది. లడ్డూ తయారీకి వాడాల్సిన దిట్టం కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తయారీలో శుచి శుభ్రత పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం మీద లడ్డు తయారీ ఓ మొక్కుబడి తంతుగా భావిస్తుండడం వల్ల రుచిలో రారాజుల ఓ వెలుగు వెలిగిన రాజన్న గుడి లడ్డూ ఒక్క బరువు తప్ప అన్నీ కోల్పోయి వెలవెలబోతోంది. ఇప్పుడు స్వీట్ లడ్డుకూ రాజన్న గుడి లడ్డుకూ పెద్దగా తేడా లేకుండా పోయింది. పవిత్రత, నాణ్యత కాపాడాలి.విశ్వ హిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి గడప కిషోర్ రావులిలడ్డు తయారీ పూర్తిగా వ్యాపారం గా మార్చేశారు. తయారీలో శుచి, శుభ్రత పాటించడం లేదు. భక్తుల మనోభావాలు పట్టించుకోకుండా ఆలయ అధికారులు ప్రసాదాల తయారీ లు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రసాదాల నాణ్యతపై భక్తులతో కలిసి ఉద్యమిస్తాం.

# శ్రీరామ ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గంట శ్రీనివాస్ ఎన్నిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ రామ ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గంట



శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శిగా మారవెని మహేష్ కోశాధికారిగా చల్లపురం గణేష్ సలహాదారులుగా గంధ్యడపు లింగం, పెద్దవెని రాజమల్లయ్య,చిలుక స్వామి గంట రమేష్, కోటయ్య గారి సంతోష్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన గంట శ్రీనివాస్ మాట్లాడుతూ అసోసియేషన్ కోసం కృషి చేస్తానని తనకు తన సభ్యులు సహకరించాలని కోరారు అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని



యూనియన్ సభ్యులు శాలువాలతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ముస్తాబాద్ అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి-నర్సింలు చేత వడ్ల కోనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. వరి కోతలు పూర్తిస్థాయిలో మొదలు కాక ముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రైతులారా దళారుల,ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వడ్లను మిల్లర్లకు గాని,ఇతర దళారులకు అమ్ముకోవద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని,మద్దతు ధర చెల్లిస్తుందని, ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, రైతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

GENERAL NEWS

# బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడాలి

- ఐక్యమత్యమే బీసీల ఐక్యత
- బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి



అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)

బిసి సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి తమ హక్కులను సాధించుకోవాలని, 42 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు సమిష్టిగా పోరాడుదామని బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన దేవరుప్పులలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై అమలు విషయంలో హైకోర్టు నిరాశ తీర్పు కల్పించిందని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల కోసం మద్దతుగా ఉండాలన్నారు. బీసీలు రాబోయే కాలంలో తగిన బుద్ధి చెప్తారన్నారు. బీసీలకు అండగా ఉండవలసిన బిజెపి, బిఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు బీసీలంతా పార్టీలకతీతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీలను నవ్వులపాలు చేసిందని అన్నారు. సమస్య పోరాడేం దుకు బీసీ నేతలంతా ఐక్యమత్యంతో ఉండాలని ఐక్యమత్యమే బీసీల బలగం అని ఆయన అన్నారు.

## కార్మికుల ఆవేదన అర్థం చేసుకొని వేతనాలు వచ్చేలా చూడండి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న




పినపాక ఆర్ సి, అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)

ఆశ్రమ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వర్కర్లు పడుతున్న బాధను అర్థం చేసుకోవాలని, వారికి జీతాలు వచ్చేలా చూడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న కోరారు. శుక్రవారం పినపాక మండలం ఐలాపురం వద్ద ఆశ్రమ పాఠశాల తనిఖీకి వచ్చిన తాసిల్దార్ గోపాలకృష్ణ,ఎంపీ ఓ వెంకటేశ్వరరావును కలిసి ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమస్యలను విన్నవిం చారు. 11 నెలలుగా జీతాలు రాక వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

–జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



పినపాక ఆర్ సి అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)

ఈ నెల 8, 9వ తేదీలలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో ఈ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 14 బాలుర కబడ్డీ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి మూడోస్థానం కైవసం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా బాలురు అండర్ 14 కోకో విభాగంలో తృతీయ స్థానాన్ని కనీసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించండిలా ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహనా దినోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 10( తెలంగాణ పత్రిక )

ప్రపంచ మానసిక ఆరోగ్య అహగాహనా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో అవగాహనా సదస్సు, రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీ జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా "యు అండ్ మీ" సంస్థ తరపున ప్రముఖ సైకాలజిస్ట్ సోమ రాధిక విచ్చేశారు. విద్యార్థులు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సైకాలజిస్ట్ సోమ రాధిక కోరారు. వారు మాట్లాడుతూ అందరూ కుటుంబం, ఉద్యోగం, సామాజిక బాధ్యతలు, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత సాధించడంలో ఒత్తిడి ఎదుర్కొం టున్నారన్నారు. సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం,




వ్యాయామం, యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. కళాశాల విద్యా కమీషనర్ ఆదేశాల మేరకు "మానసిక ఆరోగ్యం పై సామాజిక మాధ్యమాల ప్రభావం" అనే అంశంతో జరిగిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీని సాహిత్య, సాంస్కృతిక విభాగం తరపున జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వ యం చేయగా, సభ్యులు డా.ఆర్ చంద్రసాగర్, భాగ్య



హెల్త్ క్లబ్ సమన్వయ కర్త, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, విద్యావిషయక సమన్వయ కర్త కె.గీత, డా.సిహెచ్ సత్యనారాయణ డా.ఎన్.రాజశ్రీ, డా.జి. తిరుపతయ్య,డా.ఎస్ యమునారాణి, డా.వి.శ్రీనివాస రావు, డా.పి.వేంకటేశ్వర్లు నిర్వహించారు. సదస్సులో పాల్గొని ప్రసంగించారు.

# మరోసారి గొప్ప మనసు చాటుకున్న మహా రాజ్

- మృతిడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎస్ఐ రాజ్ కుమార్.

పినపాక ఆర్ సి అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లోని తాటి గూడెం గ్రామానికి చెందిన కొమరం నాగేశ్వరరావు అనారోగ్యంతో ఇటీవల మరణించారు, మృతుని కుటుంబ సభ్యులకు ముగ్గురు చిన్న ఆడ పిల్లలు ఉన్న నేపథ్యంలో ఈ విషయం తెలుసు కున్న ఇంతకుముందు ఏడూళ్ళ బయ్యారం మండలంలో సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసినటువంటి ఎస్ఐ రాజ్ కుమార్, వారి కుటుంబానికి 5000/. నగదు ఆర్థిక సహాయం చేశారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ




మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాజ కుమార్ మంచి మనసుతో అప్పుడప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదవాళ్ళకి, కష్టాలతో సతమతమ వుతున్న వారికి యువతకి వాలీబాల్ క్రికెట్ క్విట్స్ ఇచ్చి యువతను సన్మార్గంలో నడిపిస్తూ సలహాలు సూచనలు ఇస్తూ తనవంతు ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం అందిస్తూ మానవత్వం చాటుకుం టున్న, గొప్ప మనసున్న ఎస్ఐ రాజ్ కుమార్, కి మృతుడి కుటుంబ సభ్యులు గ్రామ యువత పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి గూడెం గ్రామ పెద్ద మనుషుల యువత సమక్షంలో అందజేయడం జరిగింది.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన జాబ్ మేళా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 10( తెలంగాణ పత్రిక )

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 10వ తారీఖున జాబ్ మేళా విజయవంతం అయినట్టు, దాదాపు 15 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జాబ్ మేళా నిర్వహించినట్టు వారు తెలిపారు. బయటి నిరుద్యోగులతో పాటు, కళాశాల విద్యార్థులు కూడా పాల్గొన్నట్టు తెలియజేశారు. కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ 74 మంది జాబ్ మేళాకు హాజరైనట్టు, ఎక్కువ ప్యాకేజ్ మూడు లక్షల 50 వేలుగా, అతి తక్కువగా 1,50,000సంవత్సరానికి గాను కంపెనీ




లు ఆఫర్ చేసినట్టు తెలియజేశారు. 87 నిరుద్యోగు లు మేళాకు హాజరుకాగా 82అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్టు తెలిపారు. ఉప్పల్ డిగ్రీ కళాశాల కు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉద్యోగాలకు సెలెక్ట్ అయినట్టు ప్లేస్మెంట్ ఆఫీసర్ తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలకు వచ్చిన




కంపెనీలను అభినందించారు. ఈ ఉద్యోగ మేళాలో కళాశాల సిబ్బంది డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ రాజశ్రీ విశ్వనాథ్ కుమార్ డాక్టర్, గీత, డాక్టర్ యమునా డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ చంద్ర సాగర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అనూష స్రవంతి శ్రీలత, అరుణ సూర్య పాల్గొని విజయవంతం చేశారు.

# బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

- మండల యువజన అధ్యక్షులు దేశెట్టి రాజశేఖర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల యువజన అధ్యక్షులు దేశెట్టి రాజశేఖర్ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడు తూ బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీ రిజర్వేషన్ వెంటనే అమలుచేయాలని, బిసి రిజర్వేషన్ బిల్లును అగ్ర కులాలు అంటుకుంటు న్నాయని, దీన్ని



సహించబోమని, ఎవరు అడ్డుపడిన బిసి రిజర్వేషన్ ఆగదని,తెలంగాణ వచ్చినప్పటి నుండి బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని, ఇప్పుడైనా బీసీలు అందరూ మేలుకోవాలని పిలుపునిస్తూ బీసీ కోసం జరిగే పోరాటంలో బిసి యువ నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో మండల యువజన బీసీ సంఘం అధ్యక్షుడు దేశెట్టి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎక్కాల దేవి చంద్రం, కోశాధికారి సంతోష్, సంయుక్త కార్యదర్శి బాబు, బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజు, సలహా దారులు చంద్ర గౌడ్, వెంకటస్వామి, మెల్లశ్రావణ్, కొత్తపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల మండలంలో బీసీ సంఘాల స్వచ్ఛంద బంద్ 42% రిజర్వేషన్ కోసం డిమాండ్






కొడిమ్యాల అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛంద బంద్ కార్యక్రమం నిర్వహించారు. బీసీ రిజర్వేషన్ శాతం 42% ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్‌ను చేపట్టారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని దుకాణాలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ మేము ప్రభుత్వాలకు వ్యతిరేకం కాదు కానీ మాకు న్యాయం జరగాలని. మాత్రమే కోరుకుంటున్నాం.. బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకపోవడం అన్యాయమని జీవో 9అమలు చేసి మాకు హక్కుగా 42%పర్సెంట్ బీసీ రిజర్వేషన్ ఇవ్వాలి డిమాండ్ చేశారు..అలాగే, బీసీలకు పార్టీ టికెట్లలో 42% రిజర్వేషన్ ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ప్రతి ఉద్యమం ఆరంభమైనట్టుగానే ఈ సారి కూడా బీసీల న్యాయ పోరాటం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నుంచే ప్రారంభమవుతుందని బీసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. బిసి కుల సంఘాల నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్య ముఖ్యమే ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్

పినపాక ఆర్సి, అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)





నేటి కాలంలో విద్యార్థులు, యువతలో పెరుగుతున్న మానసిక సమస్యలు,తీవ్రమైన ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని యువత మానసిక ఒత్తిడికి లోను కావద్దని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ సురేష్ సూచించారు. శుక్రవారం వారు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో యువతకు పలు సూచనలు చేశారు. మనిషికి శరీరంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం అన్నారు. ఇటీవల కాలంలో విద్యార్థులు, యువతను మానసిక సమస్యలు పీడిస్తున్నాయని చదువుల ఒత్తిడిలో విద్యార్థులు, కెరీర్, ఉద్యోగాలు అంటూ యువత తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటు ఆందోళనతో కుంగిపోతున్నారన్నారు. ఆ సమస్యను కుటుంబ సభ్యులకూ చెప్పుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది చాలా బాధాకర విషయం అన్నారు. భారతదేశానికి యువరక్తం ఎంతో అవసరం అన్నారు. ఈతరం ఎదుర్కొంటున్న ఈ పరిస్థితి అందరినీ ఆందోళనకు గురిచేస్తోందని ఇటువంటి వాటిని ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చన్నారు. సమస్యలు ఉంటే స్నేహితులకు గాని తల్లిదండ్రులకు గాని తెలపాలన్నారు దీనివల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని జీవితం చాలా విలువైనదని తెలిపారు.

## సుప్రీం కోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడినీ రాజ్యాంగం పైన జరిగిన దాడిగా భావిస్తున్నాం

- 13,న జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన.
- 17 న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తాం.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 10



భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడియత్నాని ఖండిస్తూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రం లోని మాదిగ సంఘ భవన్ లో ఎమ్మార్పీస్,ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, హాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడినీ ఖండిస్తూ ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం, దేశంలో న్యాయాన్ని కాపాడే ప్రధాన న్యాయమూర్తి పై ఈ రకమైన దాడులకు పాల్పడితే, సామాన్యుల పరిస్థితి ఏమిటని అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కావద్దని అన్నారు. దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ఆయన వెనుక ఉన్న వారి పై లోతైన విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు, 17న అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టి, ప్రదర్శన అనంతరం తహసీల్దార్ లకు వినతి పత్రం సమర్పిస్తాం అని అన్నారు. అలాగే ఈ నెల 22న హైదరాబాద్. పెద్ద ఎత్తున భారీ నిరసన ర్యాలీ ప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకినపల్లి సతీష్, జిల్లా జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ కో ఇంచార్జి పోడేటి సునీల్, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి చిర్ర లక్ష్మణ్, కోల్లూరు సురేందర్ మల్యాల మండల ఇంచార్జి ముప్పరపు రామస్వామి, పెగడపల్లి మండల అధ్యక్షులు మొధంపల్లి అంజన్న, జగిత్యాల రూరల్ మండలం ఉపాధ్యక్షులు మరంపల్లి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను తీర్చిని తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త

- తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్

శివంపేట/తెలంగాణ పత్రిక అక్టోబర్ 10



శివంపేట మండల కేంద్రంలోని పదో వార్డులో మాజీ వార్డు మెంబర్ పంబల సంతోష్ సుమారు గత పది పదిహేను రోజుల నుండి సుమారు15 రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు సప్లై నిలిచిపోవడం వల్ల మంచినీటి సమస్య ఉందని, తద్వారా జట్ పంపు రిపేర్ రావడం వార్డు ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి వారి సొంత నిధుల నుండి పదో వార్డులో నూతన జట్ పంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య మాజీ వార్డ్ మెంబర్ పంబల సంతోష్, సింహం, లక్ష్మీనారాయణ, నాయకులు, దొడ్లే అశోక్, ఖదీర్, కాముని నాగేష్, దొడ్ల అశోక్, దేవన బోయిన వెంకటేష్, భూమేష్, సోమసాని ఆంజనేయులు, సజావత్ మోహన్ నాయక్ జోగని లక్ష్మణ్, సత్యా గౌడ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 10( తెలంగాణ పత్రిక )





జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీఎస్ఐఐసి కాలనీలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో చేపట్టిన వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. వార్త సేకరణలో పాత్రికేయులు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు. అయితే విలువలతో పని చేసిన జర్నలిస్టులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు జర్నలిస్టులు అన్యాయాన్ని ఎదిరించి ప్రజలకు అండగా ఉండాలని ఆయన సూచించారు. కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు వ్యక్తి గత ప్రమాద బీమాను చేయించిన స్థానిక నాయకుడు పాండాల శివకుమార్ గౌడ్ను అలాగే జర్నలిస్టుల సంక్షేమ నిధికి సహకారాన్ని అందజేసిన మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి స్థానిక నాయకులు రాఘవరెడ్డి వంజరి ప్రవీణ్ కరిపే సంఘ సేవకులు బండే గౌడలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ఎమ్మెల్యే బండారి చేతుల మీదుగా బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మోతే వెంకటరెడ్డి, మల్కయ్య పాంజాల శ్రీనివాస్ గౌడ్ కేసి మోహన్ సత్యనారాయణ సహదేవ చారి, జ్యోతిర్మయ చారి చంద్రమౌళి కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష , కార్యదర్శి ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆదిమూలం శ్రీనివాస్, నటరాజ్, అక్బర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శనిగరం అశోక్, జర్నలిస్టులు సాంబశివ, బసంత్ రెడ్డి, బాల్రెడ్డి, బాల్రాజ్ గౌడ్, సీర శ్రీనివాస్, పవన్, ప్రశాంత్, ప్రభాకర్ రెడ్డి, చుక్క రమేష్, దాచారం రమేష్, నోముల రమేష్ యాదవ్, సత్యనారాయణ, మైసయ్య బాలకృష్ణ, దాసారం శ్రీనివాస్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతె అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు , స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు , స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని , దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు , మంత్రులు నైతిక బాధ్యత వహించి , వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోరే శక్తులు , ప్రజాస్వామిక వాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.కులగణన , సర్వే నిర్వహించి , బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా కేంద్ర ప్రభుత్వం స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపించినా ఆమోదించక పోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయని గుర్తు చేశారు. బీజేపీ కులతత్వ , మనువాద పార్టీ అయినందున , కుల వ్యవస్థ , అసమానతలు ఉండాలని , మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని చెప్పారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ , మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని విమర్శించారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు , మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ తీయలేదని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో బిజేపి ఉండడం వల్లనే ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిరదని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీకి పుట్టగతులు లేకుండా చేస్తేనే సాధ్యం అవుతుందన్నారు.

## అరేబియాన్ బ్రాస్ట్, గ్రిల్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 10( తెలంగాణ పత్రిక )

నాచారం డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అరేబియాన్ బ్రాస్ట్, గ్రిల్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు అఖ్తర్ అబ్దుల్ ఖాదర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ చట్టం పై విద్యార్థినిలకు అవగాహన



మునగాల ప్రతినిధి, అక్టోబర్ 10, తెలంగాణ పత్రిక

మునగాల మండలం తాడ్వాయి సమీపంలో గల సెయింట్ ఆన్స్ స్కూల్ నందు ఆర్.టి.ఐ చట్టం పై విద్యార్థినిలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం వల్ల మనకు ఎలాంటి హక్కులు పొందవచ్చు, గవర్నమెంట్ ఆఫీసర్స్, ప్రైవేటు సంస్థలు గవర్నమెంట్ సంస్థలు మనకు సంబంధించినటువంటి సమాచారాన్ని ఎలా పొందాలి అనే విషయాల పైన సిఐ స్టూడెంట్స్ కి వివరించడం జరిగింది. కార్యక్రమంలో మునగాల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్, స్కూల్ ప్రిన్సిపల్, 150 మంది వరకు స్టూడెంట్స్ పాల్గొనడం జరిగింది.

## గ్రూప్ 1 విజేతను సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రిక )

చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం నాగార్జున కాలనీ కి చెందిన దరవత్ సబితా ఇటీవల విడుదల అయిన గ్రూప్ 1 ఫలితాల్లో 303 ర్యాంక్ సాధించి డీస్పీ గా ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి నివాసానికి డాక్టర్ కె.ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి వెళ్ళి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి గ్రూప్-1 ఫలితాల్లో డీస్పీగా నియమితులైన సబితా ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని ఈమె విజయం బంజారా జాతి కే గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు

- ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 10, తెలంగాణ పత్రిక



కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటారు ట్రాన్స్పోర్ట్ చట్టరీత్యా విరుద్ధమని మునగాల ఎస్ఐ ప్రవీణ్ అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తీపిస్తున్నట్లు తెలిపినారు. బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. వీటిని నిర్మూలించడంలో భాగంగా మండల పరిధిలో జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించి కార్లకు ఉపయోగించే బ్లాక్ ఫిల్మ్ ను తీసివేయడం జరిగినది. కావున వాహనదారులు సహకరించగలరు.ఎవరు కూడా బ్లాక్‌ఫిలిం ఉపయోగించవద్దని సూచించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్

## సిజేఐ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన కల్లూరు మండల ఎస్సీ నాయకులు బైర్ల కాంతారావు.

సత్తుపల్లి, అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)



దేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజని, ఒక గౌరవప్రదమైన స్థానంలో కూర్చు న్నటువంటి రాజ్యాంగం కల్పించిన హక్కుతో న్యాయం, ధర్మం వైపు నడుస్తున్న సిజేఐ గవాయ్ పై దాడి చేయటాన్ని కల్లూరు మండల ఎస్సీ నాయకులు బైర్ల కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బైర్ల కాంతారావు మాట్లాడుతూ దాడి ఘటన తన మనస్సును ఎంతో కలిచివేసిందన్నారు ఇలాంటి దాడులు బెదిరింపులు తమ మీద ఎలాంటి ప్రభావితం చెయ్యలేవని ధైర్యంగా ప్రకటించడం అనేది యావత్ భారతదేశం అంతా తలెత్తుకునేలా చేసిందన్నారు.సిజేఐ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని, వారి వెనకున్న శక్తులకు తగిన బుద్ధి చెప్పి,భవిష్యత్తులో మళ్లీ ఎవరిపైన ఇలాంటి సంఘటన పునరా వృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నటువంటి వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ను కోరారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అందని నాణ్యమైన భోజనం

– విషయం తెలుసుకుని పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్ గ్రామ నాయకులు



ముస్తాబాద్ అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)

నామాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైంది. సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయ కులు విద్యార్థులతో కలిసి చర్చించారు.సమాచారాన్ని సేకరించి కూరలు నీళ్ల చారుతో చేస్తున్నారని విద్యార్థులు తినలేక ఇంటి వద్ద నుండి సుమారు వంద మంది విద్యార్థులు టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటున్నామని తెలిపారు. ఈ విషయాన్ని పాఠశాల యజమాన్యంతో చర్చించి కూర లోపాన్ని పునరావృతం కాకుండా చూసుకోవాలని పాఠశాల యాజమాన్యాన్ని వంట సిబ్బందిని ప్రశ్నించి హెచ్చరించామని తెలిపారు.

## సారంగాపూర్ మండలంలో పొలం బాట చేపట్టిన విద్యుత్ అధికారులు..



సారంగాపూర్ మండలం ( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 10

సారంగాపూర్ మండలం పెంబట్ల-కోనాపూర్,పోచెంపేట్,రేచపల్లీ గ్రామాల్లో విద్యుత్ అధికారులు శుక్రవారం ఉదయం పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టారు. పొలం బాటలో భాగంగా విద్యుత్ అధికారులు కొనపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ బావుల వద్ద డి టి ఆర్ ల పర్యవేక్షణ, ఓవర్ లోడ్లను గుర్తించుట, లో వోల్టేజ్ ట్రాన్స్ఫర్లను గుర్తించుట, వంగి ఉన్న కరెంట్ ఫోల్ గుర్తించుట, లూస్ విద్యుత్తు లైను సరి చేయుట, రైతు సోదరులకు వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన విద్యుత్ సరఫరాలో అంతరాయాలను గుర్తించుట, డి టి ఆర్‌ల వద్ద ఎర్త్ పైపులను సరి చేయుట, ఏబీ స్విచ్ లను సరి చేయుట, రైతులకు వర్షాకాలంలో ఎదురయ్యే విద్యుత్ సమస్యలు సమ స్యలను తెలియపరస్తూ, పొలం బాట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం నివాసి చౌగాని చంద్రయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక )

పాల్వంచ మండలం పరిధిలోని నాగారం నివాసి రైతు,చౌగాని చంద్రయ్య, అనారోగ్యంతో మరణించారు. నాగారం గ్రామంలోని ఆయన నివాసంలో భౌతిక కాయానికి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు ముత్యాల మంగయ్య, కొండం పుల్లయ్య, వీసంశెట్టి శ్రీనివాస రావు, చౌగాని నాగేశ్వరరావు, కాటూరపు ఆదినారాయణ, బానోతు రాజా,కాటూరపు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కందిలో శనగపచ్చ పురుగు కాయ తోలుచు పురుగులను నివారించండి

అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రికా) కూసుమంచి



కూసుమంచి మండలంలోని పూరియా తండా మరియు ఉడతలగూడెం గ్రామాలలో వరి, ప్రత్తి మరియు కంది పంటలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కందిలో శనగ పచ్చ పురుగు మరియు కాయ తొలుచు పురుగులను గమనించడం జరిగిందని వీటి నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 88 గ్రాములు ఎకరానికి లేదా క్లోరాంట్రనిలిప్రోల్18.5% ఎస్సీ 60 మీ.లీ ఎకరానికి లేదా స్పైనోసాడ్ 45% ఎస్సీ 50 మీ.లీ ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ, ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనిం చాలనీ,ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించి నట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.అలాగే వరి పంట పూతదశ లో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ, ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజ మాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాల నీ ,ఈ విధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. అనంతరం ప్రత్తి రైతులు సీసీఐలో ప్రత్తిని అమ్మడానికి కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి బాషా ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో, కోర్టు స్టేకు నిరసనగా సంగారెడ్డి పట్టణంలో బీసీల ధర్నా

సంగారెడ్డి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి





బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి మరి అలాగే రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ గారి ఆదేశాల మేరకు ధర్నా. బీసీ నాయకుల నినాదాలతో దద్దరిల్లిన సంగా రెడ్డి పట్టణం. శుక్రవారం సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో జరిగింది పోలీసులు సంఘం నాయకుల ను అదుపు లోకి తీసుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి బాషా మాట్లాడుతూ అన్ని పార్టీలు బీసీలను రాజకీయ ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని రిజర్వేషన్లను అమలు చేయకపోతే అందువలన మరింత వదు ఉతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి ఓటు బ్యాంకు రాజకీయాలను వాడుకుంటున్నారని విశిష్ట సంఘం నాయకులను ఏమాత్రం చర్య తీసుకున్న పోలీసులు అడ్డుకున్నదని మా యొక్క సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో మరింత ఉధృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## వడివడిగా సాగుతున్న సత్యనగర్ కమిటీ హాల్ పనులు

– పనులు పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 10( తెలంగాణ పత్రిక )





ఉప్పల్ డివిజన్ లో న్యూ శాంతినగర్ బస్తీలో రూ.20లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి శు క్రవారం పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవిరెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి, సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటపల్లి విజయకుమార్ ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ కుమార్ సుదర్శన్ శివ కుమార్, పోగుల ఎల్లారెడ్డి, పోగుల సంజీవ్ రెడ్డి, రాజు, కాసోజు సత్యనారాయణ, కృష్ణ మోహన్,నర్సింహా రెడ్డి, ఓంప్రకాష్, లింగయ్య, వెంకటేష్ సెట్, జనగాం రామకృష్ణ, అలుగుల అనీల్ కుమార్,ఈగ రాజేష్ ముదిరాజ్,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి మోహన్ నాయక్,అన్వార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన ఉద్యమాలకు సిద్ధపడదం ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాల్ల రమేష్ మాదిగ

ములుగు( తెలంగాణ పత్రిక) జిల్లా బ్యూరో



పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకుములుగు జిల్లా కేంద్రంలో మునిసిపల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ఇన్చార్జ్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి చాతల్ల రమేష్ మాదిగ మాట్లాడుతూ భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ములుగు జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నల్లజెండాలతో చేయాలని ఈనెల 13న సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ లో నిరసన ప్రదర్శనతో పాటు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించాలని కోరుతూ అదేవిధంగా ఈ నెల 17న జిల్లాలలోని అన్ని మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు చేస్తూ అనంతరం తహసిల్దారులకు వినతి పత్రాలు సమర్పిస్తూ ములుగు జిల్లాలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేస్తూ ఈనెల 22న రాష్ట్ర రాజధాని చలో హైదరాబాద్ జిల్లా నుండి వేలాదిమంది భారత రాజ్యాంగాన్ని కాపాడు కునే మేధావులు ప్రజలకు ప్రజాస్వామిక వాదులు మేధావులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, వి హె పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ఇన్చార్జ్ మంచోదు చంద్రమౌళి మహాజన్.ములుగు, జె డి మల్లంపల్లి మండలాల ఇంచార్జ్ కల్లె పెల్లి రమేష్ మాదిగ, వెంకటాపురం నూగూర్ వాజేడు మండలాల ఇంచార్జ్ వావిలాల స్వామి మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మరాఠీ రవీందర్ మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, జిల్లా కార్యదర్శి పెండ్యాల సుందర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ఇన్చార్జ్ మంచోజు చంద్రమౌళి మహాజన్, వృద్ధుల సంక్షేమ హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ ధారుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ వినుకొండ రాజిరెడ్డి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు ప్రభుదాస్ మాదిగ, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిలి మాదిగ మండల నాయకులు సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఏటూర్ నాగారం మండల అధికార ప్రతినిధి పరికి నరసింహారావు మాదిగ, మండల నాయకులు పరికి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజన్సీ ప్రాంతంలో ఆర్టికల్ 14,15(4),16(4) లోకల్ ఎన్నికలలో యస్.సి.లకు 15% రిజర్వేషన్ కల్పించాలి

– మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, మోదుగు జోగారావు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)



ఏజన్సీ ప్రాంతం అయ్యిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యస్.సి.లకు ఆర్టికల్ 14,15(4),16(4) సమాన వాట న్యాయ సూత్రం ప్రకారం జరగబోయే లోకల్ ఎన్నికలలో 15% రిజర్వేషన్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ కు వినతిపత్రం అందజేసిన, హైకోర్టు లాయర్ గడ్డం రాము, మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు. జి.ఓ.నెం:03 తీసివేసిన, 50% యస్.టి.లకు రిజర్వేషన్ మేము వ్యతిరేకం కాదు అని హైకోర్టు లాయర్ గడ్డం రాము అన్నారు.మిగిలిన 50% ఓపెన్ రిజర్వేషన్ లలోనే యస్.సి.లకు 15% రిజర్వేషన్ కల్పించి, లోకల్ ఎన్నికలలో మాకు అవకాశాలు కల్పించే విధంగా కృషిచేయాలని కలెక్టర్ ను కోరినారు.ఓపెన్ కేటగిరిలో ఓ.సి.లతో సమానంగా లోకల్ ఎన్నికలలో పోటీ చేసే స్థాయిలో యస్.సి.లు లేరని,ఓపెన్ లో ఓ.సి. వాళ్లే పోటీ చేసే అవకాశం ఉంటుందని, దీని వలన యస్.సి.లకు అన్యాయం జరుగు తుందని, కాబట్టి యస్.సి.లకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వానికి సిపారుస్సు చేయాలని కలెక్టర్ ను కోరినారు.

# బీజేపీ పార్టీకి బి ఫారంలు ఇచ్చేది నేనే "ఈటెల"

- బీసీ రిజర్వేషన్లకు బీజేపీ మొదటి నుంచి సపోర్ట్.
- బీసీ రిజర్వేషన్ల పై ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేశారు.
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అబద్ధాల పునాది.
- బీ ఫారాలను నేనే ఇస్తా ఇక్కడ 25 ఏళ్ల నుంచి నేనే లీడర్ను.
- బిజెపి పార్టీ నాయకులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.



హుజురాబాద్ అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీకి సంబంధించిన బిఫారంలు ఎవరిస్తారు అనే విషయం పై ఈటెల రాజేందర్ కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో గందరగోళం సృష్టించిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హుజురాబాద్ పట్టణం లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేశారని, వంచించారని ఆయన మండిపడ్డారు. ఈ అంశం పై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పి, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి గందరగోళం సృష్టించారని ఈటల రాజేందర్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ మొదటి నుంచి సపోర్ట్ చేసిందని స్పష్టం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి నిజాయితీ, చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే ఈ అంశం అబాసుపాలైందని అన్నారు. కాంగ్రెస్ కొత్త పార్టీ కాదని, అనాలోచితంగా, మూరంగా వ్యవహరి ఒచిందని దుయ్యబట్టారు. ఈ రిజర్వేషన్ల అంశం రాష్ట్రానికి సంబంధించింది కాదని, ఇది రాజ్యాంగ సవరణ అంశం, కేంద్రానికి సంబంధించిందని, రాజ్యాంగబద్ధమా కాదా చూడాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు డ్రామా అని,జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసినప్పుడే ఇది తెలిసిపోయిందని ఈటల విమర్శించారు. బీసీ సంఘాలు, నాయకులు ఈ విషయంపై ఆలోచించాలని కోరారు. బీజేపీ వ్యతిరేకిస్తోందనేది పస లేని వాదన అని కొట్టిపారేసిన ఆయన, కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నా రిజర్వేషన్లు సాధించలేరని, ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లపై చెంపలు వేసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని కాంగ్రెస్ను ప్రశ్నించారు. పనులు చేసిన పాత ప్రజాప్రతినిధులకు, రెసిడెన్షియల్ స్కూల్లో ఉన్న పిల్లలకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ వేధిస్తున్నాడని, చతికిల పడిన పార్టీని గెలిపిస్తే ఇప్పుడు ప్రజలను, ఉద్యోగులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శిఒచారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నిస్తూ, ఆరు గ్యారంటీలు, హామీల గురించి మాట్లాడట్లేదని, గతంలో ఉన్నవే ఇవ్వమని ప్రజలు అడుగుతున్నారని అన్నారు.బీసీలకు బీజేపీ అండగా ఉంటుంది అని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అబద్ధాల పునాది, గోల్మాల్ అని అభివర్ణించారు. హైదరాబాద్లో పేదల గుడిసెలు కూలకొట్టింది, ప్రజల బతుకులు నాశనం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. ఎప్పటికైనా ప్రజలకు అండగా, తోడుగా ఉండేది బీజేపీ మాత్రమేనని అన్నారు. పదవులకంటే ప్రజలే ముఖ్యం అని, కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రజల కోసం పోరాటం చేశానని గుర్తు చేసుకున్నారు. 'బీ ఫారంలు నేనే ఇస్తా, ఇక్కడ 25 ఏళ్ల నుంచి నేనే లీడర్ని' అని ఈటల రాజేందర్ తెలియజేశారు.

# చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి, మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఒక దళితుడు సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా భావిస్తున్నాం
- ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, ములకలపల్లి రవి మాదిగ



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక )

రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన సామాజిక న్యాయం పట్ల స్పష్టత కల్గిన ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి, ములకలపల్లి రవి మాదిగ వివరణ భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి, మీద సుప్రీంకోర్టులోవిచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ములకలపల్లి రవి మాదిగ డిమాండ్ చేసారు. పాల్వంచ కేంద్రంలోని గాంధీనగర్లో, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఎస్ పి, జిల్లా సమన్వయకర్త కొత్తపల్లి సోమయ్య మాదిగ,అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ ములకలపల్లి రవి మాదిగ "మాట్లాడుతూ. భారత రాజ్యాంగం పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయ కోవిదుడిగా చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి, స్ఫూర్తిదాయకుడిగా నిలిచాడని అలాంటి వ్యక్తి మీద దాడికి దిగడం ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని మండిపడ్డారు. ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, అత్యున్నతమైన స్థానంలో కూర్చున్న కూడా మా ఆత్మగౌరవం మీద చేస్తున్న దాడిగా భావిస్తున్నామని అన్నారు. విధుల్లో ఉండగానే పేపర్ రోల్ విసిరే బూటుతో దాడి చేసే ప్రయత్నం చేసిన లాయర్ రాకేష్ కిషోర్,పై శాఖపరమైన తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండ అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే తన బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు పరచి తమ కుల, మత ఆధిపత్య ధోరణులు మారేలా మరలా ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సనాతన ధర్మం పేరుతో మత ద్వేషాన్ని నింపుకొని వీధుల్లో ఉండగానే సుప్రీంలో దాడికి దిగడం హేయమైనదని అన్నారు. దాడి చేసిన మనోనిబ్బరాన్ని కోల్పోకుండా ఇలాంటి ఘటనలు నా దృష్టిని మళ్లించలేవు, నా పనితీరును ప్రభావితం చేయలేవని స్పష్టంగా ప్రకటించి తనపై కేసు పెట్టనని చెప్పి కోర్టులో వివిధ కేసుల పై విచారణ కొనసాగించిన గొప్ప హృధారభావం ఉన్న వ్యక్తి జస్టిస్ గవాయి ని గుర్తుచేశారు. ప్రజలు న్యాయ వ్యవస్థను నమ్మి, పాలనాపరమైన లోపాలను సవరించి ప్రజలకు న్యాయం చేసే సర్వోన్నతమైన శాసన వ్యవస్థగా 'న్యాయ స్థానాలను' కొలుస్తారని అలాంటి సుప్రీంకోర్టులో దాడి చేసి పశ్చాత్తాపమే లేకుండా ప్రవర్తించి లాయర్ రాకేష్ కిషోర్ ఈదేశ ప్రజల్ని గాయపరచాడని అన్నారు. స్వతంత్రమైన న్యాయవ్యవస్థను ఇలాంటి ఘటనలు జరగకుండా కాపాడాలని ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయ జగన్నాథం మాదిగ, దేపంగి రమణయ్య మాదిగ, నల్లగట్ల వెంకన్న, ఈసంపల్లి కృష్ణమాదిగ, చంగల గురునాథం మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, వేల్పుల సూర్యవాణి మాదిగ, తెల్లం సమ్మక్క, కొలికి పోవు కాంతారావు మాదిగ, గుండె సుహాసిని మాదిగ,బొక్క వినేష్ మాదిగ, గంగారపు శ్రీను మాదిగ, పీడియాల వెంకటేశ్వర్లు, దాసరి సారధి మాదిగ, మంద నవీన, వంగూరి రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, రావుల ఈశ్వరయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

ఆళ్లపల్లి మండలం అక్టోబర్10:(తెలంగాణ పత్రిక)



మర్కోడు గ్రామపంచాయతీ బిసి సంఘాల ఆధ్వర్యంలో బీసీలకు 42%శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంఘం పెద్దలు యాసారపు బాబు తాటికొండ గోవింద చారి తాళ్లపల్లి వెంకన్న, పొదిల రాము మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చేతికి వచ్చిన బువ్వని కింద పడేశారని ఇప్పుడున్న ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతుందని తెలిపారు ఎలక్షన్లు పెట్టుడెందుకు కోర్టు మెట్లకి 42%శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా స్టే విధించడం ఎందుకు ఇలాంటి అబద్దాల కోరు రాజకీయాలు మానుకోవాలని ఘాటుగా విమర్శించారు ప్రభుత్వాలు మారిన బీసీలను అణగదొక్కుతూనే ఉన్నారని 60 శాతం ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని ఎలాంటి ఉద్యమాల కైనా వెనకాడ బొమ్మని అన్నారు రెడ్డిలు 5శాతం ఉన్న వారికే ముఖ్యమంత్రి పదవులు, మంత్రి పదవులు, ఎమ్మెల్సీ పదవులు, ఎమ్మెల్యే పదవులు, ఉన్నత స్థాయి పదవులు పొందుతున్నారని ఇది దొరల పాలన కాదని ఘాటుగా విమర్శించారు 60 శాతం ఉన్న బీసీలకు ఏమో ఏదో ఒక పదవి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు బీసీలు ఉద్యమం చేస్తే ప్రభుత్వాలు కోల్పోతాయని అన్నారు బీసీలను అనగతొక్కేపద్ధతులు మానుకుంటే మంచిదని బీసీలు అంటే చులకనగా చూస్తే ఊరుకునేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సద్గుణ చారి, కనకాచారి, రణం మల్లికార్జున్ రావు, రంజిత్, తాళ్లపల్లి శ్రీను, తాళ్లపల్లి రవికుమార్ బూర్ణరాంబాబు, యాసారపు జనార్ధన్ యాసారపు సతీష్, తాటికొండ గోవిందా చారి, నరేందర్, సాగర్, వై సాగర్, సిహెచ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త పోలీసింగ్ విధానం డీజీపీ శివధర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 10:




రాష్ట్రంలో కొత్త పోలీసింగ్ విధానానికి రూపకల్పన చేస్తున్నామని, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో న్యూ పోలీసింగ్ విధానం తీసుకువస్తామని, ఇదీ తన లైన్ అని పేర్కొన్నారు. ఫెయిర్,ఫర్మ్, ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ చేపడతామని వెల్లడించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పోలీసులందరికీ డీజీపీ శివధర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. నిష్పక్షపాత పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. నిర్భయంగా విధులు నిర్వహించడమే పోలీసుల లక్ష్యం కావాలని సూచించారు. బెదిరింపులు, ఒత్తిళ్లు, భయాలకు తలొగ్గకుండా రూల్ ఆఫ్ లా అమలు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే ఊరుకోబోనని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని చెప్పుకొచ్చారు. కేసు నమోదు నుంచి నేరస్థుడికి శిక్ష పడే దాకా పోలీసులు ప్రొఫెషనల్గా వ్యవహారించాలని ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి విషయంలో కఠినంగా ఉండాలని హుకుం జారీ చేశారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది 800 హత్యలు జరిగితే రోడ్డు ప్రమాదాల్లో 8 వేలమంది చనిపోతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# డీసీసీ నియామకం కోసం టీపీసీసీ అబ్జర్వర్ల నియమాక పత్రాన్ని అందజేసిన, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్

- ఖైరతాబాద్ అబ్జర్వర్గా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక )



కొత్తగూడెం తెలంగాణ పీసీసీ అబ్జర్వర్ల నియమ కాన్ని ప్రకటిచించారు. ఈ మేరకు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గురువారం వెల్లడించారు. 33 జిల్లాలతో పాటుగా మున్సిపల్ కార్పొరేషన్ లకు 22 మంది ఏఐసీసీ అబ్జర్వర్లతో పాటుగా 84 మంది పీసీసీ అబ్జర్వర్లను ప్రకటిం చింది. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో పాటుగా సీనియర్లను నియమించింది. ఈ పరిశీలకు నియ మకంలో మహిళ నేతలకు సైతం అవకాశం కల్పించారు. ఖైరతాబాద్ జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్గా శక్తిసిన్హా గోహిల్, టీపీసీసీ అబ్జర్వర్లుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వరావ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములులను ప్రకటించారు. ఏఐసీసీ ఆదేశాలను అనుసరించి అబ్జర్వర్లు డీసీసీ ఆశావాహుల రెజ్యూమ్ పరిశీలించి పూర్తిస్థాయి లో వివరాలు సేకరించి, అధిష్టా నానికి అందజేయనున్నారు.

# నిజాయితీ చాటుకున్న కోదాడ డిపో కండక్టర్



కోదాడ అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రిక)

నిజాయితీని చాటుకున్న కోదాడ డిపో కండక్టర్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఖమ్మం బస్టాండ్ వద్ద ప్రయాణికురాలు కోదాడ బస్సు ఎక్కి నేలకొండపల్లి వరకు ప్రయాణం చేసిన ప్యాసింజర్ తన లక్ష విలువైన ఐఫోన్, మరొక ఆండ్రాయిడ్ ఫోన్, 4000/- నగదు కలిగిన బ్యాగ్ ను బస్సులో మర్చిపోవడం జరిగింది. గమనించిన బస్ కండక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్ బ్యాగును కోదాడ డిపో కంట్రోలర్ వద్ద అందజేయడం జరిగింది. దీనిని సంబంధిత మహిళకు సెక్యూరిటీ అధికారుల సమక్షంలో అందజేయడం జరిగింది. దీనికి ఆ మహిళ సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. డ్యూటీలో నిజాయితీ చాటిన కండక్టర్ను డిపో మేనేజర్ శ్రీనివాసరావు, డిపో సిబ్బంది అభినందించడం జరిగింది.

# పేదలకు వరం పోషణ్ అభియాన్

- ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి.



డోర్నకల్ అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల ద్వారా చేపట్టే పోషణ అభియన్ కార్యక్రమం పేదలకు వరం లాంటిదని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం ఎల్లంపేట సెక్టార్లోనీ అనేపురం కుడియ తండా అంగన్వాడి సెంటర్, సొమ్లు తండా అంగన్వాడి సెంటర్ల నందు పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి నిర్వహించారు. పోషణ మాస కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పౌష్టికార లోపంతో గర్భిణులు చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని ఈ సమస్యపై అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 1 నుండి అక్టోబర్ 16 వరకు మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు గర్భిణీల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు పోషణ లోపం వల్ల ఇబ్బందులు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవడంతో పాటు వాటి వల్ల కలిగే లాభాలను మహిళలకు వివరించారు అనంతరం పోషణ్ అభియాన్ మాస ఉత్సవాల షెడ్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ కుమ్మరికుంట్ల జ్యోతి, కవిత, పద్మ, శ్రీలత, ఎల్లంపేట హెచ్ఎం, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ విజయకుమారి, శ్రీమతి, నవనీత, జానకి, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి.

- నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మానవహారం.
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా.





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్ గావాయ్ అడ్వకేట్ రాజేష్ కిషోర్ వేసిన పిల్ ఫై ప్రసంగిస్తూ కాజురాహు లోని ఆలయ విషయం, భారత పురావస్తు శాఖ (ఆర్కియాజికల్ ) సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో ఉంటుందని మీరు సుప్రీంకోర్టు గుమ్మం తట్టే బదులు అక్కడికి వెళ్తే బాగుంటుందని సూచించారు. అందుకు ఆగ్రహించిన మతోన్మాది న్యాయవాది రాజేష్ కిషోర్ సనాతన ధర్మం జోలికి వస్తే ఈ దేశం సహించబోదని నినాదాలు చేస్తూ తన బూటు తో సిజేఐ పై దాడి చేయడానికి ప్రయత్నించగా మార్షల్ అడ్డుకోవడం జరిగిందన్నారు భారత దేశ న్యాయ చరిత్రలో చీకటి అధ్యాయమని పేర్కొన్నారు దళిత జాతికి చెందిన జస్టిస్ గవాయిపై దాడి చేసిన సీనియర్ న్యాయవాది మతోన్మాది రాజేష్ కిషోర్ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తక్షణమే బహిష్కరించి నాన్వేలబుల్ కేస్ పెట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఇది కేవలం జస్టిస్ గవావైపే జరిగిన దాడి మాత్రమే కాదని భారత రాజ్యాంగం పై జరిగిన దాడి అని భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యుమ్, జిల్లా నాయకులు జర్పుల ఉపేందర్, బరిగెల భూపేష్ ,చంద్రగిరి ప్రసాద్,రసూల్ పాషా, జావీద్,రణధీర్,కొచ్చెర్ల రాకేష్, ఎస్ కే, నాదీమ్, ఇర్ఫాన్, అజయ్, రవి,చింటూ,నవారాక్, టీంకు, తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు...

- బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షుడు మేకల రాజేందర్...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఉత్తర్వులతో నిలిచిపోయిన 42శాతం రిజర్వేషన్ల ప్రక్రియతో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ మరియు బీసీ సంఘాల అధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షుడు మేకల రాజేందర్ బీసీ నాయకులు మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని,అవసరం అయితే డిల్లీ కి అఖిలపక్షం తీసుకెల్లి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత తెచ్చిన ప్రకారం రిజర్వేషన్లు సాధించి తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టుకొని రావాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా అధిక విషయలను అడ్డుకునే క్రమంలో కొన్ని అంశాలు తెలంగాణ సమాజం అంత గుర్తు పెట్టుకోవాలని ఈడబ్ల్యూఎస్ పేరు మీద అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు రిజర్వేషన్ల శాతం 50 కి మించి పోయినప్పుడు మరి బీసీ లకు మాత్రం ఎందుకు అడ్డు అని బిసి నాయకుడు రాజేందర్ అన్నారు. స్థానిక సంస్థలలో రాజకీయంగా బీసీల వాటా ఇవ్వడం వల్ల ఇదేమో ప్రతిభకు అర్థం కాదు, విద్యా ఉద్యోగాలలో అయితే అనర్హులు వస్తారని అనుకోవచ్చు కానీ ఇది సేవ కదా ఎలాగూ ఎమ్మెల్యే ఎంపీలలో మంత్రులలో రిజర్వేషన్లు లేవు బీసీల వాటా కూడా లేదు కనీసం స్థానిక సంస్థల బీసీలకు వస్తే ఎందుకు అడ్డుపడుతున్నారో అర్థం కావడం లేదు అని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాజేందర్, గోపాల్, దుర్గాప్రసాద్, సదానందం గౌడ్,విజయ్ గౌడ్, జంగయ్య, గంగాధర్ చారి, దారమోని గణేష్, సురేష్ గౌడ్,బాబి, కృష్ణ గౌడ్, శ్రీకాంత్, నరసింహ, శ్రీనివాసులు, సురేందర్ , రమేష్ బాబు, లింగం, వివేకానంద, రుక్కులు గౌడ్, శ్రీధర్, అమరేందర్,తదితరులు ఉన్నారు.

# కోటగిరిలో వైన్ షాపు వెంటనే తొలగించండి

- ఎత్తోండ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న వైన్ షాప్.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 10.

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాకు సమీపంలో ఎత్తోండ రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే వినాయక నగర్ కాలనీలో ఎదురుగా మెడికల్ షాపు, ప్రాథమిక వైద్యశాలలు పోస్ట్ ఆఫీసులు, నిత్యం జనావాసుల తిరిగే ప్రదేశంలో వైన్ షాపు ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీన్ని వెంటనే తొలగించాలని కాలనీ ప్రజలు చెబుతున్నారు. ఈ వైన్ షాపు వల్ల ముఖ్యంగా మహిళలకు చిన్నపిల్లలకు విద్యార్థులకు యువతులకు చాలా ఇబ్బందులు అవుతున్నాయని ప్రజలు అంటున్నారు.




ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని ఈ టెండర్ ప్రక్రియ కాగానే వైన్ షాపును వెంటనే తొలగించి వినాయక నగర్ కాలనీ ప్రజలతో పాటు వాహనపుదారులకు ప్రజలకు ప్రయాణికులకు విముక్తి కల్పించాలని ప్రజలు అంటున్నారు. ఒకవేళ తొలగించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజలు హెచ్చరికలు చేస్తున్నారు. వైన్ షాపులో మద్యం తాగుతూ పక్కనే మలమూత్రాలు చేయడం వల్ల ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని జనావాసల మధ్య వైన్ షాప్ ఉండడమేమిటని దీని పై అధికారులకు కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు వినతిపత్రం ఇచ్చిన స్పందించడం లేదని గ్రామ ప్రజలు మండి పడుతున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి వినతి పత్రాలు ఇస్తున్నప్పటికీ దీని తొలగించకపోవడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా దీని పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్

నంగునూరు, అక్టోబరు 10(తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు పై హై కోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బంద్ నిర్వహించారు. మండల కేంద్రమైన నంగునూరుతో పాటు మగ్దుంపూర్, జే పీ తండా తదితర గ్రామాల్లో పాఠశాలలను బహిష్కరించారు. వ్యాపార వాణిజ్య సంస్థలను మూసివేశారు. నంగునూరులో బీసీ యువజన సంఘాల ఆధ్వర్యంలో నంగునూరు వర్తక, వాణిజ్య దుకాణాలతో పాటు హొటళ్ళు, విద్యా సంస్థలు బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గోనేపల్లి శివ ప్రసాద్ గౌడ్, నరేష్, కొండిల్ల రాజు, రచ్చ సిద్ధు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మగ్దుంపూర్ లో నిర్వహించిన ఈ బంద్ లో వాసర యాదమల్లు, మంత్రి కొమురయ్య, జాప




నర్సింలు, బట్ట కరుణాకర్, జాప రమేశ్, గంగరబోయిన రాకేశ్, కొత్వాల్ రాజు, అచ్చిన హరికిషన్, ఉప్పల కృష్ణమాచారి పాల్గొన్నారు. జేపీ తండా వాసులు రాంపూర్ క్రాసింగ్ వద్ద ధర్నా రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు ధర్నా చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ 42 శాతం బిల్లును చట్టబద్ధత చేసి ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా



అధ్యక్షుడు భూక్య బిక్షపతి నాయక్, బీసీ నాయకులు భాస్కర్ ఆంజనేయులు, భరత్, నర్సింలు, రాజ్ కుమార్, శేఖర్, పరశురాములు, శ్రీనివాస్ యాదగిరి, గణేశ్, సురేశ్, నరేశ్, సాయి రాకేశ్, కృష్ణమూర్తి, నరేశ్, శివ, చంద్రం, గణేశ్, పిట్టల భరత్, శివ, నరసింహులు, యాదగిరి రాకేష్ కనక చారి, మల్లేష్, చందు, నర్సింలు, రాజేందర్, సంతు, స్వామి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత లక్ష్యాలను చేధించాలి

- ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి కె.రవీందర్ రెడ్డి

నంగునూరు, అక్టోబరు 10(తెలంగాణ పత్రిక):

విద్యార్థులకు ఇంటర్ కీలక దశ అని ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి కె.రవీందర్ రెడ్డి చెప్పారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రధానాచార్యుడు కె.శివ కోటి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి కె.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ



విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా తగిన కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కార్పొరేట్ కళాశాల కంటే నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని చెప్పారు. ఉన్నత చదువులు చదివి టీజీఎస్పీఎస్ ద్వారా ఎంపికైన అధ్యాపకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల పని చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలని చెప్పారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా అధ్యాపకులు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కళాశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. వచ్చే వార్షిక ఇంటర్నెట్ ఫలితాల్లో జిల్లాలో నంగునూరు మండలం ప్రథమ స్థానంలో నిలిచే విధంగా అందరూ కలిసికట్టుగా పని చేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, చిన్నకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు జ్యోతి, బీమ్ రావు, భరత్, కవిత, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండా నోటిఫికేషన్ జారీ చేయడం కుట్ర పూరితం

నంగునూరు, అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక):

బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయించారని బీఆర్ఎస్ పార్టీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్దిపేట నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేముల వెంకటరెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, రైతు బంధు సమితి మండల మాజీ చైర్మన్ బద్దిపడగ కిష్టారెడ్డి తదితరులు ఆరోపించారు. శుక్రవారం వారు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల జీవో 9కు చట్టబద్ధత లేదని తెలిసి నోటిఫికేషన్ జారీ చేయడం బీసీలను మోసగించడమేనన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ జీవో 9పేరిట బీసీలను నమ్మించి గొంతు కోసే ప్రయత్నాలు చేయడం తగదని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానం కేవలం డ్రామా అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అఖిల పక్షంతో కలిసి ప్రధానమంత్రిని ఎందుకు కలువ లేదని ప్రశ్నించారు. బీసీల పట్ల ప్రభుత్వం ఎంత చులకన భావంతో ఉందో దీన్నిబట్టి



అర్థం చేసుకోవచ్చన్నారు. జీవో 9 అమలు కాదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడిందని, అసెంబ్లీలో మాజీ మంత్రి హరీశ్ రావు ఈ విషయాన్ని చెప్పినా, నాటకానికి శ్రీకారం చుట్టడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక పక్కదారి పట్టించేందుకు ఈ నాటకం ఆడుతున్నారని వారు ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుంటే బీఆర్ఎస్ పోరాడుతుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో పల్లెలు అద్భుతంగా ఉండేవని, కానీ కాంగ్రెస్ వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, వీరయ్య గౌడ్, చెలికాని మల్లేశం, రంగు రాజు గౌడ్, వేణు చక్రవర్తి, చిన్న మల్లయ్య, ఆనందం, కనకయ్య పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి నూతన ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు నిరంజన్ రెడ్డి మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్‌తో కలిసి పాల్గొన్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా ఆశీర్వాదంతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఉప్పల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్,మాజీ జడ్పిటిసి నరసింహ, దారమోని గణేష్, సుశీల, వహీద్, శేఖర గౌడ్, శ్రీనివాసులు, రవి, జ్యోతయ్య,వెంకటయ్య, దేవయ్య, కృష్ణ, ఖాజా, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులతో కలిసి పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ వైఫల్యం - మాజీ ఎంపీ నామ

**-కోర్టు తీర్పు తర్వాత అయినా బీసీ ప్రయోజనాల కొరకు చర్యలు తీసుకోవాలి - మాజీ ఎంపీ నామ**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



: బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యమైందని బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో.9పై హైకోర్టు స్టే ఇవ్వడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయమై నామ స్పందిస్తూ బీసీల హక్కులు, అవకాశాలను రక్షించాల్సిన బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఆయన విమర్శించారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొనిపోయి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ నేడు రాష్ట్రం లో బీజేపీ, కాంగ్రెస్ నుండి పదహారు మంది ఎంపీలు వుండి కూడా బీసీ రేజర్వేషన్ల విషయమై ఏనాడు కూడా పార్లమెంట్ ను స్థంబింపజేయలేదని, కనీసం వారి హక్కుల కోసం పోరాటం చేయలేదన్నారు. రెండు పార్టీలు కూడా బీసీ లను మోసం చేశాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీల ద్వంద వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా పార్లమెంటులో చట్టం ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కేసీఆర్ సూచనలు మేరకు బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిన తీరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సక్రమంగా సిద్ధం చేయకపోవడం, చట్టపరమైన ప్రక్రియలు పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు బీసీ వర్గాల అభ్యున్నతి పేరుతో గొప్ప హామీలు ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలను మరిచిపోయిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గంలో ముందుకు సాగకపోవడం వల్ల బీసీ వర్గాల ఆత్మగౌరవం దెబ్బతింటోందని మాజీ ఎంపీ నామ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు తర్వాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులు, ప్రయోజనాలను కాపాడే దిశగా సక్రమమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గౌరవం, హక్కులు రెండూ సమానంగా లభించాయి. కానీ కాంగ్రెస్ పాలనలో మళ్లీ నిర్లక్ష్యం తాలూకు చీకట్లు కమ్ముకుంటున్నాయన్నారు. బీసీల హక్కులు, గౌరవం రక్షించడంలో బిఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

# పలు దొంగతనాల కేసుల దొంగల అరెస్టు

**- దొంగిలించిన సొమ్ము స్వాధీనం**

**- ఆత్మకూరు పోలీస్ ను అభినందించిన పరకాల ఏసిపి సతీష్ బాబు**

ఆత్మకూరు : అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక):



జల్సాలకు అలవాటు పడి చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుండి దొంగిలించిన సొమ్ము స్వాధీనం చేసుకున్న సంఘటన ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పరకాల ఏసిపి సతీష్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం హనుమకొండ గోపాల్ పూర్ కు చెందిన పాశం ప్రణీత్, ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న సిరిగొమ్ముల లేయో స్పూర్ గన్ రాజ్ వీరి మిత్రుడైన తన్నిముట్టి సాయిలు కలిసి జూన్ 4వ తేదీన ఆత్మకూరు మండలం గూడెపాడు గ్రామంలోని రామాలయంలో చొరబడి ఆలయం హుండీలోని 1000 రూపాయల నగదు, దేవుడి వెండి జంజరం, బంగారు గంట పుస్తకాలు దొంగిలించి వెళ్లారు. వాటి విలువ సుమారు 28,000 ఉంటుందన్నారు. అలాగే జూన్ 24వ తేదీన ముగ్గురు నిందితులు కలిసి దుగ్గొండి మండలం గిర్నిబాగు వద్ద గల వైన్ షాపులు దొంగతనం చేసి 12 వేల రూపాయల నగదు పలు కంపెనీలకు చెందిన మద్యం బాటిల్లను దొంగిలించారు. శుక్రవారం మండలంలోని కటాక్షపురం పోస్టు వద్ద టీఎస్0 2 ఎఫ్ ఏ 46 14 గ్లామర్ బండి పై వస్తున్న నిందితులు ప్రణీత్ స్పూర్జన్ రాజ్ లు వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి తిరిగి పారిపోతుండగా పోలీసులు వెంబడించి నిందితులను పట్టుకొని బైక్ స్వాధీనం చేసుకున్నారు వారిని తనదైన శైలిలో విచారించగా నేరాలు అంగీకరించినట్లు ఏ సి పి సతీష్ బాబు తెలిపారు. మరో నిందితుడు తన్ని ముట్టి సాయి పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. దొంగతనాలు పాల్పడుతున్న నిందితులను చాకచక్యంగా పట్టుకొని కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామిని కానిస్టేబుల్, కే శ్రీనివాస్ ని ఏసీపి సతీష్ బాబు అభినందించారు సమావేశంలో సీఐ,ఆర్ సంతోష్, ఎస్ఐలు తిరుపతి సతీష్ ఇబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు పై కళ్లకు గంతలతో బీసీ సంక్షేమ సంఘం నాయకుల వినూత్న నిరసన

**-జీవో నెం. 9పై హైకోర్టు తీర్పును నిరసిస్తూ కళ్లకు గంతలతో వినూత్న నిరసన్న**

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు**

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 10, తెలంగాణ పత్రిక



విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలంగాణ ఉద్యమ తరహా ఉద్యమాన్ని నిర్మిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు. శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిన్నటి రోజు జీవో నెంబర్ 9 పై హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వు ల పై కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ.. బీసీల 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన రాజకీయపరమైన పోరాటం చేస్తామని ఆరు నూరైనా ఏది ఏమైనా 42% రిజర్వేషన్లు సాధించి తీరుతామని పర్ష హన్మాండ్లు అన్నారు. బీసీ రిజర్వేషన్లను కొందరు వ్యక్తులు అడ్డగించే ప్రయత్నం చేస్తున్నారని నోటికాడి బుక్కను ఎత్తగొడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పర్ష హన్మాండ్లు హెచ్చరించారు. జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం బీసీ కులగన చేసి డెడికేషన్ కమిషన్ వేసి చట్టసభలలో బిల్లులు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్, రాష్ట్రపతికి అట్టి బిల్లులను పంపించారని ఆరు నెలలుగా ఆ బిల్లులను ఆమోదించక పెండింగ్లో పెట్టడం శోచనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలనే డిమాండ్ మేరకు తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో కల్పిస్తూ జీవో నెంబర్ 9 ని తీసుకొచ్చిందని పర్ష హన్మాండ్లు అన్నారు.జీవో నెంబర్ 9 ప్రకారం ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూలు నోటిఫికేషన్ ఇచ్చిందని ఆ జీవో నెంబర్ 9 ప్రకారం స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం కల్పిస్తూ జిఓ ఇచ్చిందని దీనివలన స్థానిక సంస్థల ఎన్నికలలో రాజ్యాధికారం బీసీలకు సాధ్యమైందన్నారు. ఇంత మంచి పనికి కృషి చేసిన ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఒకరిద్దరూ బీసీలకు వ్యతిరేకంగా జీవో నెంబర్ 9 కు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లడం కుట్రపూరితమన్నారు, అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యూ ఎస్ 10% రిజర్వేషన్లు కల్పించినప్పుడు బీసీలు ఎక్కడ అడ్డగించలేదని కోర్టుకు కూడా వెళ్లలేదని పర్ష హన్మాండ్లు గుర్తు చేశారు. జనాభా ప్రకారం అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్ ఇచ్చినప్పుడు బీసీల జనాభా 56% ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే కూడా దాన్ని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ఈ కడుపుమంట ఎందుకని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయమై అసెంబ్లీలో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు బిల్లులకు మద్దతు ఇచ్చాయని బయట మాత్రము ఈ రెండు పార్టీలు బీసీలకు అనుమానం వచ్చే విధంగా ప్రవర్తిస్తున్నాయని అన్నారు. నిన్నటి రోజున జీవో నెంబర్ 9 పైన హైకోర్టు ఇచ్చిన స్టే పైన రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా తీసుకొని దాన్ని ఎత్తివేయించాలని అదేవిధంగా టిఆర్ఎస్ బిజెపి పార్టీలు కోర్టులో 42 శాతం రిజర్వేషన్ల కు మద్దతుగా ఇంప్లీడ్ కావాలని పర్ష హన్మాండ్లు పిలుపునిచ్చారు. ప్రభుత్వ మరియు ప్రతిపక్షాల వైఖరుల మీద రెండు రోజులు వేచి చూసి తదుపరి కార్యాచరణ చేపడతామని రేపటి రోజున హైదరాబాదులో అన్ని బీసీ సంఘాలు అన్ని కుల సంఘాలు సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు నిరవధిక తెలంగాణ బంద్ కూడా వెనుకాడ బోమని పర్ష హన్మాండ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, జిల్లా అధికార ప్రతినిధి బండారు బాల్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకుడు నంది కిషన్, పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు గోలి వెంకటరమణ, యాదవ సంఘం జిల్లా నాయకుడు తోట్ల రాములు, యాదవ్, ముదిరాజ్ సంఘం సిరిసిల్ల అధ్యక్షుడు వంకాయల కార్తీక్, బీసీ సంఘం నాయకులు బోయినీ శ్రీనివాస్, తోట్ల మల్లేష్ యాదవ్ , భూదం ఆంజనేయులు, బిసి యువజన సంఘం జిల్లా నాయకుడు చెన్నమనేని రాజకుమార్, నాయకులు సామల తిరుపతి ఇల్లంతకుంట తిరుపతి, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ - కిష్టారెడ్డిపేట రహదారిలో జంక్షన్ల అభివృద్ధికి 1.50 కోట్లు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక






బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట ఔటర్ రింగ్ రోడ్ వరకు రూ. 68 కోట్ల వ్యయంతో చేపట్టిన 100 ఫీట్ల రహదారి విస్తరణలో భాగంగా మండే మార్కెట్ జంక్షన్, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్ల అభివృద్ధి కోసం రూ. 1.50 కోట్ల నిధులు కేటాయించినట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి జంక్షన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ-కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రహదారి విస్తరణకు 68 కోట్ల రూపాయలు కేటాయించి 100 ఫీట్ల రహదారిగా రూపుదిద్దుకున్నదని గుర్తుచేశారు. అభివృద్ధి నిధులతో పాటు, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్లో శివాజీ విగ్రహం, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్లో మహాత్మా గాంధీ విగ్రహంలను తన సొంత నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో వీటి పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అదే విధంగా, సింఫనీ కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు పూర్తయినట్లు తెలిపారు.

# అంగన్వాడీ లో చక్కెర నూనె ఉప్పు వాడకంపై అవగాహన



హుజురాబాద్ అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)

వావిలాల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా శుక్రవారం సభలో పేరెంట్స్ కు చక్కెర నూనె ఉప్పు వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. తల్లులకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. పురుషులకు వంటలు పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి హెల్త్ సూపర్వైజర్ కుసుమ హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అంగన్వాడి టీచర్లు రేష్మ, గౌతమి, జ్యోతి, స్వర్ణలత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న జ్యోతిని పరామర్శించిన

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు**



నర్సంపేట అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

నర్సంపేటలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోట శ్రీనివాస్ భార్య జ్యోతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి , మాజీ ఎంపీపీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు పరామర్శించారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ కు చెందిన కోట శ్రీనివాస్ భార్య జ్యోతి ఇటీవల ప్రయివేటు ఆసుపత్రిలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. కొన్ని అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న జ్యోతిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్థి శ్రీనివాస్ ,పోనుగోటి ప్రవీణ్ ,బుర్ర మురళి ,జాడి వెంకటేష్ , జాడి కిరణ్ ,గుగ్గిల నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు బీజేపీ పార్టీలో చేరిక



నర్సంపేట అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేట మండలం,రాజుపేట గ్రామా పంచాయితీ చింత గడ్డ తండాకి చెందిన మహిళా నాయకురాలు భూక్యా సౌందర్య మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..నర్సంపేట నియోజకవర్గంలో సమర్థమైన నాయకత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రత్యామ్నయం అని ప్రజలు గ్రహించి బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్,మండల ప్రధాన కార్యదర్శులు తాళ్ళపెల్లి రాము,భట్టు మదన్,ఉపాధ్యక్షులు బోయిని సుధాకర్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చా దయాకర్, బీజేవైఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్,జూలూరి మనీష్,బీజేవైఎం నర్సంపేట మండల అధ్యక్షులు ఆంగోత్ వీరన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీకార్డులు పంపిణీ చేయాలి

-స్థానిక ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలి.

-మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు.



పరకాల నియోజకవర్గం అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక

గీసుగొండ మండలంలోని కోనయమకుల గ్రామంలో మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు బీ.ఆర్.ఎస్ నాయకులు ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులను అందించి, ప్రజలకు వివరించారు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు....ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మండల పార్టీ కార్యదర్శి వేణుగోపాల్ , మండల నాయకులు బోడకుంట్ల ప్రకాష్,జైపాల్ రెడ్డి,గుర్రం రఘు,ముంత రాజయ్య,మండల యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్ , కోట ప్రమోద్, దనుంజయ్,సంతోష్, రాజేశ్వర్ రావు,మార్గం రాజు,రంగారావు,అల్లఉద్దీన్ స్థానిక కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు...

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకట్ట

-అజయ్ రెడ్డియార

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్తెలంగాణ పత్రిక



కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాల కోసం తీసుకున్న అతి ముఖ్యమైన నిర్ణయం బీసీ రిజర్వేషన్ల బిల్లు. రాష్ట్రపతి దగ్గర బీజేపీ ఈ బిల్లుని అడ్డుకుంది అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అజయ్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసన సభ లో తీర్మానం చేసి రాష్ట్రపతి వద్దకు పంపిస్తే బీజేపీ దాన్ని అడ్డుకుంది. అదే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఆర్డినెన్సు ని కూడా బీజేపీ గవర్నర్ వద్ద అడ్డుకుంది. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పై హై కోర్ట్ స్టే ఇవ్వడంతో బిఆర్ ఎస్ పార్టీ సంబరాలు చేసుకుంటుంది. కేటీఆర్ హరీశ్ ఎంతో సాధించాం అని ఆనందించడం ఆశ్చర్యంగా ఉంది. అటు ప్రజా ప్రభుత్వం, ఇటు టీపీసీసీ అహర్నిశలు కష్టించి , రిజర్వేషన్ లు సాధించాలని పని చేస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ సంకల్పం ఎంతో గొప్పది, తప్పకుండ 42% రిజర్వేషన్ సాధించి తీరుతుంది..

## హిమ్మత్ నగర్ లో మార్నింగ్ వాక్ ఇన్ విలేజ్ కార్యక్రమం ప్రారంభం

-ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ లక్ష్మీనారాయణ..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రిక)

కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు, ఏసీపీ హుజురాబాద్ మాధవి పర్యవేక్షణలో, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం "మార్నింగ్ వాక్ ఇన్ విలేజ్" అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా శు క్రవారం ఉదయం సీఐ, ఎస్సై సిబ్బంది తో కలిసి వీణవంక మండలం లోని హిమ్మత్నగర్ గ్రామాన్ని సందర్శించారు. ఇట్టి సందర్శనలో, సిసి కెమెరాల , సైబర్ నేరాల యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హిమ్మత్ నగర్ గ్రామస్తులు ఉత్సాహంగా స్పందించి , 6 సిసి కెమెరాల కోసం, దాదాపు 10,00,00/- ఉదారంగా అందించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-100 శాతం వైద్య సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ ద్వారా నమోదు

-ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

-నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు

-ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి

-వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం,:ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. పారిశుద్ధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీ-హబ్ పని చేయాలని అన్నారు. పి.హెచ్.సి. పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం - ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం

-అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రిక)



ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని దానికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు మరియు సిబ్బంది తో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖాధికారి రమేష్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

-బీసీల హక్కులు తస్కరించిన్న కాంగ్రెస్...!

-42% రిజర్వేషన్ వాగ్దానం గాలికొదిలిన మాటగా మారిందంటూ ఆగ్రహం

-కర్రెమ్మ గుడి దగ్గర బాకీ కార్డులను పంపిణీ

-పెబ్బేరు పట్టణ మండల బిఆర్ఎస్ నాయకులు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 10:



పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డ్ లోని కర్రెమ్మ గుడి దగ్గర బాకీ కార్డులను పంపిణీ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు వనం రాములు, ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 5500, వృద్ధులకు వికలాంగులకు ఫించన్ల ద్వారా 44000, రైతులకు రైతు భరోసా ద్వారా 76000 నిరుద్యోగులకు, 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా భరోసా , విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు, ఉపాధి కూలీలకు రైతు భరోసా వంటివి బకాయి పడ్డారని ప్రజలు ఈ బాకీ కార్డు చూయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్మన్ కర్ణ శ్రీ సాయినాథ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం కర్రేస్వామి, మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విశ్వరూపం, హరిశంకర్ నాయుడు, వడ్డే ఈశ్వర్, రాజశేఖర్ సొప్పరి బీచ్పల్లి, మేకల ఎల్లయ్య సాయిరెడ్డి మొగులయ్య మధు వీరస్వామి నాయుడు సహదేవుడు, మన్యం సంతోష్ వసంత్, వేణు, ఎం.రాములు, ఎర్రం సిద్దు, రాములు, వైరము షేకరాచారి, సీకే రాము, వసంత్ గౌడ్, సురేష్ బీసన్న, అఖిల్ చారి, రమేష్, శేఖర్, అయ్యా భారతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 10 తెలంగాణ పత్రిక



పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా ఆదివారం 12 తారీఖున గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి శ్రీమతి ఉమాదేవి, వైద్యాధికారులు డాక్టర్ ఎస్. మాధుకర్, డాక్టర్ ప్రత్యూష, వెలుగు కోఆర్డినేటర్ కృష్ణ, గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రతినిధి రాములు, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఈఓ లు శ్రీనివాస్, డి. శాంతారావు, సూపర్వైజర్లు వణకుమారి, శ్రీలక్ష్మి, ఏఎన్ఎమ్లు తదితరులు పాల్గొన్నారు. మండలంలో ప్రతి బూత్ వద్ద అవసరమైన సిబ్బంది, ఔషధాలు, మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులు సూచించారు.

# పల్లె పల్లెనా ఓటు చోరీపై కాంగ్రెస్ ప్రచారం ప్రభంజనంగా జరగాలి

-హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు..
-వీణవంక లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్..
-ప్రజలకు మరింత సేవలతో పాటు,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన.
-నియోజకవర్గ వ్యాప్తంగా ఓటుచోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రణవ్.
-గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు.

వీణవంక ప్రతినిధి, అక్టోబర్10( తెలంగాణ పత్రిక)






ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని,దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని,ఆ పోరాటానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున వీణవంక మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ.. వీణవంకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం ఉపయోగించుకోవాలని సూచించారు.దేశంలో బీజేపీ పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పారని,దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు.ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డీసీసీ కార్యాలయానికి పంపారు.అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు.ప్రజల్లో ఓటు చోరీపై విసృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు పాల్గొన్నారు.

**బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్..ప్రణవ్**

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చామని,బీసీలకు 42 శాతం ఇచ్చే వరకు కృషిచేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం కోట్లాడుతుంటే బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యక్తం ఆగ్రహం చేశారు.ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తామని పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు...

**కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..**

వీణవంక మండల పరిధిలోని మల్లన్నపల్లి,ఘన్ముక్ల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అని,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తల్లి ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సీ.ఎం రేవంత్ రెడ్డి







విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 10, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు ఆర్.భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీనర్సమ్మ గత నెల 29న స్వర్గస్తులు అవగా శుక్రవారం నిజామాబాద్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న సీ.ఎంకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుండి పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోర్గాం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన సీ.ఎం రేవంత్ రెడ్డి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీ.ఎం తో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, అధికారులు, అనధికార ప్రముఖులు, ఆయా పార్టీల నాయకులు ద్వాదశ దినకర్మలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ కు చేరుకుని, హెలికాప్టర్ లో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయగా, విస్తృత స్థాయిలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు..

# బీసీ రిజర్వేషన్లపై ఆడ లేక మద్దెల ఓడినట్టు ఉంది, అనే సామెత లా ఉంది కాంగ్రెస్ పార్టీ వ్యవహారం

-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత,బహుజన సంఘాల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై బీసీలకు జరుగుతున్న అన్యాయం పై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న కుటిల బుద్ధిని మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఆడ లేక మద్దెల ఓడినట్టు అనే సామెత చందంగా ఎవరు అడగక ముందుకే 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని ఆశ పెట్టి అది ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా కుదిరే పరిస్థితి లేకపోయేసరికి మేము బీసీలకు రిజర్వేషన్ 42% ఇస్తున్నాము గాని హైకోర్టు మరియు ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని దొంగ నాటకాలు ఆడుతూ, అలవి గాని హామీలు ఇచ్చి గద్దనెక్కిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా కులాల మధ్య చిచ్చు పెడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న మాలలను నట్టేట ముంచినది. కాంగ్రెస్ పార్టీ కనీసం మాదిగలైనా కాంగ్రెస్ పార్టీకి సపోర్టుగా ఉంటారు అనుకుంటే,మందకృష్ణ మాదిగ మాదిగల అందరిని బిజెపికి సపోర్ట్ చేయమని డప్పు పట్టుకొని చాటింపు వేస్తున్నాడు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి కులం చెడ్డ సుఖం దక్కలేదు.అదేవిధంగా ఇప్పుడు ఎస్టీలలో కెళ్ళి లంబాడ సామాజిక వర్గాన్ని తీసివేయాలని అటు లంబాడ,కోయాల మధ్య చిచ్చు పెట్టినారు. ఎస్టి సామాజిక వర్గం మొత్తం కాంగ్రెస్ పార్టీకి



వ్యతిరేకంగానే ఉంది. ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు ఉన్నఫలంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే కాంగ్రెస్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోతుందని భయంతో, బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అనే నాటకాన్ని ముందుకు తీసుకువచ్చి డ్రామాలాడుతూ ఎలక్షన్లు వాయిదా వేయించుకోవాలని కుట్రలో భాగంగా బీసీలను పావులుగా వాడుకుంటున్నారు. ఇటీవల కాలంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు సభను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ నేను స్కూలు బిజెపిలో చదివా, కాలేజీ టిడిపిలో చదివా మరి ఉద్యోగం కాంగ్రెస్ పార్టీలో చేస్తున్నానని చెప్పుకు వచ్చాడు. మరి బిజెపికి మతతత్వ పార్టీ అని అందరూ ముద్ర వేసినారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులాల మధ్య చిచ్చుపెట్టి కులతత్వ పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ముద్ర వేయాలని ఆలోచనలో ఉన్నాడా, కాంగ్రెస్ పార్టీ కులతత్వ పార్టీ ఆ,ప్రజా పాలన పార్టీనా తేల్చుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఇంకా బిజెపి స్కూల్ స్ట్రాటజీ పోలేదు. ఇకనైనా తేరుకొని కాంగ్రెస్ పార్టీలో ఉద్యోగం చేస్తున్నానని గ్రహించి కాంగ్రెస్ పార్టీ స్ట్రాటజీ తో పనిచేయాలని లేదంటే రానున్న కాలంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత, గిరిజన,బహుజన వాదులు అందరూ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, నాయకులు మల్లెల. రామనాథం, తాండ్ర వెంకటేశ్వర్లు, అంకినీటి.ప్రసాద్, ఎం. బిక్షపతి, జి. నాగయ్య, రామాచారి,లక్ష్మణ్, సర్వేష్, తమ్మిశెట్టి. నాగేంద్రబాబు, పిఎన్ మూర్తి, ద్విపాద సత్యనారాయణ తదితర దళిత,గిరిజన బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సాక్షి పత్రికలో పచురితమైన పాఠశాలకు ఒకే టాయిలెట్ వార్త పూర్తి తప్పుడు సమాచారం

-ప్రధానోపాధ్యాయురాలు బి. సుశీల భాయ్

కోదాడ : అక్టోబర్ 10 ( తెలంగాణ పత్రిక )




పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ ఈనెల 8వ తారీకున సాక్షి పత్రికలో పాఠశాలలో ఒకే టాయిలెట్ ఉన్నదని ప్రచురితమైన వార్త పూర్తిగా తప్పుడు సమాచారమని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బి సుశీలభాయి మాట్లాడుతూ. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థినుల సౌకర్యార్థం నాలుగు టాయిలెట్లు సక్రమంగా వినియోగంలో ఉన్నాయంటూ సాక్షి పత్రికలో వచ్చిన వార్తకు పాఠశాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.

# శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చేయూత



మంగపేట,అక్టోబర్ 10(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ లక్ష్మీ నరసాపూర్ లో నిరుపేద కుటుంబా నికి చెందిన కుర్సం వెంకన్న మృతి చెం దగా శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మృతుని కుటుం బాన్ని పరామర్శించి దశ దిన కర్మలకు రూ 5000/-ఆర్థిక అం దజేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు ట్రస్ట్ సభ్యులు పాల్గొ న్నారు.ు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి మరియు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్ష పదవికి దరఖాస్తుల ఆహ్వానం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తులను కోరడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగలవారు దరఖాస్తు చేయుగలరు. వారి దరఖాస్తుతో పాటు తమ బయోడేటాకాపీని నేడు ఉదయం 10.00 గంటల నుండి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో అందజేయాలని కోరారు. ఆ దరఖాస్తులను ఏ ఐ సి సి అబ్జర్వర్ క్షుణ్ణంగా పరిశీలించి అధ్యక్షుని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 01.00 గంటల నుండి సాయంత్రం 07.00 గంటల వరకు నాయకులకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏ ఐ సి సి అబ్జర్వర్ అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## గుమ్మడం రైతు వేదికలో ఎమ్మెల్యే మెగారెడ్డి చేతులమీదుగా వేరుశన విత్తనాల ఉచిత పంపిణీ



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 10:

వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మెగారెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామ రైతు వేదిక ప్రాంగణంలో రైతులకు 492 క్వింటాల వేరుశన విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పలు పథకాలు చేపడుతోందని, అందులో భాగంగా వేరుశన విత్తనాల ఉచిత పంపిణీ కూడా ముఖ్యమని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# పెన్షనర్స్ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

**– జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలో ధర్నా..**



**హుజురాబాద్ అక్టోబర్ 10 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలో ఏఐఆర్ఆర్ఎఫ్, ఎన్సిసిపిఏ, ఫోరమ్ ఆఫ్ నేషనల్ పెన్షనర్స్ అసోసియేషన్, ఎఫ్ ఓ సి పి ఏ పిలుపుమేరకు జమ్మికుంట బ్రాంచి ఆద్వర్యంలో బారీ ఎత్తున దర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు, జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ పెన్షనర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లు అయినటువంటి పెన్షన్ వాలిడేషన్ బిల్లు 2025ను రద్దు చేయాలి,అందరికి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలి,8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసి వెంటనే అమలు పరచాలి. కోవిడ్ సమయంలో నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలి. లేని పక్షంలో రాబోవు కాలంలో వంతుల వారిగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఆర్ పి డబ్ల్యు ఏ శాఖ కార్యదర్శి శీలం మల్లేశం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్కు రైలు ప్రయాణంలో రాయితీలను పునరుద్దరించాలి. మరియు పెన్షనర్ల న్యామైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ యం.డి ఖాజామొయినొద్దీనన్, ట్రెజరర్ యం.డి ఖాదర్ ఖాన్, బి.సాంబయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్.రాజయ్య, ఎస్ పోచయ్య, ఎన్సిసిపిఏ లో భాగస్వాములైన తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగే చంద్రయ్య, శీలం సారభద్ర స్వామి నాతోపాటు 100 మంది పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## సమాచార అక్కు చట్టాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలి

**–కామారెడ్డి జిల్లా కలెక్టర్**




**కామారెడ్డి ,అక్టోబర్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

సమాచార హక్కు చట్టం 2005 ని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకంగా అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్టిఐ 2005 వారోత్సవాలలో భాగంగా అన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు మరియు డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల ఆర్టిఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆర్టిఐ చట్టం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను మరియు చట్టం అమలు తీరు, ఆర్టిఐ చట్టంలో ఉన్న అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పారదర్శకత, జవాబుదారీ తనం ను పెంపొందించేందుకు ఆర్.టి.ఐ చట్టం తీసుకు తీసుకువచ్చారని ఆర్టిఐ చట్టం లక్ష్యాన్ని నెరవేర్చేలా అన్ని కార్యాలయాల పిఐఓ లు ప్రజలు అడిగిన సమాచారాన్ని ఎలాంటి దాపరికం లేకుండా నిర్ణీత సమయంలో నిర్ణీత పద్ధతిలో అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఐ చట్టం అమలును ఆర్టిఏ చట్టం మార్గదర్శకాలు ప్రకారం అమలు చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, జిల్లా అన్న కలెక్టర్ లోకల్ బాడీ చందర్ నాయక్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, సెక్షన్ ఆఫీసర్స్, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పిఐఓ లు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుడుంబా పట్టివేత

**–ఇద్దరిని రిమాండ్ కోసం తరలింపు**

**–సీఐ సంతోష్**

**ఆత్మకూర్ అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక):**



నిషేధిత గుడుంబాను అక్రమంగా రవాణా చేస్తుండగా ఆత్మకూరు మండల కేంద్రంలో పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించిన సంఘటన ఆత్మకూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. శుక్రవారం స్థానిక సీఐ సంతోష్ కథనం ప్రకారం పోచమ్మ సెంటర్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై సంచుల్లో 25 ప్యాకెట్లతో 50 లీటర్ల గుడుంబా అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నామని, వాటి విలువ రూ. 10 వేలు ఉంటుందని, పట్టుబడిన వారు నందిగామ గ్రామానికి చెందిన భూక్య కళ్యాణి, తన భర్త భుఖ్య దాసులను ముందుగా పోలీస్ స్టేషన్ తరలించి, రిమాండ్ కోసం పరకాల న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, సతీష్, ఏఎస్ఐ. రవీందర్ రెడ్డి , కానిస్టేబుల్స్ రమేష్, అనిల్ రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం - ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం

**-అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టరేట్:-**





ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు.అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని దానికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు మరియు సిబ్బంది తో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖాధికారి రమేష్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లోకి బిఆర్ఎస్ పార్టీ

**- కాంగ్రెస్ బాకీ కార్డ్ ప్రజలకు వివరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు**

**ఆత్మకూరు అక్టోబర్ 10, (తెలంగాణ పత్రిక):**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చాలని మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ బాకీ కార్డుఇంటింటికి అందజేసే కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మేము మీకు ఇచ్చే కాంగ్రెస్ బాకీ కార్డులో ఉన్న ప్రతీ నయాపైసాతో సహా మీకు రావాలని, హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగాలనిపిలుపునిచ్చారు. ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో హామీ ఇచ్చి మన రాష్ట్ర పరిధిలో కాదని తెలిసి కూడా జీవో.నెంబర్ 9 ను తీసి బీసీలను మోసం చేసారని, 56 సార్లు ఢిల్లీ పోయిన రేవంత్ రెడ్డి 57వ సారి పోయి రాహుల్ గాంధీ తో పార్లమెంట్ లో బిల్లు పెట్టించే విదంగా ఒత్తిడిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేగురు సుధాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్ , నాయకులు రేవూరి సంపత్ రెడ్డి, భాష బోయిన సాగర్, ,వంగాల భగవాన్ రెడ్డి, ఎండి అంకుష్, పైడి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీల పట్ల ప్రేమలేని బిజెపి కేంద్ర ప్రభుత్వం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్**

**కామారెడ్డి ,అక్టోబర్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి 42% రిజర్వేషన్లు ప్రకటించ చేయాలి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇవ్వడానికి సిద్ధంగా కాకపోవడం సిగ్గుచేటు అని సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు ఈ మేరకు శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఇప్పటికైనా రాష్ట్ర బిజెపి నాయకత్వం రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర బిజెపి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఒప్పించాలని లేకపోతే ఈ రాష్ట్ర బీసీల అందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ని లేకుండా చేస్తే తప్ప 42 శాతం రిజర్వేషన్లు బీసీలు సాధించుకునే పరిస్థితి లేదనేది అర్థమైంది కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా బీసీలు రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేయాల్సిన పరిస్థితిని కేంద్ర బిజెపి ప్రభుత్వం కల్పించింది కాబట్టి పోరాటం ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలి రెండవది కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ద్వారా న్యాయపరమైన పద్ధతిలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు చూడాలి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మోతిరాం నాయక్ కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలోబీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దహనం

**కామారెడ్డి ,అక్టోబర్ 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ బీసీ వ్యతిరేఖుల దిష్టిబొమ్మను కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపాల్ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహము నుండి ర్యాలీగా బయలుదేరి నిజాంసాగర్ చౌరస్తా వద్ద దహనం చేసి ఆందోళనల నిర్వహించండి జరిగింది. బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావు అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయి క పార్టీ మీద ఇంకొక పార్టీ నెపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదని ఇదే విషయం హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదేపదే ప్రశ్నించింది అని ఒకవేళ గవర్నర్ గారి ఆమోదం కనుక ఉంటే ఈరోజు రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారాని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, బిజెపి ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గుచేటు అన్నారు బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేశారని వారు మండిపడ్డారు. అగ్రవర్ణాలు ఎలాంటి పోరాటాలు చేయకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రబుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడానికి ఎందుకు నిరాకరిస్తున్నారని మండి పడ్డారు.రాబోవు రోజుల్లో బీసీ రిజర్వేషన్లే ధ్యేయంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంబాల్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు గుడిసె యాదగిరి,మోహణాచారి,అబ్దుల్ అజీజ్,నారాయణ రావ్,రమేష్,వెంకట్,నాగభూషణం,నర్సయ్య,కొత్త పల్లి మల్లన్న,గైనిరాజ్,ఎల్లయ్య,ఈశ్వర్,బోలేశ్వర్,లక్ష్మణ్ ,నారాయణ,బాను తదితరులు పాల్గొన్నారు.